ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విశాఖపట్నం : fb.com/vaartha

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Kadapa, Nizamabad, Ongole, Warangal, Tirupathi,Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

10-2-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 10 పేజీలు: 12 వెల: 6.50

పెండింగ్ నిధులు మంజూరు చేయండి: సిఎం జగన్ 2లో

ఆడుదాం ఆంధ్రా.. రాష్ట్ర స్థాయి ఫైనల్ పోటీలు 3లో




## భిన్నత్వంలో ఏకత్వమే భారత్ మంత్రం

### విభజనకు ఆస్కారం లేదు: ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:** భిన్నత్వంలో ఏకత్వం అనేది మన మంత్రమని, దానిలో విభజనకు ఆస్కారమే లేదని ప్రధాని నరేంద్రమోడీ ఉద్ఘాటించారు. ఆధ్యాత్మిక గురువు, గౌడీయ మిషన్ వ్యవస్థాపకుడు శ్రీల ప్రభుపాద 150వ జయంతిని పురస్కరించుకుని గురువారం న్యూఢిల్లీలోని భారత్ మండపంలో జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. 'దేశం పురోగమిస్తున్నకొద్దీ అభివృద్ధి, సాంస్కృతిక వారసత్వం కలిసే ప్రయాణిస్తాయి. ఒకపక్క అయోధ్య, మధుర-బృందావనం రూపురేఖలు మార్చుకుంటుంటే మరోపక్క వందేభారత్ రైళ్లు పరుగులు తీస్తున్నాయి. 15వ శతాబ్దికి చెందిన చైతన్య మహాప్రభుకు శ్రీకృష్ణుడంటే మిక్కిలి ఆరాధన. ఆధ్యాత్మిక ప్రక్రియను సామాన్యులకు అందుబాటులోకి తెచ్చిన ఖ్యాతి ఆయనదే. ఆనందంతో దైవాన్ని చేరుకునే మార్గాన్ని ఆయన చూపించారు. ఎంతో భక్తితో జీవిస్తున్నా నాకు నేను ఒక దశలో ఏదో తెలియని శూన్యాన్ని అనుభవించాను. భజన కీర్తనలతో మళ్లీ ఆనందాన్ని పొందాను. చైతన్య మహాప్రభు సంప్రదాయ శక్తి ఏమిటో >>2



పివి నరసింహారావు, స్వామినాథన్, చరణ్‌సింగ్‌లపై మరికొన్ని కథనాలు- 5లో

# మన పివి భారత'రత్న'ం





డా. ఎం.ఎస్. స్వామినాథన్

## ఆర్థిక సంస్కరణల అగ్రనేతకు అత్యున్నత గౌరవం

### బహుభాషా కోవిదుడు, రాజనీతిజ్ఞుడైన తెలుగు బిడ్డ మాజీ ప్రధాని పివి

### హరిత విప్లవ పితామహుడు డా. ఎం.ఎస్. స్వామినాథన్

### రైతు సంక్షేమనేత, మాజీ ప్రధాని చౌధురి చరణ్‌సింగ్‌లకు కూడా 'భారతరత్న' పురస్కారం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:** కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాదిలో ఐదుగురికి భారతరత్న పురస్కారాలనుప్రకటించింది. మాజీ ప్రధానమంత్రులు పీవీ నరసింహారావు, చరణ్‌సింగ్‌లతోపాటు ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్‌లకు తాజాగా భారతరత్న ఇస్తున్నట్లు వెల్లడించింది. ప్రధానిమోడీ ఈమేరకు తన సోషల్ మీడియా హ్యాండిల్‌పై ఈ వివరాలు ప్రకటించారు. అంతకుముందే బీహార్ మాజీ సిఎం కర్పూరీఠాకూర్, బిజెపి వ్యవస్థాపకనేతల్లో ఒకరైన లోహపురుష్ ఎల్కే అద్వానీలకు కేంద్రం భారతరత్న ప్రకటించిన సంగతి తెలిసిందే. పాములపర్తి వెంకట నరసింహారవు 1921 జూన్ 28న వరంగల్ జిల్లా నర్సంపేట మండలం లక్నేపల్లిలో జన్మించారు. ఉస్మా >>2



మాజీ ప్రధాని చరణ్ సింగ్

## రింగ్‌రోడ్డు కేసులో సిఐడి ఛార్జిషీట్ దాఖలు

### మాజీ సిఎం చంద్రబాబు, మరికొందరిపై అభియోగాలు

**విజయవాడ,ఫిబ్రవరి 9,ప్రభాతవార్త ప్రతినిధి :** అవినీతి నిరోధక చట్టం సెక్షన్ 19 ప్రకారం గవర్నర్ అనుమతి తీసుకోకుండానే సీఐడీ అధికారులు అమరావతి ఇన్నర్ రింగ్‌రోడ్డు కేసులో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు, మరికొందరిపై విజయవాడ ఏసీబీ కోర్టులో గురువారం అభియోగపత్రాన్ని (ఛార్జిషీట్) దాఖలు చేశారు.గవర్నర్ అనుమతి లేనం దున ఛార్జిషీట్‌ను న్యాయస్థానం రిటర్న్ చేసే అవకాశం ఉందని టీడీపీ న్యాయవాదులు అభిప్రాయపడుతున్నారు.అయితే సీఐడీ అన్ని జాగ్రత్తలతో చార్జిషీటు దాఖలు చేసిం దంటున్నారు. ఈఎస్ఐ కేసులో మాజీ మంత్రి అచ్చెన్నాయుడిపై దాఖలు చేసిన ఛార్జిషీట్‌ను కాగ్నిజెన్స్‌కు తీసుకునే విషయం లోనూ సెక్షన్ 19 ప్రకారం గవర్నర్ అనుమతి తీసుకోవాలని ఏసీబీ కోర్టు ఇటీవల అభిప్రాయం వ్యక్తం చేసింది. ఐఆర్ఆర్ కేసు లో నిందితులుగా చంద్రబాబు,ఇతరులు సీఐడీ దాఖలుచేసిన అభియోగపత్రంలో నిం దితులుగా మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు, అప్పటి పురపాలకశాఖ మంత్రి పి. నారాయణ,హెరిటేజ్ ఫుడ్స్ డైరెక్టర్‌గా వ్యవహారించిన నారా లోకేశ్,వ్యాపారవేత్త లింగమనేని రమేశ్,ఆయన సోదరుడు రాజశేఖర్ లను ప్రధాన నిందితులుగా ఛార్జిషీట్‌లో పేర్కొన్నారు.చంద్రబాబు,నారాయణ ఏపీ సీఆర్‌డీఏకి ఎక్స్‌అఫీషియో చైర్మన్,వైస్ చైర్మన్లుగా వ్యవహరిస్తూ సింగపూర్ ప్రభుత్వానికి,ఏపీకి మధ్య అవగాహన ఒప్పందం జరిగిందని మంత్రి మండలికి,ప్రభుత్వానికి తప్పుగా చూపారు.అలాంటి ఒప్పందానికి అను మతి తీసుకోలేదు. నామినేషన్ ప్రాతిపదికన విదేశీ మాస్టర్‌ప్లానర్ సుర్బానా జురాంగ్‌ను అక్రమ మార్గం లో నియ మించారు. చట్టవిరుద్ధంగా రుసుము రూపంలో ఆ సంస్థకు కోట్ల రూపాయలు చెల్లించారు. రింగ్‌రోడ్డు, స్టార్టప్ ఏరియా మాస్టర్‌ప్లాన్‌ను నిందితులకు అనుకూలంగా,తమకు చెందిన సమీప భూముల >>2

# పోల'వరం' పూర్తి చేయండి

### వెంటనే రూ.12,911 కోట్లు విడుదల చేసి ప్రాజెక్టుకు సహకరించాలని ప్రధానిని కోరిన సిఎం జగన్

### ప్రత్యేక హోదా హామీని నెరవేర్చండి

### ఢిల్లీ పర్యటనలో భాగంగా ప్రధాని మోడీ, కేంద్ర ఆర్థికమంత్రి సీతారామన్‌తో భేటీ అయిన ముఖ్యమంత్రి



శుక్రవారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీతో భేటీ అయిన సిఎం జగన్

**విజయవాడ,ఫిబ్రవరి9,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాభి వృద్ధికి ప్రధాని నేతృత్వంలో కేంద్రం నుంచి అందుతున్న సహకారం మరువలేనిదని సీఎం జగన్ ప్రధాని నరేంద్రమోడీకి ధన్యవాదాలు తెలిపారు.రాష్ట్ర అభ్యున్నతికి విభజన హామీలు, రెవెన్యూలోటు పరంగా రావాల్సిన నిధులను అందించి సహకరించాలని విజ్ఞప్తి చేసారు.ప్రత్యేక హోదాను రాష్ట్రానికి కల్పించడం ద్వారా ఏపీ సమగ్రాభివృద్ధికి సహకరించాలని అభ్యర్ధించారు. రాష్ట్రానికి జీవనాడి వంటి పోలవరం ప్రాజెక్ట్ త్వరితగతిన పూర్తికావడానికి సంపూర్ణం సహకారం ఇవ్వాలని పీఎం మోడీని సీఎం జగన్ అభ్యర్ధిం చారు. విభజన సమయంలో ఇచ్చిన హామీమేరకు రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలని కోరారు.శుక్రవారం ఉదయం11.30గంటల తరువాత తన ఢిల్లీ పర్యటనల్లో భాగంగా సీఎం జగన్మోహనరెడ్డి ప్రధాని నరేంద్రమోడీని కలుసుకున్నారు.ఆయనను సముచిత రీతిన సత్కరించారు.తెలుగువారి ఆరాధ్యదైవం తిరుమల తిరుపతి శ్రీవెంకటేశ్వరుని ప్రతిమను జ్ఞాపికగా అందించారు. ఏపీ రాష్ట్రాభివృద్ధికి సీఎం జగప్ అనుసరిస్తున్న విధానాలు కేంద్ర,రాష్ట్ర సంబంధాలను పాలనపరంగా బలపరిచేవిగా ఉన్నాయని ప్రధాని సీఎంను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఈ సందర్భంలో పరిపాలన దక్షతలో ప్రధాని మోడీ అనుసరిస్తున్న విధానాలు,ఇతరంశాలు ప్రశంసనీయమని సీఎం జగన్ వ్యాఖ్యానించారు. జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో అనుసరిస్తున్న విధానాలను సీఎం జగన్ అభినందించారు.ఇటీవల ఆమెరికాతో సహా ఆయా దేశాల్లో ప్రధాని మోడీ భారతీయ ప్రతిష్టకు వన్నె తీసుకుని అనుసరించి విధానాలు స్ఫూరిదాయకమని ప్రశంసించారు. అనంతరం ప్రధానితో బేటీ అయ్యారు.రాష్ట్రానికి సంబంధించిన వివిధంశాలపై ఆయన పోలవరం ప్రాజెక్ట్ తొలిదశ పూర్తికి కేంద్రం నుంచి 17,148 కోట్లు నిధుల మంజూరుకు అంగీకరించిన నేపథ్యంలో అత్యావరసర నిధులుగా రూ.12,911 కోట్లు నిధులు విడుదల చేయాలని ప్రధాని మోడీకి సీఎం జగన్ విజ్ఞప్తి చేసారు.పోలవరం ప్రాజెక్ట్‌లో కంపొనెంట్ వారిగా సీలింగ్ ఎత్తివేయాలని కోరారు. ఇందుకు గతంలో ఆర్ధికశాఖ జలశక్తివనరుల శాఖ,తమరు అంగీకరించారని సీఎం జగన్ ప్రధాన మంత్రికి గుర్తు చేసారు.డయాఫ్రం వాల్ నిర్మాణాపికి రూ.2020 కోట్లు నిధులు కేటాయింపు చేసారని, నిధులు పూర్తిస్థాయిలో విడుదల చేయాలని >>2

## నారాయణ మెడికల్ కాలేజీలో సోదాలు

### నెల్లూరులో రెవెన్యూ, ఐటీ, పోలీసులు మూకుమ్మడిగా తనిఖీలు

**నెల్లూరు ఫిబ్రవరి 9, ప్రభాతవార్త-వైద్యం:** ఎన్నికలు సమీపిస్తున్న వేళ మాజీమంత్రి, టీడీపీ నేత పొంగూరు నారాయణ మెడికల్ కళాశాలపై పలు విభాగాలకు చెందిన అధికారులు శుక్రవారం దాడులు చేశారు. రెవెన్యూ, ఐటీ, ఔషధ, పోలీసు శాఖలు సంయుక్తంగా ఈ దాడులు నిర్వహించాయి. సుమారు 50మంది ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ పోలీసులు నెల్లూరులోని నారాయణ క్యాంపు కార్యాలయాన్ని సైతం, ఆధీనంలోకి తీసుకున్నారు. దీంతో నారాయణ మెడికల్ కాలేజీలో ఉన్న నారాయణ క్యాంపు కార్యాలయం వద్ద ఉద్రిక్తత వాతావరణం ఏర్పడింది. క్యాంపు కార్యాలయం, మెడికల్ కళాశాల నుండి వెలుపలికి వచ్చే ప్రతి వాహనాన్ని టాస్క్‌ఫోర్స్ పోలీసులు తనిఖీ చేస్తూ అణవణువూ గాలించారు. పెద్దమొత్తంలో నగదు ఉన్నట్లు సమాచారం అందడంతో ఈ దాడులు నిర్వహించినట్లు తెలుస్తోంది. ప్రధానంగా ఔషధ నియంత్రణ అధికారులు మందులకు సంబంధించిన మూడేళ్ళ రికార్డులను స్వాధీనం చేసుకుని పరిశీలించారు. దాడులు జరిగే సమయానికి మాజీమంత్రి నారాయణ నెల్లూరులో లేరు. ఆయన సతీమణి రమాదేవితోపాటు పలువురిని అధికారులు గంటలపాటు ప్రశ్నించారు. విషయం తెలిసిన పలువురు టీడీపీ మద్దతుదారులు, నాయకులు నారాయణ మెడికల్ కళాశాలకు చేరుకున్నారు. పోలీసులు వీరెవరిని లోనికి అనుమతించకుండా అడ్డుకున్నారు. మెడికల్ కళాశాలలోని నారాయణ క్యాంపు కార్యాలయాన్ని చుట్టుముట్టిన పోలీసులు బయట నుంచే రహస్యంగా నిచ్చెన ఎక్కి లోపలికి వెళ్ళారు. పోలీసులు నారాయణతోనే ఉన్న కొంతమంది సన్నిహితుల సమాచారంతోనే ఈ దాడులకు పూనుకున్నట్లు సమాచారం. నగదు డంపింగ్‌తోపాటు, మందుల ధరలు అమ్మకాల్లో అవకతవకలపై అధికారులు అక్కడివారిని, నారాయణ సతీమణి రమాదేవిని ప్రశ్నల వర్షం కురిపించినట్లు సమాచారం. ఇలా ఉండగా ఈ సమాచారాన్ని దాడులు నిర్వహించిన శాఖల అధికారులు బయటకి పొక్కనియ్యకుండా రహస్యంగా ఉంచారు. పొద్దుపోయే వరకుకూడా సోదాలు కొనసాగుతున్నాయి. పూర్తి వివరాలు తెలియా >>2

## ఐఎఫ్ఎస్ అధికారి ఇంట్లో కోట్లకొద్దీ నోట్లు 4లో

## 2026 మార్చిలోగా పోలవరం పూర్తి

### కేంద్రమంత్రి బిశ్వేశ్వర్ టుడూ

**విజయవాడ,ఫిబ్రవరి 9,ప్రభాతవార్త** ప్రతినిధి :పోలవరం ప్రాజెక్టు తొలి దశ నిర్మాణం (ఈఎల్ 41.15 మీటర్లు)పూర్తికి తాజా గడువును 2026 మార్చిగా నిర్దారించినట్లు కేంద్ర జల్‌శక్తి శాఖ సహాయ మంత్రి బిశ్వేశ్వర్ టుడూ తెలిపారు.గురువారం లోక్‌సభలో నంద్యాల వైకాపా ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టుల స్దితిగతులపై అడిగిన ప్రశ్నకు మంత్రి బదులిచ్చారు.437 వేలహెక్టార్లకు సాగునీటిని అందించే సామర్ధ్యంతో ఈ ప్రాజెక్టును ప్రతిపాదించారని,ఆసామర్ధ్యాన్ని ఇంకా సృష్టించాల్సి ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని 8ప్రాజెక్టులకు ప్రధానమంత్రి కృషి సంచాయీ యోజన-ఏఐబీపీ కింద కేంద్ర ప్రభుత్వం పాక్షికంగా నిధులు సమాకూరుస్తున్నట్లు చెప్పారు.అందులో మద్దిగడ్డ ప్రాజెక్టు ఒక్కటే పూర్తయిందని వెల్లడించారు. ఇంకా 7 ప్రాజెక్టులు వివిధ దశల్లో ఉన్నట్లు వివరించారు.పోలవరం ప్రాజెక్టు సత్వరం పూర్తికావడానికి >>2

## సిఎం జగన్ అవినీతికి ప్రధాని మోడీ సహకారం

### కాంగ్రెస్ సీనియర్ నేత కెవిపి రామచంద్రరావు

**విజయవాడ ఫిబ్రవరి 9 ప్రభాతవార్త ప్రతినిధి :** సీఎం జగన్ అవినీతికి ప్రధాని మోదీ సహకరిస్తున్నారని మాజీ ఎంపీ సీనియర్ కాంగ్రెస్‌నే కేవీపీ రామ చంద్రరావు ఆరోపించారు.విజయవాడ ఆంధ్రరత్న భవనంలో శుక్రవారం ఆయన పీసీసీ కార్య నిర్వాహక అధ్యక్షుడు మస్తాన్‌వలీతో కలిసి మీడియాతో మాట్లాడారు.దేశంలో అత్యధిక పర్యాయాలు ప్రధానిని కలిసిన సీఎంగా జగన్ చరిత్రలో నిలిచిపోతారన్నారు.ఆయనగారికి ప్రధాని దర్శనం దొరికనందుకకు అభినందించాలన్నారు. సీఎం జగన్ పరిపాలన అసమర్ధంగా ఉందన్నారు. తల్లిని,చెల్లిని సామాజిక మాధ్యమాల్లో అసభ్యంగా ట్రోల్ చేస్తుం అవినీతి ఆరోపణలతో రాష్ట్రాల్లో మంత్రులు, పెద్ద స్థాయి నేతలు అరెస్టవుతారు కానీ ఏపీలో ఎందుకు జరగడం లేదని అనుమానం వ్యక్తం చేశారు. ఏపీలో మంత్రులు, అధికారులపై చర్యలపు మోదీ అంగీకరించరని చెప్పారు. ఇసుక,మద్యం, కుంభకోణంలో దేశంలో చాలా మంది నేతలు అరెస్ట్ అయ్యారన్నారు. కానీ ఏపీలోని నేతలకు మాత్రం మినహాయింపు లభించిందన్నారు.బిజెపి దృష్టిలో మరకలు లేని రాష్ట్రం ఏపీ ఒక్కటేననుకుంటానన్నారు. ఏపీలోని మంత్రులు,ఎంపీలపై కేసులు ఎందుకు లేవో బిజెపి చెప్పాలన్నారు.దేశం అంతా నగదు రహిత



విజయవాడలో మీడియాతో మాట్లాడుతున్న కేవిపి రామచంద్రరావు

లావాదేవిలు ఉన్నా ఏపీలో మాత్రం ఇంకా నగదుతోనే విక్రయాలు జరిగినా కేంద్రం పట్టించుకోవడం లేదన్నారు.వైఎస్ రాజశేఖరరెడ్డి బొమ్మ పెట్టుకుని ఓట్లు అడిగే హక్కు జగన్‌కు లేదన్నారు.పోలవరం విషయంలో ఏపీ భావితరాలు జగన్ ప్రభుత్వాన్ని,గత టీడీపీ ప్రభుత్వాన్ని క్షమించవన్నారు. ఢిల్లీ వెళ్ళిన జగన్ ఏం సాధించుకోచ్చారు? పాత విషయాలు చెప్పి తప్పించుకోవడం తప్పా అన్నారు.ఏ పనులు చేయకుండా జగన్ ఇన్ని లక్షలకోట్ల రూపాయలు అప్పులు ఎలా చేయగలరా అని ప్రధాని >>2

10-2pg2exHMNWJQE.qxd:10-2pg2exHMNWJQE.qxd 1/1/02 7:26 AM Page 1





శుక్రవారం న్యూఢిల్లీలో నిర్మలా సీతారామన్‌కు జ్ఞాపికను అందిస్తున్న సీఎం జగన్

# పెండింగ్ నిధులు మంజూరు చేయండి

## కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌ను కోరిన సీఎం జగన్

**విజయవాడ,ఫిబ్రవరి9,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రప్రయోజనాలను దృష్టిలో విభజన చట్టాన్ని అనుసరించి ఏపీకి రావాల్సిన నిధులను విడుదల చేయాలని సీఎం జగన్ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను అభ్యర్థించారు. ప్రస్తుత ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం జగన్ శుక్రవారం మధ్యాహ్నం ఒంటి గంట ప్రాంతంలో నిర్మలా సీతారామన్‌ను కలుసుకున్నారు.రాష్ట్రాభ్యున్నతికి అవసరమైన సమయంలో భారీగా నిదులు అందజేసి సహకరిస్తున్నందుకు ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్రానికి మరిన్ని నిధులు ఇచ్చి సంక్షేమాభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తిచేసారు. ఆమెకు సముచిత రీతిన సత్కరించారు.శ్రీవెంకటేశ్వరుని ప్రతిమను జ్ఞాపికను అందజేసారు.అనంతరం ఆమెతో సుమారు 40 నిమిషాలు భేటీ అయ్యారు.

# సీఎం జగన్ అవినీతికి ప్రధాని మోదీ సహకారం

>> ప్రశ్నించారా ?అని అడిగారు.రాజధాని విషయంలో కలుషిత మట్టి.జలాలు తెచ్చారన్నారు.వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అద్భుతాలు సాధిస్తుందన్నారు.

**చంద్రబాబుపైనా కేవీపీ విమర్శలు:** చంద్రబాబు సమయాలకూల రాజకీయ వతరుడు, మహామ హంలను పల్లీలు కొట్టించిన ఘనత ఆయనదే చెందుతుందని కేవీపీ విమర్శించారు. తన రాజకీయ అవసరాల కోసమే చంద్రబాబు పొ త్తులు పెట్టుకుంటారని, 2019లో పొత్తుల విషయంలో రాహుల్ గాంధీని పల్లీ కొట్టించారని వెల్లడించారు. ఏపీ సీఎం జగన్మోహన్ రెడ్డి, ప్రతిపక్ష నాయకుడు చంద్ర బాబు నాయుడి ఢిల్లీ పర్యటనలపై కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కేవీపీ రామచంద్రరావు పలు ప్రశ్నలు సంధించారు. విజయవాడలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇద్దరూ ఎందుకు ఢిల్లీ వెళ్లారని సూటిగా ప్రశ్నించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసమా, స్వప్రయోజనాల కోసమా అంటూ నిల దీశారు. జగన్, చంద్రబాబు ప్రధాని మోదీని ప్రసన్నం చేసుకోవడానికి వెళ్లిన బాట పట్టారని కేవీపీ ఆరోపించారు. ఢిల్లీ పర్యటనతో రాష్ట్రానికి ఏం సాధించారో ప్రజలకు తెలపాలని డిమాండ్ చేశారు.

# నారాయణ మెడికల్ కాలేజీలో సోదాలు

>> ల్సి ఉంది. దాడుల విషయం రాష్ట్రంలో సంచలనం రేకెత్తించింది.

**అంతా రహస్యం:** దాడుల సమాచారం గురించి ఎవరికి అధికారుల విషయం బయటకి పొక్కనీయలేదు. కనీసం మీడియాకి సైతం దాడులు ఎందుకు చేస్తున్నారనే విషయాన్ని తెలియచేయలేదు, విశ్వసనీయ సమాచారం మేరకు దాడుల్లో అధికారులకు ఎలాంటి అవినీతి ఆధారాలు లభించలేదని తెలుస్తుంది. దీంతో చేసేది ఏమీలేక అధికారులు రాత్రికి వెనుతిరిగారు. దాడుల్లో టాస్క్‌ఫోర్స్ ప్రత్యేక పోలీసులతోపాటు నెల్లూరు నగరం, సమీప మండలాలకి చెందిన పలువురు డిఎస్పీలు, సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

# మన పివి భారత'రత్న'ం

>> నియా యూనివర్శిటీ, బాంబే, నాగ్‌పూర్ విశ్వవిద్యాలయాల్లో చదువుకున్నారు. స్వాతంత్ర్యోద్యమ సమయంలో దేశం కోసం పోరాడిన పివి ఆ తర్వాత కాంగ్రెస్‌లో చేరి పూర్తిస్థాయి రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. 1955-77 మధ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీకిప్రాతినిధ్యం వహించిన ఆయన పలు మంత్రిపదవులు నిర్వహించారు. 1971నుంచి 1973వరకూ ఉమ్మడి ఏపి ముఖ్యమంత్రిగా కొనసాగారు. కేంద్రంలో మాజీప్రధానులు ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ ప్రభుత్వాల్లో పనిచేసారు. హోం, రక్షణ, విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖలబాధ్యతలునిర్వర్తించారు. 1991లోనే రాజకీయాలనుంచి రిటైర్మెంట్ తీసుకోవాలనుకున్న పివి మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ హత్యతో ఆనిర్ణయం విరమించుకున్నారు. 1991నుంచి 1996 వరకూ భారతప్రధానిగా ఉన్న ఆయన ఆ పదవిచేపట్టిన తొలి దక్షిణాది ఏకైక తెలుగు వ్యక్తిగా ఘనత సాధించారు. నెహ్రూ గాంధీ కుటుంబసభ్యులు కాకుండా కాంగ్రెస్‌నుంచి ప్రధానిగా ఎన్నికైన తొలివ్యక్తికూడా ఆయనే. 1991లో నంద్యాల లోక్‌సభ స్థానంనుంచి ఏకంగా ఐదు లక్షలమెజార్టీతో గెలిచారు. ప్రధానిగా పివి అనేక ఆర్థిక సంస్కరణలుప్రవేశపెట్టారు. సంగీతం, సినిమా, నాటకాలంటే అమితాసక్తి. తెలుగులో సుప్రసిద్ధ నవల వేయిపడగలను ఆయన సహస్రఫణ్‌పేరుతో హిందీలోకి అనువదించారు. పివి 14 భాషలు అనర్గళంగా మాట్లాడేవారు. ఆయనకు ముగ్గురు కుమారులు, ఐదుగురు కుమార్తెలున్నారు.

**హరిత విప్లవపితామహుడు స్వామినాథన్**

ఎంఎస్‌స్వామినాథన్ 1925 ఆగస్టు 7న అప్పటి మద్రాసు ప్రెసిడెన్సీలోని కుంభకోణంలో జన్మించారు. ఆయన తండ్రి ఎంకె సాంబశివన్ సర్జన్,మెట్రిక్యులేషన్ పూర్తిచేసిన తర్వాత స్వామినాథన్ కూడా తండ్రి బాటలోనే మెడికల్ స్కూల్లో చేరారు. కానీ 1943లో బెంగాల్ కరువును కళ్లారాచూసిన ఆయన చలించిపోయారు. దేశాన్ని ఆకలినుంచి కాపాడాలన్న లక్ష్యంతో వైద్యరంగంనుంచి తన మనసు మార్చుకుని వ్యవసాయ పరిశోధనలవైపు అడుగువేసారు. భారత్‌లో హరిత విప్లవానికి నాందిపలికారు. దేశంలో ఆహార ధాన్యాల ఉత్పత్తిని గణనీయంగాపెంచడంలో స్వామినాథన్ విశేషకృషిచేసారు. అధిక దిగుబడులిచ్చే వరి,గోధుమ వంగడాల రూపకల్పనలో కీలకపాత్ర పోషించారు.

**కర్షక పక్షపాతి చరణ్‌సింగ్**

చౌదరి చరణ్ సింగ్ 1903 డిసెంబరు 23న యుపిలోని సామాన్య రైతు కుటుంబంలో జన్మించారు. మహాత్మాగాంధీ స్పూర్తితో స్వాతంత్ర్య సంగ్రామంలోకి అడుగుపెట్టారు. మొదట జనసంఘ్ నేపథ్యంలో కాంగ్రెస్ తరపున మంత్రిగా వ్యవహరించిన ఆయన 1967లో భారతీయ క్రాంతిదళ్‌పేరిట సొంతంగా పార్టీని స్థాపించారు. జనతాపార్టీ, జనతాపార్టీ సెక్యులర్‌లోనవినేసి 1980లో లోక్‌దళ్‌పేరిట సొంతంగాపార్టీని స్థాపించారు. 1967-68, 1970లో రెండుదఫాలు యుపి సిఎంగా బాధ్యతలు నిర్వర్తించారు. ఎమర్జెన్సీ రోజుల్లో జైలుకుసైతం వెళ్లిన చరణ్‌సింగ్ రైతుల రుణవిముక్తి కోసంప్రత్యేక చట్టం తెచ్చారు. అన్నదాతల ఆత్మహత్యలను నివారించారు. మొరార్జీ దేశాయ్ ప్రభుత్వంలో ఉప ప్రధానిగా ఉన్న కాలంలో డిప్యూటీప్రధాని, హోంశాఖ బాధ్యతలు చూసారు. అంతేకాకుండా 1979 జులై 28నుంచి ఆగస్టు 20మధ్య కేవలం 23రోజులపాటు దేశ ఐదోప్రధానిగా సేవలందించారు. చరణ్‌సింగ్‌కు ఆరుగురు సంతానం. ఆయనకుమారుడే ప్రస్తుత రాష్ట్రీయ లోక్‌దళ్ వ్యవస్థాపకుడు అజిత్‌సింగ్.

# పివికి భారత రత్న: సీఎం జగన్ హర్షం

**విజయవాడ,ఫిబ్రవరి9,ప్రభాతవార్తప్రతినిధి:** దివంగత మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు భారతరత్న ప్రకటించడం పట్ల ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి హర్షం వ్యక్తం చేసారు.ఎక్స్ వేదికగా ఆయన ఒక ప్రకటన ట్వీట్ చేస్తూ పీవీ నరసింహారావు రాజనీతిజ్ఞుడు, ఉన్నత రాజకీయ,నైతిక విలువలు కలిగిన పండితుడు,ఆయనకు అత్యున్నత పౌరపురస్కారాన్ని ప్రకటించడం తెలుగు ప్రజలందరికి గౌరవం అన్నారు. రైతుల కోసం పాటుపడిన మాజీ ప్రధాని చౌదరి చరణ్‌సింగ్, వ్యవసాయరంగంలో అనేక ప్రయోజనాత్మక సంస్కరణలను తీసుకుని వచ్చిన, హరిత విప్లవ పితామహుడు వ్యవసాయశాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్‌కు భారతరత్న ప్రదానం చేయడం యావత్ జాతి గర్వించదగ్గ విషయం అంటూ జగన్ తన ట్వీట్‌లో ప్రశంసించారు.

# పోలవరం పూర్తి

>> సవరించిన అంచనాలను అనుసరించి నిధులను కేటాయించాలని శుక్రవారం సీఎం జగన్ తన ఢిల్లీ పర్యటనల్లో భాగంగా ప్రధాని నరేంద్ర మోడీ,ఆర్థికమంత్రిని కలుసుకుని విజ్ఞప్తి చేసారు.

# భిన్నత్వంలో ఏకత్వమే

>> వ్యక్తిగతంగా నాకు తెలుసు. ఆయన కీర్తన వినగానే ఒక ప్రధానిగా కాకుండా ఒక భక్తునిగా నేను చప్పట్లు కొడుతున్నా' అని మోడీ చెప్పారు.

**మానవాళి సంక్షేమానికి దారి చూపిస్తున్న భక్తి**

'విజ్ఞానాన్ని, పరిశోధనను సంయక్తంగా ముందుకు తీసుకెళ్తున్న ప్రస్తుత యువత.. తమ సంస్కృతిని సగర్వంగా తలకెత్తుకుంటున్నారు. దేశానికి యువత నేతృత్వం వహిస్తున్నప్పుడు వారు చందమామపైకి రోవర్‌ను దింపగలరు, ఆ ప్రాంతానికి శివశక్తి అనే పేరు పెట్టడం ద్వారా సంప్రదాయాలను కాపాడగలరు. ఆధ్యాత్మికతతో పాటు అంకురాల ప్రాధాన్యం వారికి తెలుసు.



బంగ్లాదేశ్ విదేశాంగమంత్రి డా. హాసన్ మహమూద్ శుక్రవారం న్యూఢిల్లీలో రాష్ట్రపతి ముర్ముతో భేటీ దృశ్యం

# పోల'వరం' పూర్తి చేయండి

>> కోరారు. రాష్ట్ర సమస్యలపై ఆయన వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భంగా విజ్ఞాపన పత్రంలోని పలు అంశాలతో సహా పలు విషయాలను ప్రధాని దృష్టికి తీసుకుని వచ్చారు సీఎం జగన్,పోలవరం ప్రాజెక్టు విష యంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత సంకల్పంతో ముందుకు సాగుతొందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజల చిరకాల వాంఛను నెరవేర్చేదిశగా ప్రాజెక్టు నిర్మాణం కొనసాగుతుందన్నారు.ఈ ప్రాజెక్టు విషయంలో కేంద్రప్రభుత్వం తగిన సహకారం అందిస్తే కొద్దికాలంలోనే ఇది వాస్త వరూపంలోకి వస్తుందన్నారు. ఫలితాలు ప్రజలకు అందుతాయన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం తాను సొంతంగా సొంత ఖజానా నుంచి ఖర్చు చేసిన నిధులు భారీగా కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్నాయని,వాటిని విడుదల చేయాలని కోరారు..పోలవరం ప్రాజెక్టు అంచనాలను టెక్నికల్ అడ్వయిజరీ కమిటీ రూ.55,548 కోట్లుగా నిర్ధారించిందన్నారు. వెంటనే దీనికి ఆమోదం తెలపాల్సిందిగా కోరుతున్నానన్నారు.మంచి నీటి సరఫరా అంశాన్ని కుడా పోలవరం ప్రాజెక్టులో భాగంగా చూడాలనా న్నరు. ప్రాజెక్టు నిరా ్మణంలో కాంపొనెంట్ వారిగా నిబంధనలను సడలించాలని విజ్ఞప్తి చేసారు. పోలవరం బాధితులకు వీలైనంత త్వరగా పరిహారం ఇవ్వాలన్నారు. తెలంగాణా డిస్కంల నుంచి ఏపీ జెన్కోకు రావాల్సిన బకాయిలు అలానే ఉన్నాయన్నారు.2014 జూన్ నుంచి 2017 జూన్ వరకు సరఫరా చేసిన విద్యుత్తుకు సంబంధించి రూ.7,058 కోట్లు రావాల్సి ఉందన్నారు.వీటిని వెంటనే ఇప్పించాల్సిందిగా కోరుతున్నానన్నారు.జాతీయ ఆహార భద్రతా చట్టం కింద లబ్దిదారుల ఎంపికలో హేతుబద్దత పాటించకపోవడం వల్ల రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు.దీని వల్ల పీఎంజీకేఏవై కార్యక్రమం కిందకు రాని, 56లక్షల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వమే సొంతంగా రేషన్ ఇస్తొందన్నారు.దాదాపు రూ.5,527 కోట్ల భారాన్ని మోయాల్సి వస్తోందన్నారు.ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ చేసిన విజ్ఞప్తి సరైనదేన్నారు. నీతి ఆయోగ్ కుడా నిర్ణయించిన నేపథ్యంలో తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం వినియోగించని కోటాను రాష్ట్రాన్ని కేటాయించాల్సిందిగా సీఎంజగన్ ప్రధాని నరేంద్రమోడీని కోరారు.రాష్ట్ర విభజన సమయంలో ప్రత్యేక హోదా ఇస్తామంటూ పార్లమెంటు సాక్షిగా కేంద్రం హామీ ఇచి ్చందన్నారు.ఈ హామీని అమలు చేయడం వలన రాష్ట్రంలో అనేక సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. రాష్ట్రంలో 13 జిల్లాలను 26 జిల్లాలుగా చేసామన్నారు.ప్రతి జిల్లాకు సుమారు 18లక్షల మంది జనభా ఉన్నారు.కొత్తగా కేంద్రం అనుమతి మంజూరు చేసిన మూడు మెడికల్ కాలేజీలతో కలిపి మొత ్తంగా 14 వైద్య కళాశాలలు మాత్రమే ఉన్నాయని సీఎం జగన్ ప్రధాని నరేంద్రమోడీకి వివరించారు.జిల్లాకు ఒక్కటి తగ్గకుండా మిగిలిన 12 కాలేజీలకు వీలైనంత త ్వరగా అనుమతులు మంజూరు చేయాలని కోరుతున్నానన్నారు.2014-15 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రిసోర్సు గ్యాప్ ఫండింగ్ కింద రూ.36.625 కోట్లు రూపాయిలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. విశాఖ నగరాన్ని భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుతో అనుసంధానించేలా ప్రతిపాదించిన బోగాపురం,భీమిలి,రుషికొండ, విశాఖపట్టణం పోర్టులను కలిపే 55కిలో మీటర్ల ఆరు వరుసల రహదారికి తగిన సహాయ సహకారాలు అందించాలని సీఎం ప్రధానిని కోరారు.విభజన చట్టంలో పేర్కొన్న విశాఖ- కర్నూలు హైస్పీడు కారిడార్‌ను వయా కడప మీదుగా బెంగుళూరు వరకు పొడిగించాలని,దీనిపై తగిన పరిశీలనలు పూర్తి చేసిన ఈ ప్రాజెక్టు సాకారం అయ్యేలా చూడాలన్నారు.కడప-పులివెందుల-ముదిగబ్బ- సత్యసాయి ప్రశాంతి నిలయం- హిందూపూర్ కొత్త రైల్వేలైన్‌ను దీంట్లో భాగంగా చేపట్టాలని,ఈ ప్రాజెక్టు వల్ల వెనుకబడ్డ రాయలసీమ ప్రాంతానికి చక్కటి అనుసంధానత ఏర్పడుతుందని ప్రధానికి సీఎం జగన్ వివరించారు.విశాఖ మెట్రో రైల్ ప్రాజెక్టు వీలైనంత త్వరగా ఆమోదం తెలపాలని ప్రధానిని కోరారు. సుమారు గంటన్నరపాటు పీఎం నరేంద్రమోడీతో సీఎం జగన్ పలు అంశాలపై మాట్లాడారు.సీఎం జగన్‌తో పాటు వైకాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ నాయకుడు విజయసాయిరెడ్డి పీఎం జగన్‌ను కలుసుకున్నారు,.ప్రధాని మోడీ సీఎం జగన్‌తో బేటీ సందర్భంలో రాష్ట్రంలో తాజా రాజకీయాలపైన పలు అంశాలు గురించి ఆరా తీసారంటున్నారు.సీఎం జగన్‌కు ఆయన ముందుగానే విజయోత్సవ అభినందనలు తెలుపుతున్నామని ప్రధాని నరేంద్రమోడీ వ్యాఖ్యానించినట్లు వైకాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి.

# రింగ్‌రోడ్డు కేసులో సీఐడీ ఛార్జిషీట్ దాఖలు

>> కు దగ్గరగా రూపొందించుకున్నారు.మాజీమంత్రి నారాయణ సొమ్ము పెట్టుబడిగా పెట్టి బంధువుల పేరున 58 ఎకరాలు కొన్నారు.సీడ్ క్యాపిటల్ ఏరియాను ఈభూములకు సమీపంలో డిజైన్ చేశారు.క్యాపిటల్ సిటీ ఏరియాలోని ఇతర ప్రాంతాల కంటే ముందుగా ప్రజాధనం రూ.5500 కోట్లతో సీడ్ క్యాపిటల్ ఏరియాను అభ్రివద్ధి చేస్తామని కమిట్‌మెంట్ ఇచ్చారు.తమ భూముల విలువ పెరిగేలా చేసినందుకు క్విడ్ ప్రోకోలో భాగంగా వ్యాపారవేత్త లింగమనేని రమేశ్..చంద్రబాబు,ఆయన కుటుంబ సభ్యులకు అద్దె లేకుండా ఇంటిని బహుమతిగా ఇచ్చారు.ఇన్నర్ రింగ్‌రోడ్డు డిజైన్ చేసిన స్థలానికి పక్కనే హెరిటేజ్ ఫుడ్స్ సంస్థ 14 ఎకరాలు కొనుగోలు చేసింది.ఈ ఘటనలు ఐపీసీ సెక్షన్120(బి)409, 420,34,35,36,37 అవినీతి నిరోధక చట్టం సెక్షన్13(2) రెడ్‌విత్ 13(1)సీ,డీ కింద శిక్షార్హం అని పేర్కొన్నారు.ఈఛార్జిషీట్‌ను సీల్డ్‌కవర్లో ఏసీబీ కోర్టుకు అందజేశారు.

# ఒకే ఏడాదిలో ఐదుగురికి భారతరత్న పురస్కారాలు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:** కేంద్ర ప్రభుత్వం ఈసారి ఒకే ఏడాదిలో ఐదుగురికి భారత రత్న పురస్కారాలనుప్రకటించింది. ఒకే సంవత్సరంలో ఎక్కువమందికి దేశ అత్యున్నత పురస్కారం ప్రకటించడం ఇదే మొదటిసారి. గతంలో 1999లో గరిష్టంగా నలుగురికి ప్రధానంచేసారు. 1954మొదలు ఈ అవార్డు జాబితాలో చోటు దక్కించుకన్నవారి సంఖ్య మొత్తం 53కిచేరింది. కేంద్రం 1954లో రెండు అత్యున్నత పౌరపురస్కారాలు భారతరత్న పద్మవిభూషణ్‌లను ఏర్పాటుచేసింది. పద్మవిభూషణ్‌లో మూడు విభాగాలు ఉండేవి. 1955లో వీటిని పద్మవిభూషణ్; పద్మభూషణ్, పద్మశ్రీలుగా మారినచంది ఏదైనా రంగంలో అసాధారణ సేవలందించి మంచి పనితీరు చూపినవారికి భారత రత్న అందచేస్తోంది. ప్రధానమంత్రి ఈపురస్కారానికి సంబంధించిన సిఫారసులు రాష్ట్రపతికి నివేదిస్తారు. అవార్డుకింద రాష్ట్రపతి సంతకంచేసిన ధృవపత్రం పతకం అందచేస్తారు. ఎలాంటి నగదు ప్రోత్సాహం ఉండదు. మొదటి ఏడాది 1954లో సర్వేపల్లి రాధాకృష్ణన్; సీ.రాజగోపాలాచారి, సీవీరామన్‌లకు ఈపురస్కారం లభించింది. 2019లో మాజీ రాష్ట్రపతి ప్రణబ్‌ముఖర్జీ ఈపురస్కారం అందుకోగా భూపేన్ హజారికా, నానాజీ దేశ్‌ముఖ్‌లకు మరణానంతరంప్రకటించారు. 2020-23 మధ్యకాలంలో ఎవరికీ అందలేదు. 2024లో ఇప్పటివరకూ ఐదుగురికిఅందించారు. బీహార్ మాజీ సీఎం కర్పూరీ ఠాకూర్, బిజెపి వ్యవస్థాపకనేతల్లో ఒకరయిన అగ్రనేత లాల్‌కృష్ణ అధ్వాని, మాజీ ప్రధానులు పీవీ నరసింహారావు, చౌదరి చరణ్‌సింగ్; వ్యవసాయ శాస్త్రవేత్త, హరిత విప్లవకారుడు ఎంఎస్ స్వామినాథన్‌లకు అందాయి.

# తాతకు భారత రత్న, మనవడు ఎన్డీయే కూటమిలో చేరిక

**లక్నో, ఫిబ్రవరి 9:** రాష్ట్రీయ లోక్‌దళ్ పార్టీ బిజెపి నేతృత్వంలోని ఎన్డీయే కూటమి చేరుతారని ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. అయితే చౌదరి చరణ్‌సింగ్‌తో పాటు వ్యవసాయ శాస్త్రవేత్త స్వామినాథ్‌కు భారత రత్న ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే చౌదరీ చరణ్‌సింగ్ మనవడే ప్రస్తుత ఆర్ఎల్డీచీఫ్ జయంత్‌చౌదరి, తన తాతకు భారత రత్న ప్రకటించడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఎన్డీయే కూటమిలో చేరికకు సంబంధించిన ప్రచారాన్ని దృవీకరించారు. గత ప్రభుత్వాలు చాలా యేళ్ల నుంచి చేయని పనిని ప్రధానమంత్రి నరేంద్రమోడీ దార్శనికతతో ఈ రోజు మాజీ ప్రధదాని చరణ్‌సింగ్‌కు భారతరత్న ప్రకటించారని ఆనందం వ్యక్తం చేశారు. వెలుగులోకి రాని వ్యక్తులను ప్రధానస్రవంతిలోకి తీసుకువచ్చిన ప్రధాని మోడీ ప్రభుత్వానికి కృతజతలు తెలిపారు. అయితే ఇదే సమయంలో బిజెపి సారథ్యంలోని ఎన్డీయేలో చేరుతారన్న ప్రశ్నకు మీకేమైనా అనుమానం ఉందా? నేను ఈ రోజు ఎలా తిరస్కరించగలను అని అన్నారు. దీంతో జయంత్ చౌదరి ఎన్డీయే కూటమి చేరిపోతారని సంకేతాలు అందించినట్లు అయింది. సమాజ్‌వాది పార్టీకి మిత్రపక్షంగా ఉన్న ఆర్ఎల్డీ, బిజెపి ఎన్డీయే కూటమిలో చేరుతుందని తెగ ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ఎస్పీ చీఫ్ అఖిలేష్ యాదవ్ మాట్లాడారు. పార్టీలను ఎలా విడగొట్టాలో బిజెపికి బాగా తెలుసని, ప్రతర్థులపై ఎలా దాడి చేయాలో కూడా బిజెపికి తెలుసునన్నారు. పార్టీల్లో, నాయకుల్లో చీలికలు తీసుకురావడానికి కేంద్ర దర్యాప్తు సంస్థలు అయిన ఇడి, సిబిఐ, ఐటిను ఎలా వాడుకోవాలో బిజెపి వాళ్లకు తెలుసుని ఆరోపించారు. ఎలా మోసం చేయాలో మొన్నటి చండీగఢ్ మేయర్ ఎన్నికల పోలింగ్‌తో అర్థం అవుతుందన్నారు. ఎవరిని ఎలా కొనుగోలు చేయాలో కూడా బాగా తెలుసని విదానాల్లోనే బిజెపి అతి పెద్దపార్టీగా అవతరిస్తోందని ధ్వజమెత్తారు. గత 2019లో లోక్‌సభ ఎన్నికల్లో మాత్రం ఎస్పీ, బిఎస్పీ కూటమిలో భాగంగా ఆర్ఎల్డీ బరిలోకి దిగినప్పటికీ పోటీ చేసిన మూడు స్థానాల్లో ఓటమి పాలు కావటం గమనార్హం. జాట్ వర్గంలో ఆర్ఎల్డీకి మంచిపట్టు ఉండటం విశేషం.

## వారం - వర్జ్యం

తేది : 10-02-2024, శనివారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మాఘ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, శుక్లపక్షం
మాఘ శు.పాడ్యమి రా.12.48
ధనిష్ఠ రా.8.33, వ.రా.2.53-తె.4.17
దు.ఉ.06.45-8.19, ధనిష్ఠ కార్తె
శుభసమయం ఉ.7.45-8.15
రాహుకాలం-ఉ.9.00-10.30 వరకు

## వార్తాఫలం

**మేషం:** క్రమశిక్షణకు అధిక ప్రాముఖ్యతనిస్తారు. రాజకీయాలు అమితంగా ఆకర్షిస్తాయి.

**వృషభం:** కుటుంబ సభ్యులలోని ఒకరికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. శుభవార్త శ్రవణం.

**మిథునం:** ఒక పొరపాటు సమాచారాన్ని విని అదే నిజమని భ్రమిస్తారు. వస్తు కొనుగోలు.

**కర్కాటకం:** స్థిరాస్తి వ్యవహారాలు కొనుగోలుకు సంబంధించిన అంశాలు వివాదాలలో ఉంటాయి.

**సింహం:** ఉద్దేశ్యపూర్వకంగానే అందివచ్చిన ఒక అవకాశాన్ని జారవిడుస్తారు. ధనలాభం.

**కన్య:** నూతన కాంట్రాక్టులు దక్కుతాయి. స్తంభించిన ఆర్థిక వ్యవహారాలలో కదలిక ఏర్పడుతుంది.

**తుల:** కనుమరుగైనా యనుకున్న కొన్ని వస్తువులు తిరిగి మీకు చేతికందివచ్చే పరిస్థితి గోచరిస్తోంది.

**వృశ్చికం:** ముఖ్యమైన కార్యక్రమాలు సాఫీగా సాగుతాయి. ఎదురుచూస్తున్న అవకాశాలు లభిస్తాయి.

**ధనుస్సు:** భూ వివాదాలు పరిష్కారమై లబ్దిని పొందుతారు. ఆరోగ్య నియమాలు పాటిస్తారు.

**మకరం:** నూతన గృహం, వాహనాల కొనుగోలు యత్నాలు ముమ్మరం చేస్తారు.

**కుంభం:** కుండబద్దలు కొట్టినట్లు ముక్కుసూటిగా వ్యవహరిస్తారు. ఆరోగ్యపరంగా జాగ్రత్తలవసరం.

**మీనం:** కుటుంబంలో ఇతరుల మితిమీరిన జోక్యానికి అడ్డుకట్ట వేయగలుగుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కో., హైదరాబాద్

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:09/02/24

DAY - SINGAM SERIES Dr No:225
1st Prize Rs.100000/- 439109
2nd Prize Rs.7000/- 47117
3rd Prize Rs.3500/-
01594 04931 06270 32708 42934
44472 53349 60238 73952 78674
4th Prize Rs.200/-
1185 1324 3072 4045 5379 5516 6929
6946 9429 9804
5th Prize Rs.100/-
0095 0479 1231 2382 4278 4377 5726
6316 8492 8858
6th Prize Rs.50/-
0008 2088 3415 5269 6267 7927 9112
0052 2257 3539 5290 6312 7962 9168
0708 2531 3904 5347 6419 8090 9261
0714 2574 4020 5352 6439 8145 9417
0725 2667 4149 5391 6578 8177 9583
0814 2713 4182 5434 6597 8281 9620
0925 2849 4234 5533 6932 8370 9636
0985 2861 4256 5627 7253 8554 9671
1054 2866 4440 5703 7441 8568 9755
1092 2940 4755 5844 7672 8608 9825
1377 2999 4792 5874 7734 8658
1394 3028 4807 5879 7815 8676
1447 3229 4862 5959 7824 8757
1639 3325 5076 6046 7883 8825
1771 3378 5224 6179 7887 9010

DAY - KUIL SERIES Dr No:225
1st Prize Rs.100000/- 234861
2nd Prize Rs.7000/- 82430
3rd Prize Rs.3500/-
24499 25705 30294 35839 49313
60475 73819 90949 93065 99103
4th Prize Rs.200/-
1976 2298 3332 4023 4902 4956 5231
5934 6504 8552
5th Prize Rs.100/-
0140 1572 2830 2983 3333 5907 7191
8416 9061 9403
6th Prize Rs.50/-
0011 1470 2617 4352 5506 7977 9178
0036 1575 2683 4405 5531 8180 9222
0042 1594 2699 4453 5609 8191 9262
0144 1666 2745 4481 5663 8247 9290
0165 1667 3044 4517 5860 8248 9448
0305 1721 3106 4563 6470 8255 9580
0378 1753 3205 4765 6513 8325 9625
0384 1800 3473 4817 6597 8423 9644
0460 1806 3768 4877 6657 8448 9654
0789 2104 4034 4894 6718 8488 9694
0927 2153 4042 4977 7282 8528
0965 2225 4060 5026 7563 8619
0989 2274 4237 5118 7592 8775
1049 2292 4251 5182 7662 9160
1107 2316 4279 5493 7974 9168

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:09/02/24

DAY - ROSA SERIES Dr No:225
1st Prize Rs.100000/- 562253
2nd Prize Rs.7000/- 76017
3rd Prize Rs.3500/-
03307 10567 24185 24370 26809
40227 75507 75964 78436 83281
4th Prize Rs.200/-
0954 3283 3505 5282 5971 7308 7485
7570 9058 9356
5th Prize Rs.100/-
1077 1734 1825 3253 4633 5889 6136
6321 7611 8399
6th Prize Rs.50/-
0171 0896 2902 4623 6104 7735 8998
0252 1083 2973 4757 6292 7737 9013
0380 1474 3007 5018 6375 7921 9115
0413 1526 3422 5049 6512 7970 9516
0513 1548 3483 5058 6538 8086 9540
0524 1578 3670 5166 6903 8201 9622
0559 1654 3745 5434 6992 8228 9794
0571 1691 3802 5540 7005 8336 9799
0574 1840 3871 5773 7059 8456 9801
0576 2003 3973 5779 7070 8535 9902
0581 2416 3980 5836 7379 8598
0666 2578 3981 5947 7483 8621
0694 2727 4119 5991 7488 8637
0797 2840 4373 5998 7685 8680
0872 2847 4593 6060 7700 8772

DAY - DEAR SERIES Dr No:225
1st Prize Rs.100000/- 373497
2nd Prize Rs.7000/- 70107
3rd Prize Rs.3500/-
07858 09638 28934 31877 39989
59878 66149 71688 74120 83937
4th Prize Rs.200/-
0399 1438 2185 2686 4722 4960 6759
7080 7675 9055
5th Prize Rs.100/-
0206 0244 1424 4730 4907 5996 7699
8935 9099 9601
6th Prize Rs.50/-
0141 1045 2098 3585 5160 6833 8704
0181 1067 2177 3725 5181 6895 8909
0228 1398 2271 3735 5228 6975 9001
0287 1448 2384 3838 5366 7359 9044
0318 1457 2554 3966 5679 7518 9326
0351 1465 2758 4010 5833 7667 9549
0398 1489 2769 4073 5976 7696 9647
0508 1605 2911 4144 6000 7697 9655
0521 1633 3020 4250 6090 7710 9710
0561 1644 3218 4303 6128 7914 9848
0606 1841 3359 4308 6139 8096
0746 1894 3465 4443 6587 8157
0933 1928 3509 4927 6801 8165
0959 1972 3528 4987 6813 8217
0965 1992 3575 5086 6826 8620

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:09/02/24

DAY - THANGAM SERIES Dr No:225
1st Prize Rs.100000/- 121345
2nd Prize Rs.7000/- 18564
3rd Prize Rs.3500/-
01135 03730 14246 35949 36484
40752 43448 67773 76158 84652
4th Prize Rs.200/-
0391 1088 2529 5526 5629 5870 6956
7708 8845 9978
5th Prize Rs.100/-
0807 5607 6400 6672 7121 7141 8396
8970 9878 9926
6th Prize Rs.50/-
0178 0881 2314 3671 5276 6745 8480
0209 0903 2440 3876 5308 6769 8835
0231 0971 2448 3995 5309 6789 8879
0239 0986 2583 4101 5636 6866 8960
0344 1060 2602 4114 5654 7143 9087
0348 1254 2646 4184 5677 7192 9302
0447 1591 2918 4282 5936 7239 9625
0623 1600 3015 4375 6244 7314 9831
0652 1676 3023 4828 6251 7330 9949
0670 1727 3033 4852 6328 7361 9971
0682 1745 3034 4873 6408 7405
0684 1783 3070 5077 6500 7843
0696 2066 3203 5164 6571 7930
0782 2205 3388 5219 6674 8012
0813 2251 3522 5271 6716 8303

DAY - VAIRAM SERIES Dr No:84
1st Prize Rs.50000/- 725461
2nd Prize Rs.7000/- 41271
3rd Prize Rs.3500/-
06752 17686 18864 25220 31077
42510 46146 54375 58268 95841
4th Prize Rs.200/-
1391 1930 2803 4410 4571 5093 5218
6385 6443 9242
5th Prize Rs.100/-
0124 0271 3180 3424 4662 4992 5338
6404 8652 9551
6th Prize Rs.50/-
0198 1462 2629 4794 6238 8098 9187
0326 1521 3075 4971 6426 8190 9514
0522 1715 3088 5009 6722 8211 9709
0535 1805 3091 5125 6745 8219 9726
0606 1866 3148 5349 6750 8287 9784
0649 1870 3255 5422 6841 8309 9786
0673 1886 3600 5430 6891 8493 9792
0729 2147 3654 5445 7082 8566 9829
0822 2210 4404 5755 7254 8694 9838
0953 2241 4415 5775 7293 8744 9913
1005 2329 4417 5780 7669 8745
1024 2406 4488 5908 7764 8850
1110 2423 4654 6104 7771 9010
1351 2472 4747 6135 7816 9018
1426 2572 4764 6222 7856 9134

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:09/02/24

DAY - NALLANERAM SERIES Dr No:225
1st Prize Rs.50000/- 659296
2nd Prize Rs.7000/- 11581
3rd Prize Rs.3500/-
28243 30592 33345 40834 50253
50984 56412 64657 85749 87782
4th Prize Rs.200/-
0661 4716 6049 6651 6672 7552 8130
8212 8457 9874
5th Prize Rs.100/-
0428 1485 2390 3049 3248 3709 6749
7967 8019 9225
6th Prize Rs.50/-
0026 1653 3098 4025 5851 7344 8758
0136 1692 3099 4289 6068 7432 8869
0384 1714 3156 4350 6074 7487 8879
0403 1876 3184 4404 6137 7725 8923
0589 2035 3317 4455 6194 7746 9248
0606 2345 3382 4574 6257 7755 9283
0613 2365 3525 4594 6414 7819 9435
1096 2547 3621 4629 6639 7872 9560
1187 2589 3669 4860 6767 7921 9884
1279 2716 3706 4959 6809 7950 9905
1290 2742 3886 5209 6920 8027
1361 2745 3947 5354 6934 8318
1413 2836 3969 5546 6978 8390
1452 2840 3974 5566 7038 8579
1641 2885 3985 5725 7259 8646

DAY - MANI SERIES Dr No:84
1st Prize Rs.50000/- 971959
2nd Prize Rs.7000/- 94192
3rd Prize Rs.3500/-
10939 22605 28598 33641 40348
52141 65240 65961 88703 97603
4th Prize Rs.200/-
0784 0924 1410 2817 4498 5256 6480
7125 8993 9675
5th Prize Rs.100/-
0198 0684 3049 3267 5140 5217 5316
5899 6469 9759
6th Prize Rs.50/-
0080 1409 2805 3901 6438 8258 9157
0181 1527 2824 4020 6444 8286 9271
0208 1550 2947 4184 6497 8541 9364
0283 1773 2948 4859 6612 8557 9394
0529 1871 3018 5046 6757 8571 9630
0544 1877 3152 5114 6842 8580 9642
0554 2038 3229 5153 7275 8599 9705
0671 2134 3339 5283 7462 8621 9777
0825 2140 3537 5468 7492 8639 9874
0892 2160 3543 5523 7499 8652 9953
0942 2338 3569 5631 7623 8660
1097 2506 3617 5673 7665 8770
1146 2613 3619 5695 7836 8908
1216 2684 3702 5877 7875 8932
1401 2790 3887 5950 8007 9071

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:09/02/24

DAY - KUMARAN SERIES Dr No:225
1st Prize Rs.50000/- 826536
2nd Prize Rs.7000/- 83272
3rd Prize Rs.3500/-
02160 24207 41572 47112 49492
51773 67799 71526 79654 94219
4th Prize Rs.200/-
0149 1419 1545 2168 3291 3651 4539
7513 8021 9279
5th Prize Rs.100/-
2486 6154 6190 6734 7054 7567 8275
8995 9038 9823
6th Prize Rs.50/-
0101 1191 2917 4584 6167 7381 9438
0123 1404 3216 4954 6214 7763 9460
0133 1500 3262 4976 6434 7873 9464
0247 1621 3406 4990 6465 7895 9542
0278 1644 3481 5150 6481 7997 9568
0298 1942 3484 5182 6535 8507 9636
0530 2113 3494 5278 6545 8520 9644
0642 2166 3600 5362 6546 8529 9865
0743 2336 3640 5478 6553 8616 9867
0751 2428 3937 5516 6555 8664 9868
0893 2668 4028 5519 6639 8710
0989 2736 4042 5623 6987 8776
1022 2752 4126 5842 7188 8900
1058 2818 4366 5930 7216 9308
1152 2845 4533 6023 7316 9426

DAY - VISHNU SERIES Dr No:225
1st Prize Rs.50000/- 583400
2nd Prize Rs.7000/- 67351
3rd Prize Rs.3500/-
02535 04575 14056 25903 28961
30386 33751 60228 64128 87968
4th Prize Rs.200/-
0767 1330 2562 2778 2785 4562 5546
5667 7772 8414
5th Prize Rs.100/-
3325 3672 3746 3758 3968 4520 4569
5115 5162 5582
6th Prize Rs.50/-
0015 1635 2873 4483 5937 8212 8976
0398 1690 2905 4624 5968 8273 9139
0412 1852 2942 4754 6061 8311 9407
0461 1939 3150 4794 6429 8334 9419
0528 1975 3187 4911 6647 8412 9541
0739 2055 3275 5025 7061 8537 9564
0763 2155 3277 5029 7095 8566 9912
0781 2180 3407 5108 7099 8597 9930
0949 2200 3476 5182 7213 8662 9959
1028 2342 3726 5362 7262 8665 9970
1173 2465 3732 5372 7303 8728
1216 2646 4004 5458 7336 8759
1392 2670 4061 5545 7398 8764
1523 2779 4246 5701 7742 8882
1588 2810 4431 5712 8085 8923

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:09/02/24

SWARNALAXMI SERIES Dr No:225
1st Prize Rs.50000/- 948638
2nd Prize Rs.7000/- 37480
3rd Prize Rs.3500/-
15496 15902 26959 48256 59181
61631 72331 72814 83528 94282
4th Prize Rs.200/-
1116 1144 1932 3188 3442 6155 8123
8142 8151 8387
5th Prize Rs.100/-
1429 2797 5542 6296 6439 6965 7309
7427 8080 8225
6th Prize Rs.50/-
0023 1242 2641 4127 5763 7547 8985
0034 1250 2673 4253 5766 7604 9006
0111 1282 2697 4307 5842 7729 9018
0189 1312 2812 4539 6174 7745 9139
0277 1539 2889 4542 6265 7756 9280
0317 1684 2973 4615 6341 8273 9562
0604 1685 3058 4920 6414 8296 9572
0635 1727 3140 5132 6452 8313 9667
0736 2024 3239 5212 6669 8373 9679
0789 2053 3499 5222 6700 8439 9724
0821 2138 3676 5431 6887 8441
0829 2213 3721 5523 7065 8455
0926 2376 3833 5524 7282 8540
0970 2489 3843 5597 7321 8672
1212 2621 4065 5695 7333 8911

DAY - LION SERIES Dr No:84
1st Prize Rs.50000/- 469363
2nd Prize Rs.7000/- 93334
3rd Prize Rs.3500/-
14401 14785 25616 36256 47649
58730 69988 71430 82201 93839
4th Prize Rs.200/-
2469 2517 3313 5125 5200 6175 7159
8065 9762 9963
5th Prize Rs.100/-
0378 1560 2770 2810 3109 4067 4852
7236 7678 7945
6th Prize Rs.50/-
0065 1366 2779 4369 5490 7001 8535
0086 1388 2918 4384 5609 7111 8652
0147 1395 2931 4569 5658 7174 8683
0238 1439 2972 4648 6188 7412 8729
0243 1571 3078 4661 6196 7571 8995
0268 1598 3158 4694 6214 7772 9470
0306 1635 3516 4727 6228 7806 9540
0517 2023 3820 4732 6531 7948 9642
0538 2164 3887 4803 6556 8054 9719
0561 2239 3896 4832 6603 8097 9814
0740 2248 3960 4866 6616 8200
0871 2272 3991 4990 6690 8224
1048 2381 4042 5103 6878 8312
1065 2573 4222 5350 6902 8441
1356 2699 4360 5390 6961 8532



# 'ఆడుదాం ఆంధ్ర' రాష్ట్ర స్థాయి ఫైనల్ పోటీలు

## - ప్రారంభించిన పర్యాటక, సాంస్కృతిక క్రీడా మంత్రి ఆర్ కె రోజా

**విశాఖపట్నం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సహకారంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం క్రీడా ప్రాధికార సంస్థ వారి ఆధ్వర్యంలో ఆడుదాం ఆంధ్ర అనే బ్రాహత్తర కార్యక్రమంను క్రికెట్ , బాడ్మింటన్ , ఖో-ఖో కబడ్డీ , వాలిబాల్ ఐదు క్రీడాంశాలలో గ్రామ, వార్డు మండల నియోజకవర్గం జిల్లా , రాష్ట్ర స్థాయిలో (5దశలలో) సుమారు 41రోజులు పాటు డిసెంబర్ 26, 2023 నుంచి ఫిబ్రవరి 13,2024 వరకు క్రీడా పోటీలను నిర్వహిస్తున్నం ఇందులో భాగంగా శుక్రవారం రాష్ట్ర స్థాయి పోటీలని ప్రారంభించటకు రాష్ట్ర పర్టాక సాంస్కృతిక క్రీడా శాఖ మంత్రి ఆర్ కె రోజా పాల్గొన్నారు ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి క్రీడా కారుడికి శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో పాల్గొనడం చాలా సంతోషంగా వుందన్నారు. జగనన్న ఈ కార్యక్రమం నిర్వహణ కీ 120కోట్లు కేటాయించడం చాలా సంతోషంగా వుందన్నారు. ఈ పోటీలకు 37.35లక్షల క్రీడాకారులు నమోదు చేసుకున్నారు. అందులో 13.77క్రీడాకారిణిలు పాల్గొన్నారు అని తెలిపారు. నియోజకవర్గ స్థాయి లో విజేత జట్టుకు రూ.8,92,50,000/- జిల్లా స్దాయిలో గెలపొందిన జట్టకి రూ. 8,,92,50,000/- జిల్లా స్థాయిలో గెలపోందిన జట్లకి రూ. 2,41,80,000/- లకు 68,742 క్రీడాకారులకు నగదు బహుమతిగా అందించడం జరిగింది. ప్రాముఖ్యత కలిగిన ఈ క్రింద ఫ్రాంచిజీలు నియోజకవర్గం జిల్లా స్థాయి పోటీలలో ప్రతిభ గల క్రికెట్ బాడ్మింటన్ ఖో-ఖో ,కబడ్డీ క్రీడాకారులను గుర్తించడం జరిగింది. అదేవిధంగా రాష్ట్ర స్థాయి పోటీలలో ప్రతిభ గల క్రీడాకారులను గుర్తుంచడం కోరకు ఫ్రాంచైజులు సిఎస్‌కె , ఏసిఏ, ప్రోఖబాడీ,బ్లాక్ హెక్స్ వాలిబాల్ , శ్రీకాంత్ సింధు బ్యాంట్‌మ్మెంటన్ అకాడమి, ఖో-ఖో అసోసియేషన్ విశాఖపట్నం విచేస్తున్నారు అని తెలిపారు. మన ముఖ్యమంత్రి జగనన్న ప్రారంభించిన ఈ పోటీలు మళ్లీ జగనన్న చేతలు మీదనే ముగియబోతున్నాయి. సుమారు 45రోజుల పాటు నిర్వహించిన ఈ పోటీలను క్రీడాకారులు నుంచే కాకుండా ఉత్సాహం ఉన్న సామాన్యుల నుంచి కూడా చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈకార్యక్రమంలో ఇండియన్ క్రికెట్ ప్లేయర్ భరత్, శాప్ చైర్మన్ బైరెడ్డి సిదార్ధ రెడ్డి, విశాఖ మేయర్ గొలగాని హరివెంకటకుమారి, శాసనమండలి సభ్యురాలు వరుదు కళ్యాణి ప్రిన్సిపాల్ సెక్రటరీ ప్రాద్యుమ్న , విశాఖ జిల్లా కలెక్టర ఎ. మల్లికార్జున, శాప్ విజిఎండి ధ్యాన్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## పివి, చరణ్‌సింగ్, స్వామినాధన్‌లకు 'భారతరత్న' అభినందనీయం: చంద్రబాబు

**అమరావతి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రపంచ వ్యాప్తంగా తెలుగువారందరికీ గర్వకారణమైన మాజీ ప్రధాని పివి నరసింహారావుకు 'భారతరత్న' ప్రకటించటం అభినందనీయమని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు పేర్కొన్నారు.. ప్రముఖ పండితుడు, నాయకుడు, ఆర్థికవేత్త, బహుభాషావేత్త, మానవతావాది పివి అని కొనియాడారు. ఆయన నాయకత్వం, మార్గదర్శక ఆర్థిక సంస్కరణలు భారతదేశాన్ని కష్ట సమయాల్లో నడిపించాయన్నారు. మన గొప్ప దేశాన్ని ప్రపంచ వేదికపై ఉంచారన్నారు. అనేక సందర్భాల్లో ఆయన్ని కలిసే గొప్ప అదృష్టం కల్గిందన్నారు. రాష్ట్రం, దేశం కోసం ఆయన సారించిన దృష్టి ప్రేరణగా నిలిచిం దన్నారు. అదేవిధంగా ఎంఎస్ స్వామినాధన్, చౌదరి చరణ్‌సింగ్‌లకు భారతరత్న ప్రకటించటం పట్ల సంతోషిస్తున్నానని తెలిపారు. భారతదేశ అభివృద్ధికి వారు చేసిన విశేష కృషికి ఈ పురస్కారం నిజమైన నివాళి అని పేర్కొన్నారు. సంక్షేమం, వ్యవసాయం, హరిత విప్లవపితామహుడిగా కూడ పిలవబడే డాక్టర్ స్వామినాధ్ భారతదేశాన్ని ఆహార లోపభూయిష్ట దేశం నుంచి స్వయం సమృద్ధిగా మార్చటంలో కీలకపాత్ర పోషించారన్నారు. చౌదరి చరణ్‌సింగ్ రైతుల కోసం అవిశ్రాంతంగా పోరాడారని పేర్కొన్నారు.



పివి, చరణ్‌సింగ్, స్వామినాధన్‌లకు

# 'భారతరత్న'ను స్వాగతిస్తున్నాం

## - కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు: అచ్చెన్నాయుడు

**అమరావతి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త ప్రతినిధి:** మాజీ ప్రధానులు పీవీ నరసింహారావు, చరణ్‌సింగ్,హరిత విప్లవ పితామహుడు ఎంఎస్ స్వామినాధన్‌లకు భారతరత్న ప్రకటించటం చాలా సంతోషకరమని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు వ్యాఖ్యానించారు.. బహుభాషా కోవిదుడైన పీవీ నరసింహారావు, ప్రధానిగా దేశానికి అందించిన సేవలు మరువలేనివన్నారు. ఆర్థిక సంస్కరణలతో దేశాన్ని అభివృద్ధి పథం వైపు పరుగులుపెట్టించారని అన్నారు. నేడు మనదేశం బలమైన ఆర్థిక శక్తిగా ఎదిగిందంటే ఆందుకు ఆర్జోఉ ఆయన వేసిన పునాదులే కారణమని తెలిపారు. ప్రధానిగా చరణ్‌సింగ్ అందించిన సేవలు మరువలేనివని, అలాగే ఎంఎస్ స్వామినాధన్ వ్యవసాయ రంగంలో విప్లవాత్తమక మార్పులకు శ్రీకారం చుటారన్నారు. తన పరిశోధనలతో నూతన వంగడాలు సృష్టించటంతో భారతదేశ వ్యవసాయ ముఖచినరతమే మారి పోయిం దన్నారు.. ఇటువంటి భరతమాత ముద్దు బిడ్డలకు దేశంలోనే అత్యున్నత పురస్కారమైన 'భారతరత్న' ఇచ్చినకేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు ..అంటూ అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

# తిరుమల సమాచారం

## భగవన్నామస్మరణతోనే కష్టాలు తొలగిపోతాయి

### -పురందరదాసు కీర్తనలు యావత్తు లోకోక్తులే:విద్యాధీశతీర్థస్వామి

**తిరుమల,ఫిబ్రవరి 9ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగంలో భగవన్నామస్మరణతోనే ఎంతటి కష్టమైనా దూరం అవుతుందని ఉడిపి పాలిమార్ మఠాధిపతి విద్యాదీశతీర్థస్వామి తెలిపారు. హరినామస్మరణ చేస్తే ప్రజలకు మోక్షం లభిస్తుందన్నారు. పురందరదాసు కీర్తనలు యావత్తు లోకోక్తులేనన్నారు. మానవాళికి పురందరదాసు జీవితసారమే ఆదర్శప్రాయమన్నారు. పురందరదాసు ఆరాధనమహోత్సవాల్లో రెండవరోజు శుక్రవారం తిరుమలలోని ఆస్థానమండపంలో విద్యాదీశతీర్థస్వామి మంగళశాసనాలు, అనుగ్రహభాషణం చేశారు. కలియుగంలో కేవలం ధనార్జనే ప్రధానంగా భావించిన వ్యక్తి తాను ఎదుర్కొన్న కొన్ని సంఘటనల ద్వారా జ్ఞానసిద్ధిపొంది ప్రఖ్యాత హరిదాసులుగా ఖ్యాతిచెందారన్నారు. దాస పదాల ద్వారా అందరికీ అర్థమయ్యేలా సులువుగా భగవంతుని తత్త్వాన్ని ,శరణాగతి విధానాన్ని ,ధర్మాన్ని, నైతిక విలువలను తెలియజేశారని వివరించారు. అనంతరం దాససాహిత్యంలో విశేష కృషి చేసిన 12మంది యువ కళాకారులకు ప్రతిభ పురస్కారాలు విద్యాదీశతీర్థస్వామి ,పాలిమార్ మఠం ఉత్తరాధికారి విద్యారాజేశ్వరతీర్థస్వామి కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో దాససాహిత్యప్రాజెక్టు ప్రత్యేక అధికారి ఆనందతీర్థాచార్యులు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల నుండి 3,500మంది భజనమండళ్ళ సభ్యులు పాల్గొన్నారు.



## 215మంది టిటిడి విద్యాసంస్థల విద్యార్థులకు అచీవర్ అవార్డులు ప్రదానం

**తిరుమల,ఫిబ్రవరి 9ప్రభాతవార్తప్రతినిధి:** దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వహిస్తున్న కళాశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులందరూ ఎంతో అదృష్టవంతులని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి పేర్కొన్నారు. విద్యార్థులు క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచి ఇతర కళాశాలల విద్యార్థులకు అదర్శంగా నిలవాలని ఆయన కోరారు. తిరుపతి మహతి ఆడిటోరియంలో శుక్రవారం సాయంత్రం "స్టూడెంట్స్ సక్సెస్‌మీట్-అఛీవర్ అవార్డుల" ప్రదానోత్సవం జరిగింది. అకడమిక్స్,ఎన్‌సిసి, ఎన్‌ఎస్‌ఎస్, స్పోర్ట్స్ గేమ్స్, కరికులర్, కాంపిటీటివ్ ఎగ్జామ్స్, ప్లేస్‌మెంట్స్ తదితర అంవాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 215మంది విద్యార్థినీవిద్యార్థులకు 5గ్రాముల వెండిడాలర్, ప్రశంసాపత్రం అందజేశారు. టిటిడి ఆధ్వర్యంలో 27 విద్యాసంస్థల విద్యార్థులందరినీ ఒక వేదికపైకి తీసుకువచ్చి అవార్డులు అందించడం సంతోషకరమన్నారు. అధ్యాపకులు విద్యార్థుల క్రమశిక్షణ విషయంలో రాజీపడకుండా చక్కగా చూసుకోవాలని, అవసరమైన పక్షంలో వారి తల్లిదండ్రులను పిలిచి కౌన్సెలింగ్ కూడా ఇవ్వాలని సూచించారు. టిటిడి కళాశాలల్లో అధ్యాపకుల కొరత తీర్చడానికి త్వరలో 120మంది జూనియర్ లెక్చరర్లు, డిగ్రీ లెక్చరర్ల నియామకానికి చర్యలు చేపట్టినట్లు ఇఒ ధర్మారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిటిడి జెఇఒ సదాభార్గవి, టిటిడి డిఇఒ డాక్టర్ ఎం.భాస్కర్‌రెడ్డి, టిటిడి ముఖ్యగణాంకాధికారి శేషశైలేంద్ర, ఎస్వీవేదవర్సిటీ ఉపకులపతి ఆచార్య రాణిసదాశివమూర్తి, పిఆర్ఒ నీలిమ.పద్మావతి మహిళ డిగ్రీకళాశాల తెలుగుఅధ్యాపకురాలు డాక్టర్ కృష్ణవేణి,కళాశాలల ప్రిన్సిపాళ్ళు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## నారాయణగిరి ఉద్యానవనంలో దాసపదాల సంకీర్తనగానం

**తిరుమల,ఫిబ్రవరి 9ప్రభాతవార్తప్రతినిధి:** పురందరదాసు ఆరాధనమహోత్సవాల్లో శుక్ర వారం సాయంత్రం తిరుమల నారాయణగిరి ఉద్యానవనాల్లో పురందరదాసు కీర్తనలతో మారుమోగాయి. సాయంత్రం శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి ఊరేగింపుగా ఉద్యానవనం చేరుకున్నారు. ఇక్కడ చల్లటిగాలులు వీస్తుండగా స్వామివారు ఉభయదేవేరులతో కలసి ప్రశాంతంగా దాసపదాల సంకీర్తనలను ఆలకించారు. పులకించారు. ఈ కార్యక్రమంలో డిపి పాలిమార్ మఠాధిపతి విద్యాదీశతీర్థస్వామి,టిటిడి పండితులు,అర్చకులు పాల్గొన్నారు.



## శ్రీవారి సేవలో తెలంగాణ జడ్జి జస్టిస్ నంద



**తిరుమల,ఫిబ్రవరి 9ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని శుక్రవారం ఉదయం తెలంగాణా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూరేపల్లి నంద దర్శించుకున్నారు. టిటిడి అధికారులు స్వామివారి దర్శనం చేయించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## శ్రీవారి అభిషేక సేవలో అనిల్‌సింఘాల్

**తిరుమల,ఫిబ్రవరి 9ప్రభాతవార్తప్రతినిధి:** ఇష్టదైవమ్ ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామిని శుక్రవారం వేకువజామున అభిషేకసేవలో మాజీ టిటిడి ఇఒ. ఐఏఎస్ అధికారి అనిల్‌కుమార్‌సింఘాల్ పాల్గొన్నారు. ఆయనకు టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## సంక్షేమపథకాలే జగన్‌ను మళ్లీ ముఖ్యమంత్రిని చేస్తాయి

### -రాష్ట్ర హోంమంత్రి తానేటి వనిత

**తిరుమల,ఫిబ్రవరి 9ప్రభాత వార్తప్రతినిధి:** రాష్ట్రంలో గత ఐదేళ్ళలో అమలైన సంక్షేమ పథకాలు, అన్ని వర్గాల ప్రజలకు వరంగా మారిందని, ఈ పథకాలే మళ్ళీ జగన్‌ను ముఖ్యమంత్రిగా చేస్తాయని రాష్ట్రహోంమంత్రి తానేటి వనతి తెలిపారు. రాష్ట్రంలో ప్రజలందరూ ఎన్నికలు ఎప్పుడు వస్తాయి, మళ్ళీ జగన్‌ను సిఎంగా చేయాలని తాపత్రయపడుతున్నారన్నారు. వైసిపి ప్రభుత్వం చేసిన మంచిపనులు చూసి ప్రతిపక్షాలు ఓర్వలేకపోతున్నాయని, ప్రజలు త్వరలో జరగనున్న ఎన్నికల్లో మళ్ళీ జగన్‌ను సిఎం చేస్తారని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు. ఏడు కొండల వేంకటేశ్వరస్వామి అవసరమైన శక్తిని ప్రసాదించాలని వేడుకున్నట్లు ఆమె తెలిపారు. శుక్రవారం ఉదయం హోంమంత్రి తానేటి వనిత కుటుంబంతో కలసి ఆలయం వద్దకు విచ్చేశారు.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
CT No. 3&4/TO/DB/EE R&B VSP@AKP/2023-24 చిట్ టెండర్ ప్రకటన తేది: 05.02.2024
(R&B) డివిజన్‌లో రూ.1.62 లక్షల సొమ్ముతో 2 పనుల కొరకు ఆన్‌లైన్ టెండర్లు కోరబడుతున్నవి. ఆన్‌లైన్ బిడ్స్ జారీ చేయు తేది: 07.02.2024 మ.3.00గం. నుండి 14.02.2024 మ.3.30గం. వరకు. బిడ్ దాఖలుకు చివరి తేది: 07.02.2024 మ.3.30గం. నుండి 14.02.2024 మ.3.30గం.వరకు. టెక్నికల్ బిడ్ తెరచు తేది: 14.02.2024 మ.3.30గం. తదుపరి వివరాలకు ఇ-మార్కెట్ ప్లేస్ http:www.apeprocurement.gov.in వద్ద చూడవచ్చును. ఫోన్ నెం. 08912558365.
సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (R&B), విశాఖపట్నం, అనకాపల్లి.
DIPR.No. 12900/CL/Advt/1/1/2022-23 తేది: 09.02.2024



VISAKHAPATNAM METROPOLITAN REGION DEVELOPMENT AUTHORITY
'e' Procurement Tender Notice
VMRDA, Visakhapatnam invites tenders on "e" Procurement Platform for 3 Nos of works with a total ECV of Rs.209.93 Lakhs with last dates as on 15-02-2024 and 16-02-2024 3.30 pm.
for further details is logon to www.apeprocurement.gov.in
Sd/-Metropolitan Commissioner, VMRDA




# పరాకాష్టకు చేరిన జగన్‌రెడ్డి కులపిచ్చి

## సొంత సామాజిక వర్గానికే పెద్దపీట

### - రేపల్లె ఎమ్మెల్యే సత్యప్రసాద్

**అమరావతి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త ప్రతినిధి:** పదవులన్నీ తన సొంత సామాజిక వర్గానికి కట్టబెట్టి బడుగు,బలహీనవర్గాలను సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అణచివేస్తున్నారని బాపట్ల జిల్లా రేపల్లె నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ ధ్వజమెత్తారు. రాష్ట్రం కంటే తన సామాజిక వర్గమే ఎక్కువని రాజ్యసభ అభ్యర్థుల ఎంపికలో జగన నిరూపించారన్నారు.. మూడు రాజ్యసభ సీట్లలో రెండు సొంత వర్గానికి కేటాయించటమేనా జగన్‌రెడ్డి చెబుతున్న సామాజిక న్యాయమంటే ? అంటూ నిలదీశారు.. రాయలసీమలో ప్రధానమైన బలిజ సామాజిక వర్గానికి చెందిన చిత్తూరు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాస్‌కు మొదట రాజ్యసభ సీటు ఇస్తున్నట్టు ప్రకటించారని, తడిఆరకముందే ఆయనను తొలగించి సొంత సామాజిక వర్గానికి చెందిన మేడా రఘునాథరెడ్డికి కేటాయించటం బలిజల గొంతు కోయటం కాదా? అని ప్రశ్నించారు.. రాజంపేట లోక్‌సభ సీటుకూడా సొంత సామాజిక వర్గానికే అప్పగించారని అన్నారు. ఇపుడు మరోసారి వంచించారని పేర్కొన్నారు. నమ్మించి మోసం చేయటం, నమ్మించి గొంతులు కోయటం మీ జీన్స్‌లోనే ఉందన్నారు. బడుగు, బలహీనవర్గాలంటే జగన్‌రెడ్డికి ముందునుంచీ చిన్నచూపే అని తెలిపారు. కులపిచ్చితో కక్షకట్టి రాజకీయ అవకాశాలకు వారిని దూరం చేశారని దుయ్యబట్టారు.. ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా బడుగు, బలహీనవర్గాలను అణచివేస్తున్న జగన్‌రెడ్డికి ఈ ఎన్నికల్లో ఆయా వర్గాలు తగ్గిన బుద్ధి చెప్పటం ఖాయమని 'అనగాని'పేర్కొన్నారు.

## 11న విజయవాడలో 'మహా స్వాప్నికుడు' ఆవిష్కరణ

**అమరావతి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడుపై రూపొందిన 'మహా స్వాప్నికుడు' పుస్తకావిష్కరణ కార్యక్రమం ఈనెల 11న విజయవాడలో జరగనున్నట్టు ఆహ్వాన కమిటీ ఒక ప్రకటన చేసింది. ఆరోజు సాయంత్రం 4 గంటలకు రింగ్‌రోడ్ ఎన్టీఆర్ కాలనీలోని ది వెన్యూ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగేకార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ గోపాల గౌడ, తెదేపా నేతలు యనమల రామకృష్ణుడు,టిడి జనార్ధన్, రాష్ట్ర సిపిఐ సెక్రటరీ కె.రామకృష్ణ,మాజీ మంత్రి నెట్టెం రఘురామ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, డాక్టర్ రవికుమార్ వేమూరి,ఎన్నారై టిడిపి జీసిపి ప్రెసిడెంట్ రాధాకృష్ణ రావి, ప్రవాసాంధ్ర టిడిపి, కువైట్ మాజీ అధ్యక్షుడు సుబ్బారాయుడు ములకల తదితరులు పాల్గొంటారని తెలిపారు.

# గంజాయి కేసులో ఇద్దరు ఆర్‌పిఎఫ్ కానిస్టేబుళ్లు అరెస్ట్

**ఇచ్ఛాపురం (శ్రీకాకుళం జిల్లా), ఫిబ్రవరి 9 ప్రభాతవార్త** గంజాయి పట్టుబడిన కేసులో ఇద్దరు ఆర్‌పిఎఫ్ కానిస్టేబుళ్లను అరెస్ట్ చేసినట్లు సీఐ టి.ఇమ్మాన్యుయెల్ రాజు చెప్పారు. ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ టౌన్ ఎస్సై వి.సత్యన్నారాయణకు అందిన సమాచారం మేరకు చిదంబరేశ్వర ఆలయం వద్ద ఇద్దరు మహిళలు అనుమానస్పదంగా ఉండడంతో వారి వద్ద నాలుగు సూట్‌కేసులు, నాలుగు బ్యాగులు రెవెన్యూ సిబ్బంది సమక్షంలో తనిఖీ చేసినట్లు చెప్పారు. వీరి వద్ద నుంచి 72 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.పర్లాఖిమిడికి చెందిన ఉత్తర గౌడ, కుషా బుయాన్, రంజు గొమాంగో ఈ ముగ్గురు మరో మహిళ మరియు రెండేళ్ల చిన్న పాపతో సహా ఈ నెల 5న పర్లాఖిమిడి నుంచి బరంపురం చేరుకుని బరంపురం నుంచి గంజాయి ప్యాకెట్లు తీసుకుని ఇచ్ఛాపురంలో పూణె వెళ్లేందుకు ట్రైన్‌టిక్కెట్లు తీసుకుని కోణార్క్ ఎక్స్‌ప్రెస్ ఎక్కేందుకు సిద్ధంగా ఉండగా ఆర్‌పిఎఫ్ కానిస్టేబుళ్లు దుదిష్టి బెహరా, బినోద్ బెహరాలు వీరిని బెదిరించి 5వేల రూపాయలు నగదును తీసుకున్నారని చెప్పారు. మరో 20వేల రూపాయలు కావాలని డిమాండ్ చేయగా కానిస్టేబుల్ బైక్‌పై ఎటిఎం వద్దకు వెళ్లి సంబంధిత యజమానితో ఫోన్‌పే చేయించి కుషా బుయాన్ ఎటిఎం నుంచి 10వేల రూపాయలు డ్రా చేశారు. ఫోన్‌పే ద్వారా మరో 8వేలు మొత్తం 23వేలరూపాయలు వసూలు చేసినట్లు చెప్పారు. ఈ క్రమంలో రైలు తప్పిపోవడంతో చిదంబరేశ్వర ఆలయం వద్ద ఉన్న వీరిని పట్టుకుని విచారించగా వ్యవహారం వెలుగులోకి వచ్చిందని చెప్పారు. ఒక్కొక్కటి రెండు కిలోలు చొప్పున 36 ప్యాకెట్లులో 72 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కుషా బుయన్, రంజు గొమాంగ్ ఇద్దరు ప్రేమికులు కాగా ఉత్తర గౌడ భర్త అత్యాచారం కేసులో శిక్ష పడి పర్లాఖిమిడిలో జైలులో ఉన్నారని పరారీలో ఉన్న పింకి అనే మరో మహిళ భర్త కూడా క్రిమినల్ కేసులో ఇదే పర్లాకిమిడి జైలులో ఉన్నారని చెప్పారు. తరచూ జైలు దగ్గర పరిచయం ఏర్పడి గంజాయి తరలించేందుకు ఒక్కొక్కరికి 8వేల రూపాయలు చొప్పున నగదు తీసుకుని తరలిస్తున్నారని చెప్పారు. వీరిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పర్చినట్లు చెప్పారు.సమావేశంలో టౌన్ ఎస్సై సత్యన్నారాయణ, రూరల్ ఎస్సై లక్ష్మణరావు, కవిటి ఎస్సై కె.రాము తదితరులు పాల్గొన్నారు.



# ఉమ్మడి కృష్ణాజిల్లాలో 'నిజం గెలవాలి'

## నందిగామ, జగ్గయ్యపేటల్లో భువనేశ్వరి పర్యటన

**అమరా వతి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త ప్రతినిధి:** 'నిజం గెలవాలి' పర్యటనలో భాగంగా టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా భువనేశ్వరి శుక్రవారం విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గంలో పర్యటించారు.. నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గాల్లో నలుగురు కార్యకర్తల కుటుంబాలను పరామ ర్శించారు. కంచికచర్లలో దేవినేని చంద్రశేఖరరావు నివాసానికి వచ్చి కుటుంబ సభ్యులను పలకరించారు.. అనంతరం చంద్రశేఖరరావు చిత్రపటానికి నివాళులర్పించారు. మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వర రావును భువనేశ్వరి పరామర్శించారు. చంద్రశేఖరరావుతల్లి సీతమ్మ, భార్య పల్లవి, కుమార్తెలను ఓదార్చి ధైర్యంగా ఉండాలని చెప్పారు.



కంచికచర్లలో దేవినేని చంద్రశేఖరరావు కుటుంబ సభ్యులను పరామర్శించిన భువనేశ్వరి. చిత్రంలో మాజీ మంత్రి దేవినేని ఉమ

**'నిజం గెలవాలి' ప్రత్యేక వీడియో సాంగ్**

'నిజం గెలవాలి' కార్యక్రమంపై విజయవాడ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌రావు దంపతులు తయారుచేయించిన వీడియో సాంగ్‌ను నందిగామ నియోజకవర్గం కోనాయపాలెంలో భువనేశ్వరి ఆవిష్కరించారు. పాటను వీక్షించి సంతోషం వ్యక్తం చేశారు. మంచి పాట తయారు చేయించారంటూ గద్దె అనురాధను ప్రశంసించి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం చంద్రాలపాడు మండలం కొనాయపాలెం గ్రామంలో కార్యకర్త వనపర్తి మల్లికార్జునరావు కుటుంబాన్ని భువనేశ్వరి పరామర్శించారు. చంద్రబాబు అరెస్టును తట్టుకోలేక గుండెపోటుతోగత సెప్టెంబర్ 13న మల్లికార్జునరావు మృతిచెందారు. ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చి, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కుటుంబ సభ్యులకు రూ.3లక్షల చెక్కును ఆర్థిక సాయంగా అందజేశారు. జగ్గయ్యపేట నియోజకవర్గం పెనుగంచిప్రోలులో కార్యకర్తల అలవాల గోపయ్య కుటుంబాన్ని భువనేశ్వరి పరామర్శించారు. చంద్రబాబు అరెస్టును తట్టుకోలేక గోపయ్య అక్టోబర్ 22నగుండె పోటుతోమృతి చెందారు.. గోపయ్య కుటుసభ్యులను ఓదార్చి రూ.3లక్షల చెక్కును ఆర్థికసాయంగా అందజేశారు. జగ్గయ్యపేట రూరల్ మండలం గౌరవానిపాలెంలో కార్యకర్త కుక్కల ప్రకాశరావు, బలుసుపాడు గ్రామంలోకార్యకర్త గండమాల వెంకటేశ్వర్లు కుటుంబాలను పరామర్శించారు. ఆయా కుటుంబాలకు రూ.3లక్షల చొప్పున ఆర్థిక సాయం అందించారు.

## తెలుగువారందరికీ నిజమైన గౌరవం: లోకేష్

**అమరావతి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగువారి ముద్దుబిడ్డ పివి నరసింహారావుకు 'భారతరత్న' పురస్కారం లభించటం తెలుగువారందరికీ నిజమైన గౌరవం అని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. తన సంస్కరణలతో మన దేశ ఆర్థిక పరిస్థితిని మార్చిన ఘనత ఆయనిది అని పేర్కొన్నారు. భారతదేశాన్ని ప్రపంచానికి నేడు పవర్‌హౌస్‌గా మార్చటానికి చాలా కృషిచేశారన్నారు. లక్షలాది మంది జీవితాల్లో సానుకూల మార్పు తీసుకొచ్చిన గొప్పనాయకుడైన పివీకి వినయపూర్వక నివాళులు అపి లోకేష్ ట్వీట్ చేశారు.

## జగన్ తీరు అవమానకరం: లోకేష్ వ్యాఖ్య

**అమరావతి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త ప్రతినిధి:** మాజీ ప్రధాని దివంగత పివీ నరసింహారావుకు 'భారతరత్న' వంటి అత్యున్నత పురస్కారం దక్కటం తెలుగువారిగా మనమంతా గర్వపడాల్సిన సందర్భమని పేర్కొంటూ, దీనిపై స్పందించాలని ఎపి సిఎం జగన్‌ను నేషనల్ మీడియా కోరితే,, అందుకుఆయన తప్పించుకున్న ధోరణి చాలా అవమానకరమని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. ఇదేమీ సంస్కారం జగన్.. అంటూ లోకేష్ పేర్కొన్నారు. ఈమేరకు న్యూఢిల్లీలో దీనికి సంబంధించిన వీడియో క్లిప్పింగ్‌ను కూడ లోకేష్ విడుదల చేశారు.

# భరద్వాజతీర్థంలో స్వామి అమ్మవార్లకు గంధం అభిషేకం

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 9 ప్రభాతవార్త** తిరుపతిజిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయంలో శుక్రవారం తై అమావాస్య సందర్బంగా భక్తులతో కిట కిట లాడింది. స్థానిక భక్తులే కాక పొరుగున ఉన్న తమిళనాడు,కర్నాటక రాష్ట్రాల నుంచి విశేష సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు.దాంతో ఆలయంలో ఉదయం రాహుకాల సమయంలో భక్తుల తాకిడి అధికమైంది. సాధారణంగా శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే ఉత్సవాల్లో 'తై అమావాస్య'కు ఎంతో ప్రాధాన్యత ఉంది. మహాశివరాత్రికి ముందు వచ్చే ఈ ఉత్సవాన్ని ఆలయంలో ఘనంగా నిర్వహించటం ఆనవాయితి. శివుని కోసం తపస్సు చేసుకుంటూ స్నానమాచరించటానికి భరద్వాజ మహాముని కొలనను నిర్మించుకున్నారు. ఇక్కడకు ఏడాదిలో ఒకరోజు తై అమావాస్య సందర్బంగా మాత్రమే స్వామి అమ్మవార్ల ఇక్కడకు వస్తారు. భక్తుల పూజలందుకుంటారు.దర్శనమిస్తారు.వరాలు కురిపిస్తారు.శనివారం ఉదయం ఆలయంలోని అలంకార మండపంలో శ్రీకాళహస్తీశ్వరుని ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, కొందరు సభ్యులు హాజరు కాగా స్వామి అమ్మవార్లను చక్కగా ఆలంకరించి సన్నిధి వీధి గుండా ఊరేగింపుగా భరద్వాజ తీర్థంలోని భరద్వాజేశ్వరాలయం వద్దకు దేవేరి జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారు, సోమాస్కందమూర్తిగా వెలసిన శ్రీకాళహస్తీశ్వరుని చేర్చారు.మేళ తాళాలు మంగళవాయిద్యాలతో బోయిలు మోసుకుంటూ స్వామి అమ్మవార్లను చేర్చి అక్కడ స్వామి అమ్మవార్లకు షోడషాభిషేకాలు నిర్వహించారు.ఈ సందర్బంగా ఈ ఉత్సవం ప్రాధాన్యతను స్థల పురాణంలో పేర్కొన్నట్లు వేదపండితులు అర్ధగిరి వివరించారు. అనంతరం ఆలయ ప్రధానార్చకులు స్వామి అమ్మవార్లకు హారతులిచ్చి నైవేద్యం సమర్పించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే ఉత్సవాల్లో ప్రతి ఉత్సవానికి ఒక ప్రత్యేకత ఉంది.ఈ నేపథ్యంలో శనివారం జరిగిన తై అమావాస్య ఉత్సవంలో భరద్వాజ తీర్థంలో షోడషాభిషేకాలు నిర్వహించిన తరువాత స్వామి అమ్మవార్లను ఆలయానికి సమీపంలోని బ్రహ్మగుడి వద్ద ప్రతిష్టించి నైవేద్యాలు సమర్పించారు. తరువాత పట్టణంలో ఊరేగింపు జరిపారు.

10-2pg5.qxd OK:10-2pg5.qxd 1/1/02 7:30 AM Page 1



# హరిత భగీరథుడు స్వామినాథన్

## 'భారతరత్న'తో గౌరవించిన కేంద్రప్రభుత్వం



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:** హరిత విప్లవంతో భారత వ్యవసాయ రంగం ముఖచిత్రాన్ని మార్చేసిన ఎం.ఎస్.స్వామినాథన్‌కు తాజాగా కేంద్రప్రభుత్వం అత్యున్నత భారతరత్న పురస్కారాన్ని ప్రకటించింది. తినే ప్రతి గింజపై మన పేరు ఉంటుందంటారు. భారతీయులకు దాన్ని సార్థకం చేసిపెట్టిన వ్యక్తి దివంగత ఎం.ఎస్. స్వామినాథన్. మన దేశ వ్యవసాయ రంగంలో ఆయన పెనుమార్పులు తీసుకొచ్చిన భగీరథుడు. ఈరోజు ధాన్యం నిల్వల్లో భారత్ స్వయం సమృద్ధి సాధించి ఇతర దేశాలకు ఆహారోత్పత్తులను ఎగుమతి చేస్తుందంటే దానికి కారణం.. ఆయన చేసిన పరిశోధనలు, తీసుకొచ్చిన మార్పులే. హరిత విప్లవంతో భారత పంట పొలాల ముఖచిత్రం మార్చేశారు. పాడిపంటలే దేశ ప్రగతికి నిజమైన గీటురాళ్లని నమ్మారు. అందుకే.. ఆయనను భారత హరిత విప్లవ పితామహుడని ఈ దేశం గొప్పగా కీర్తించుకుంటుంది. తాజాగా కేంద్ర ప్రభుత్వం అత్యున్నత భారతరత్న పురస్కారంతో గౌరవించింది.

**ఆకలితో ఎవరూ చనిపోకూడదని..** మాన్‌కొంబు సాంబశివన్ స్వామినాథన్ తమిళనాడులోని కుంభకోణంలో 1925 ఆగస్టు 7న జన్మించారు. అతనికి 15 యేళ్లు నిండకముందే తండ్రి చనిపోవడంతో అప్పటికే కుటుంబం నిర్వహిస్తున్న ఆస్పత్రిని చూసుకొనేందుకు వైద్యవిద్య చదవాల్సి వచ్చింది. కానీ, విద్యార్థిగా బెంగాల్‌లో దారుణక్షామాన్ని చూపిన స్వామినాథన్, ఆకలితో ఎవరూ చనిపోయే పరిస్థితి ఉండకూడదని తపించారు. తాను వైద్య వృత్తిని చేపట్టబోనని కుటుంబానికి తేల్చి చెప్పి కోయంబత్తూరులోని మద్రాసు అగ్రికల్చర్ కాలేజీలో చేరారు.

**ఐపిఎస్ వద్దనుకొని..** 1944లో మొదలైన స్వామినాథన్ వ్యవసాయ విద్యా ప్రస్థానం- జెనెటిక్స్‌లోని, పంటలు, దిగుబడుల మెరుగుదలవైపు సాగింది. చీడపీడలను తట్టుకొని ఎక్కువ దిగుబడినిచ్చే వంగడాలను తయారుచేస్తే రైతులకే కాకుండా యావత్ మానవాళికి మేలు జరుగుతుందనే తపనతో ఆయన అడుగులు వేశారు. పిజి పూర్తయ్యాక యుపిఎస్సీ పరీక్షలో ఐపిఎస్‌కు ఎంపికయ్యారు. కానీ, ఫెలోషిప్‌పై హాలెండ్‌లో వ్యవసాయ విద్యలో ఉన్నత చదువుకు అవకాశం రావడంతో అటువైపే మొగ్గు చూపారు. బంగాళదుంప జన్యు పరిణామంపై పరిశోధన చేశారు. తర్వాత అమెరికాకు వెళ్లి కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ చేశారు. విస్కాన్సిన్ విశ్వవిద్యాలయం ప్రెసిడెంట్ అక్కడే మంచి జీతంపై అధ్యాపక పోస్టు ఆఫర్ చేసినా తిరస్కరించారు. 1954లో కటక్‌లోని 'కేంద్ర వరి పరిశోధన సంస్థ'లో చేరి, తర్వాత భారతీయ వ్యవసాయ పరిశోధన సంస్థకు మారారు.

**అలా హరిత విప్లవానికి బీజం..** స్వాతంత్ర్యం వచ్చేనాటికి దేశంలో యేటా 60 లక్షల టన్నుల గోధుమలు మాత్రమే పండేవి. విదేశాల నుంచి సరకు వస్తేగానీ పొట్ట నిండని పరిస్థితి. అమెరికా నుంచి గోధుమలను భారీగా దిగుమతి చేసుకునేవాళ్లం. 1960ల ఆరంభంలోనూ దేశంలో గోధుమల ఉత్పత్తి కోటి టన్నులు మాత్రమే. వరి దిగుబడి మరింత తక్కువ. 1966లో కరవు కారణంగా కోటి టన్నుల గోధుమల్ని అమెరికా నుంచి తెప్పించుకున్నాం. ఈ నేపథ్యంలో భారత వ్యవసాయ రంగముఖ చిత్రాన్ని మార్చాలని స్వామినాథన్ నడుం బిగించడంతో హరిత విప్లవానికి బీజం పడింది. అధిక దిగుబడినిచ్చే వంగడాల తయారీ,ట్రాక్టర్ల వంటి ఆధునిక పరికరాల వాడకం, సాగునీటి సదుపాయాలు మెరుగుపరచటం, ఎరువులు, పురుగు మందుల వాడకం, సాగు విస్తీర్ణం పెంచటం ఈ హరిత విప్లవంలో ప్రధానాంశాలు. 1967-68, 1977-78 మధ్య పరిస్థితిలో భారీ మార్పు మొదలైంది. భారత సంప్రదాయ వంగడాలు ఏపుగా, సన్నగా పెరిగి గాలికి వాలిపోయేవి. కాస్త తక్కువ ఎత్తుతో దృఢంగా నిలిచి ఎక్కువ దిగుబడినిచ్చే వరి వంగడాలపై స్వామినాథన్ బృందం చేసిన పరిశోధనలు కొంతమేరకు సత్ఫలితాలనివ్వడంతో రెట్టించిన ఉత్సాహంతో గోధుమలపై దృష్టి సారించారు. వరి, గోధుమ తదితర పంటలపై స్వామినాథన్ జరిపిన విశేష కృషితో దేశంలో ఆహారధాన్యాల ఉత్పత్తి గణనీయంగా పెరిగి హరిత విప్లవాన్ని సాధించింది. ఈ క్రమంలో స్వామినాథన్‌కు అమెరికన్ వ్యవసాయ శాస్త్రవేత్త ఒర్‌విలె వోగెల్ పరిచమయ్యారు. ఆయన అప్పటికే ఓ మరుగుజ్జు గోధుమ వంగడాన్ని అభివృద్ధి చేశారు. కానీ తన వంగడం భారత వాతావరణ పరిస్థితుల్లో పని చేయకపోవచ్చంటూనే, అప్పటికే మెక్సికోలో ఇలాంటి గోధుమ వంగడాలను రూపొందించిన నార్మన్ బోర్లాగ్‌ను సంప్రదించాలని స్వామినాథన్‌కు సలహా ఇచ్చారు. ఆ విత్తనాలు భారత్ వాతావరణానికి కూడా సరిపోయేలా ఉండటంతో స్వామినాథన్ బోర్లాగ్‌ను కలిసి పరిస్థితి వివరించారు. బోర్లాగ్ తాను తయారుచేసిన వంగడాలను ఇవ్వడమే కాకుండా భారత్‌కు వచ్చేందుకు అంగీకరించారు. అలా 1963లో నార్మన్ బోర్లాగ్ (ఈయనకు 1970లో నోబెల్ బహుమతి లభించింది) తయారుచేసిన పొట్టి గోధుమ వంగడాలను భారత్‌లో తయారుచేయడం మొదలుపెట్టారు. ఆ పరిశోధన ప్రయత్నాలు ఫలించి హెక్టారుకు నాలుగున్నర టన్నుల దిగుబడి వచ్చింది. 1960కి ముందు హెక్టారుకు 2 టన్నులున్న వరి దిగుబడి సైతం రెట్టింపైంది. హరిత విప్లవ పితామహుడిగా స్వామినాథన్ పేరు మారుమోగింది.

# తెలంగాణ ముద్దుబిడ్డ..దేశానికి దిక్సూచి

## అపర చాణక్యుడు పివికి అత్యున్నత గౌరవం

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 9:** బహుబాషాకోవిదుడు, అపరమేధావి,రాజనీతిజ్ఞుడుగా పేరొందిన దివంగత ప్రధాని పీవీ నరసింహారావుకు భారతప్రభుత్వం అత్యున్నత పురస్కారం భారతరత్నను ప్రకటించి తన గౌరవాన్ని చాటుకుంది. పతనం అయిపోతున్న ఆర్థిక వ్యవస్థకు జీవంపోసిన ఆర్థికవేత్త పీవీ. కొన ఊపిరితో ఉన్న ఆర్థికవ్యవస్థకు ప్రాణం పోసారు. ఇక రాజకీయాలనుంచి వైదొలుగుతా మనుకుంటున్న తరుణంలో ఆనాటి ప్రధాని రాజీవ్‌గాంధీ హత్యతో నాటి కాంగ్రెస్ పార్టీకి పెద్ద దిక్కుగా నిలిచారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేసిన పీవీ అనేక కీలక చట్టాలు తెచ్చారు. సంజీవరెడ్డి మంత్రివర్గంలో న్యాయశాఖ మంత్రిగాను, ఆరోగ్యమంత్రిగానప్రైవేటు ప్రాక్టీసుపై వేటు వేయడంలోను, దేవాదాయ మంత్రిగా కొత్తచట్టం తీసుకురావడం, విద్యామంత్రిగా ఆదర్శ ప్రభుత్వ పాఠశాలల నెలకొల్పడానికి శ్రీకారంచుట్టిన తెలుగువాడు మన పీవీయే. రాజీవ్ హత్యతర్వాత సంక్షోభంలో చిక్కుకున్న కాంగ్రెస్‌ను ఒడ్డున పడేయడంతో పాటు, ఆర్థికసంక్షోభంనుంచి భారత్‌ను గట్టెక్కించిన వ్యక్తిగా పీవీ మన్ననలు పొందారు. లైసెన్స్ రాజ్‌ను రద్దుచేసి సరళీకృత ఆర్థిక సంస్కరణలు అమలుకు తెచ్చారు. ఐదేళ్లలోనే పీవీ దిద్దిన సంస్కరణల ఒరవడి కేంద్రంలో ఎవరు అధికారానికి వచ్చినా మూడు దశాబ్దాలుగా కొనసాగుతున్నాయి. ప్రధానిగా పివి నరసిం హారావు పగ్గాలు చేపట్టే నాటికిద్రవ్యోల్బణం జీడిపిలో తొమినమదిశాతం, 16శాతానికి ఎగబాకింది. అంతర్జాతీయంగా భారత పరపతి రేటింగ్ అథోగతికి చేరింది. పంజాబ్, జమ్ముకాశ్మీర్, ఈశాన్యంలో



ఉగ్రవాదం రెచ్చిపోతోంది. దేశమంతా మందిర్ మసీదు ఘర్షణలు, దిగుమతుల చెల్లింపులకు సైతం దిగాలుగా ఉండేది. 1991లో 27 వేల కోట్లడాలర్లుగా ఉన్న భారత జీడీపీ నేడు సుమారుగా 272.41 లక్షలకోట్లరూపాయలకు చేరిందంటే వాటికిముందు ప్రధానిగా పీవీ, ఆర్థికమంత్రిగా మన్మోహన్‌సింగ్‌లు చేపట్టిన సంస్కరణలే. పంజాబ్, కాశ్మీర్‌లలో ఎన్నికల నిర్వహణతో ఉగ్రవాదానికి చెక్‌పెట్టిన చాణక్యుడుగా పేరుపొందారు. భారత్‌ను అణుసంపన్నన రాజ్యంగా తీర్చిదిద్దిన మహనీయుడు, తూర్పువైపు చూపువిధానంతో తూర్పుప్రాంత దేశాలకు వాకిలి తెరిచి కొత్తమిత్రులను సాధించారు. 1991 జూన్ 21న ప్రధానిగా ఆయన బాధ్యతలు స్వీకరించినప్పటినుంచి ఎదురయిన సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొన్న రాజకీయకోవిదుడు మన పీవీ. ఆర్థికవ్యవస్థను గాడినపెట్టేందుకు ఆనాటి ఆర్థికమంత్రి మన్మోహన్‌సింగ్‌తోకలిసి రూపాయి విలువలను రెండుదఫాలుగా తగ్గించారు. తొలిసారి తొమినమదిశాతం రెండురోజుల తర్వాత మరో 11శాతం విలువలు కుదించారు. ఎగుమతులు చౌకగా మారి అంతర్జాతీయ మార్కెట్‌లో పోటీని తట్టుకుని నిలదొక్కుకునే స్థాయికి రూపాయి వచ్చింది. అలాగే ఆర్బీఐలో ఉన్న పసిడి నిల్వలను బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్ వద్ద తాకట్టుపెట్టి 400 మిలియన్ డాలర్లు రుణం తీసుకున్నారు. అప్పటికే ఎస్బీఐ 20 టన్నుల బంగారాన్ని యూనియన్‌బ్యాంక్ ఆఫ్ స్విట్జర్లాండ్‌కు విక్రయించి 200 మిలియన్ డాలర్లు సేకరించింది. దేశంలో పరిశ్రమలు పుట్టుకువచ్చేందుకుగాను మార్పులు తెచ్చింది. మోనోపాలిస్ అండ్‌రిస్ట్రిక్టివ్ ట్రేడ్‌ప్రాక్టీస్ చట్టంలో మార్పులు తెచ్చింది. వ్యాపారాల పునర్ వ్యవస్థీకరణ విలీనం కలయికలను సులభతరం చేసింది. జాతీయభద్రత మినహా ఇతరత్రా అంశాల్లో ప్రభుత్వ సంస్థల ఏకచ్ఛత్రాధిపత్యాన్ని తొలగించింది. వీటిలో 51శాతం విదేశీప్రత్యక్ష పెట్టుబడులు ఆటోమేటిక్ విధానంలోకి తెచినచంది. 18రంగాల పరిశ్రమలుమినహా ఇతరత్రా పెట్టుబడితో సంబంధంలేకుండా లైసెన్స్‌ల అవ సరం తొలగించింది. పన్నురాబడి పెంచేందుకు 45శాతానికి కార్పొరేట్‌పన్ను పెంచారు. బ్యాంకు డిపాజిట్లు ఆర్థికలావాదేవీల్లో మూలం వద్దే పన్ను విధించేలా టిడిఎస్ విధానం తెచ్చారు. గ్యాస్ సిలిండర్లు,ఎరువు పెట్రోలు కిరోసిన్ ధరలపెంపు తోపాటు పంచదారపైనా రాయితీ తొలగించారు. సబ్సిడీలను తొలగించి ద్రవ్యలోటు కుదించారు. లెక్కల్లో చూపించని సొమ్మునుప్రకటించేందుకు అవకాశాలిచ్చారుఏ. కేసులు, వడ్డీలు జరిమా నాలనుంచి మినహాయింపులిచ్చారు. దిగుమతి పన్నులను గణనీయంగా తగ్గించారు. మన్మోహన్ బడ్జెట్‌ప్రకటించిన రెండున్నరేళ్లలోద్రవ్యోల్బణం 17 నుంచి 8.5శాతానికి దిగొచ్చింది. 1991 జూన్‌లో 1.2 బిలియన్ డాలర్లున్న విదేశీ కరెన్సీ నిల్వలు 1994 నాటికి 15 బిలియన్ డాలర్లకు చేరాయి. నాలుగేళ్లలో ఎగుమతులు రెండురెట్లు పెరిగాయి. ద్రవ్యలోటు 8.4శాతంనుంచి 5.7 శాతానికి తగ్గింది. వృద్ధిరేటు 1.1శాతంనుంచి 4శాతానికి పెరిగింది. పేదరికం తగ్గుముఖం పట్టింది. పేదలు, సంపన్నులమధ్య వ్యత్యాసం కొంత కుదించారు. దేశంలో సులభతర వాణిజ్యం షురూ చేసారు. ఆధునిక భారత ఆర్థిక వ్యవస్థకు పీవీ సర్కారే ఆనాడు శక్తివంతమైన పునాదులువేసింది. బహుభాషా కోవిదుడు అయిన పీవీ 14 భాషలను అనర్గళంగా మాట్లాడతారు. సుప్రసిద్ధ వేయిపడగలు నవలను హిందీ భాషలోకి సహస్రఫణ్ పేరిట అనువదించారు.

# రైతు పక్షపాతి చరణ్ సింగ్‌కు 'భారతరత్న' పురస్కారం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:** సామాన్య రైతు కుటుంబంలో పుట్టిన చౌదరి చరణ్‌సింగ్ మహాత్ముడి అడుగుజాడల్లో స్వాతంత్ర్యోద్యమంలోకి అడుగుపెట్టి యుపి తొలి కాంగ్రెస్సేతర ముఖ్యమంత్రిగా సేవలందించిన వ్యక్తి. కర్షక పక్షపాతిగా పేరున్న చరణ్‌సింగ్‌కు కేంద్ర ప్రభుత్వం భారతరత్న పురస్కారంతో గౌరవించింది. ఐదో ప్రధానిగా బాధ్యతలు నిర్వహించినా ప్రజలకు ఆయన కర్షక ప్రతినిధిగానే గుర్తుండిపోతారు. ఆయన్ను రైతు ఛాంపియన్ అని కూడా పిలుస్తారు. ఉత్తరప్రదేశ్‌లోని సామాన్య రైతు కుటుంబంలో చౌదరి చరణ్‌సింగ్ 1903 డిసెంబరు 23న జన్మించారు. మహాత్ముడి స్ఫూర్తితో స్వాతంత్ర్య పోరాటంలోకి వచ్చారు. ఐఎన్‌సి తరపున చురుగ్గా వ్యవహరించిన ఆయన అక్కడి విధా



నాలు నచ్చక సొంతపార్టీ పెట్టారు. 1967లో భారతీయ క్రాంతిదళ్‌ను స్థాపించారు. తర్వాత కాలంలోయూపీ సీఎంగా రెండుసార్లు బాధ్యతలు నిర్వర్తించారు. 1967 ఏప్రిల్ మూడునుంచి 1968 ఫిబ్రవరి 25వరకూ తొలిసారి సంకీర్ణ ప్రభుత్వం నడిచింది. రాష్ట్రపతిపాలన అమలుకు వచ్చినతర్వాత జరిగిన ఎన్నికలతో ఇందిరా కాంగ్రెస్ మద్దతుతో 1970 ఫిబ్రవరి 18 నుంచి అదే ఏడాది అక్టోబరువరకూ రెండోసారి సీఎంగా వ్యవహరించారు. ఇందిరాకాంగ్రెస్ మద్దతు ఉపసంహరణతో ఆయన ప్రభుత్వం కూలిపోయింది. ఎమర్జెన్సీ కాలంలో ఆయన జైలుకువెళ్లారు. మొరార్జీ దేశాయ్ మంత్రివర్గంలోకేంద్ర హోం శాఖ, ఆయన హయాంలోనే 1979 జనవరి నుంచి జులైవరకూ డిప్యూటీ ప్రధానిగా ఆర్థిక మంత్రిగా పనిచేసారు. దేశ ఐదోప్రధానిగా 1979 జులై 28 నుంచి ఆగస్టు 20 మధ్య కేవలం 23రోజులు ప్రధానిగా వ్యవహరించారు. 1980 జనవరివరకూ తాత్కాలిప్రధానిగా వ్యవహరించారు. 1980లో లోక్‌దళ్‌పేరిట మరోసారి సొంతపార్టీని స్థాపించారు. అతిపెద్ద రాష్ట్రం అయిన యుపిలో వ్యవసాయం రూపురేఖలు మార్చివేసారు. 1939లోనే రైతులకోసం రుణవిముక్తి బిల్లును తెచ్చారు. అన్నదాతల ఆత్మహత్యలను తగ్గించడంలో కీలకభూమిక పోషించింది. యుపిసీఎం గోవింద్ వల్లభ్‌పంత్ మంత్రివర్గంలో రెవెన్యూ మంత్రిగా పనిచేసారు. జమీందారీ వ్యవస్థ నిర్మూలనచట్టం ల్యాండ్ హోల్డింగ్ చట్టం తీసుకొచ్చారు. భూస్వాముల చేతుల్లో మూలుగుతున్న భూమిపై పేదలకు హక్కులు కల్పించారు. 1980 జనవరి 14న ఆయన తుదిశ్వాస విడిచారు. రైతులకోసం చేసిన సేవలకుగాను రాజ్‌ఘాట్‌లో ఆయన స్మారకానికి కిసాన్‌ఘాట్ అని పేరు పెట్టారు. ఆయన జయంతిని కిసాన్ దివస్‌గా నిర్వహిస్తున్నారు.

## ఇండియా కూటమికి మరో షాక్..

# జయంత్ చౌదరి ఔట్



**లక్నో, ఫిబ్రవరి 9:** ప్రతి పక్ష ఇండియా కూటమికి మరో ఎదురుదెబ్బ తగిలింది. ఆర్‌ఎల్డీ జయంత్ చౌదరి ఇండియా కూటమి నుంచి బయట కొచ్చారు. లోక్ సభ ఎన్నికల కోసం బిజెపితో పొత్తు పెట్టుకోనున్నారు. భాగ్పత్, బిజ్నోర్ స్థానాల నుంచి పోటీ చేస్తుంది. అలాగే రాజ్య సభ సీటు ఇస్తామని బిజెపి హామీ ఇవ్వడంతో బిజెపితో పొత్తు కుదుర్చుకున్నారు. మరో రెండు, మూడురోజుల్లో పొత్తుపై అధికారిక ప్రకటన వెలువడనుంది. ఉత్తరప్రదేశ్‌లోని పశ్చిమ ప్రాంతంలో ఆర్‌ఎల్డీ ప్రభావం అధికంగా ఉంది. జాట్ కమ్యూనిటీ ఓటు బ్యాంకుపై కన్నేసింది. ఆర్‌ఎల్డీతో లాభం పొందాలని చూస్తోంది బిజెపి. 2019 లోక్‌సభ ఎన్నికల్లో ఉత్తరప్రదేశ్‌లో బిజెపి 16 స్థానాలు కోల్పోయింది. అందులో ఏడు పశ్చిమ యుపిలోనివే. మొరాదాబాద్ డివిజన్ లోనూ 6 స్థానాల్లో పరాజయం పాలైంది. ఇండియా కూటమిలో సీట్ల సర్దుబాటులో విభేదాలు తలెత్తడంతో ఆర్‌ఎల్డీ ఎన్డీయేతో పొత్తుకు సిద్ధమైంది. కాంగ్రెస్, సమాజ్ వాదీ పార్టీల మధ్య సీట్ల పంపకాల చర్చల్లో కూడా ఎలాంటి పురోగతి లేదు. కాగా ఇప్పటికే అఖిలేష్ యాదవ్ నేతృత్వంలోని ఎస్పీ ఉత్తరప్రదేశ్‌లోని 16 స్థానాల్లో తన అభ్యర్థులను ప్రకటించడంతో కాంగ్రెస్‌కు ఎదురుదెబ్బ తగిలింది. ఆర్‌ఎల్డీకి ఏడు సీట్లు కేటాయిస్తామన్నారు అఖిలేష్ యాదవ్. కానీ దానిపై ఇంకా స్పష్టత రాఏదు. 2019 లోక్‌సభ ఎన్నికల నుంచి ఉత్తరప్రదేశ్‌లో ఆర్‌ఎల్డీ, సమాజ్‌వాదీ పార్టీలు మిత్రపక్షంగా ఉన్నాయి. 2019 ఎన్నికల్లో ఆర్‌ఎల్‌డి పోటీ చేసిన మూడు స్థానాల్లోనూ ఓడిపోగా, సమాజ్‌వాదీ పార్టీ ఐదు స్థానాలు గెలుచుకుంది. కాగా 2022 ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో అఖిలేష్ యాదవ్ పార్టీ పోటీ చేసిన 347 సీట్లలో 111 సీట్లు గెలుచుకోగా, ఆర్‌ఎల్డీ 33 నియోజకవర్గాల్లో పోటీ చేయగా, తొమ్మిది గెలుచుకుంది.

# ఫేస్‌బుక్ లైవ్‌లో కాల్పులు.. శివసేన నేత మృతి



**ముంబై, ఫిబ్రవరి 9:** శివసేన (ఉద్ధవ్ ఠాక్రే వర్గం) నేత ఫేస్‌బుక్ లైవ్‌లో మాట్లాడుతుండగా దారుణ హత్యకు గురయ్యారు. అనంతరం నిందితుడు తనను తాను కాల్చుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన ముంబైలో చోటు చేసుకుంది. స్థానికంగా ఉంటున్న సామాజిక కార్యకర్త మౌరిస్ నోరాన్హా ఈ ఘాతుకానికి పాల్పడ్డాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాల్పులకు సంబంధించిన విడియో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతోంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శివసేన వర్గానికి చెందిన అభిషేక్ ఘోసాల్కర్ గతంలో కార్పొరేటర్‌గా పనిచేశారు. అతడి తండ్రి వినోద్ పార్టీలో సీనియర్ నేతగా ఉన్నారు. స్థానిక ఉద్యమకారుడైన నోరాన్హా, అభిషేక్‌ల మధ్య కొంతకాలంగా వ్యక్తిగతవైరం ఉంది. ఈ క్రమంలో ముంబైలోని బొరివిల్లీ ప్రాంతంలోని ఐసి కాలనీ అభివృద్ధి పనుల కోసం మాట్లాడుకోవడానికి నోరాన్హా తన కార్యాలయానికి అభిషేక్‌ను ఆహ్వానించాడు. అక్కడికి వెళ్లిన అభిషేక్ ఫేస్‌బుక్ లైవ్‌లో మాట్లాడుతుండగా, నిందితుడు తుపాకీతో కాల్పులు జరిపాడు. పొట్టలో, భుజంలోకి తూటాలు దూసుకెళ్లడంతో బాధితుడు కుప్పకూలాడు. గమనించిన స్థానికులు అభిషేక్‌ను ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందాడు. అనంతరం నోరాన్హా తనని తాను కాల్చుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కాల్పులఘటన అంతా ఫేస్‌బుక్ లైవ్‌లో రికార్డుఅయింది. ఈ ఘటనపై సిఎం ఏక్‌నాథ్‌శిండే విచారణకుఆదేశించగా, ప్రతిపక్షాలు తీవ్రంగా స్పందించాయి. డిప్యూటీ సిఎం దేవేంద్ర ఫడ్నవీస్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని ఎంపి సంజయ్‌రౌత్ డిమాండ్ చేశారు. మహారాష్ట్రలో శాంతిభద్రతలు కరవయ్యాయని మాజీ మంత్రి ఆదిత్య ఠాక్రే విమర్శించారు. ఇటువంటి ఘటనే ఇటీవల మహారాష్ట్రలో చోటుచేసుకుంది. శివసేన నేతపై పోలీసుకార్యాలయంలోనే బిజెపిఎమ్మెల్యే కాల్పు లకు దిగిన సంగతి చర్చనీయాంశమైన విషయం విదితమే.

# హల్ద్వానీ హింసలో ఐదుగురు మృతి..250 మందికిపైగా గాయాలు



**డెహ్రాడూన్, ఫిబ్రవరి 9:** ఉత్తరాఖండ్‌లోని హల్ద్వానీలో మదర్సా కూల్చివేత ఉద్రిక్తంగా మారింది. ఈ హింసలో అయిదుగురు మృతిచెందారు. మరో 250 మందికిపైగా గాయపడ్డారు. కోర్టు ఆదేశాల మేరకు ప్రభుత్వ స్థలంలో అక్రమంగా నిర్మించిన మదర్సాను కూల్చివేసేందుకు అధికారులు యత్నించారు. మదర్సాను కూల్చివేసేందుకు అధికారులు, పోలీసులు యత్నించినప్పుడు మూక దాడి జరిగింది. దీంతో భారీగా హింస చెలరేగింది. ఘర్షణలో 50 మందికిపైగా పోలీసులు, మున్సిపల్ అధికారులు సహా సిబ్బంది గాయపడ్డారు. జర్నలిస్టులకు కూడా గాయాలయ్యాయి. రాళ్లు రువ్విన వారిపైకి పోలీసులు టియర్ గ్యాస్ ప్రయోగించారు. పోలీస్ స్టేషన్ బయట వాహనాలకు నిప్పంటించడంతో పరిస్థితులు తీవ్ర ఉద్రిక్తంగా మారాయి. ఈ ఘటనపై ఉత్తరాఖండ్ సిఎం పుష్కర్ సింగ్ ధామి స్పందించారు. కోర్టు ఆదేశాలతోనే కూల్చివేతకు అధికారులు వెళ్లారని తెలిపారు. యాంటీ సోషల్ ఎలిమెంట్స్, మాత్రమే పోలీసులతో ఘర్షణ పడ్డారని, హింసకు అదే కారణమని స్పష్టం చేశారు. శాంతిభద్రతను కాపాడేందుకు అదనంగా పోలీసులు, కేంద్రబలగాలను మోహరిస్తున్నామని, ప్రజలు శాంతిని పాటించాలని కోరారు. మదర్సా, నమాజ్ సైట్‌లను ప్రభుత్వ స్థలంలో అక్రమంగా నిర్మించారని పేర్కొన్నారు. మున్సిపల్ కమిషనర్ పంకజ్ ఉపాధ్యాయ్ గతంలో మదర్సా సమీపంలోని మూడు ఎకరాల భూమిని స్వాధీనం చేసుకున్నామని వివరించారు. సీనియర్ అధికారులతో సిఎం పుష్కర్ సింగ్ ధామి సమీక్ష నిర్వహించారు. హింసను నియంత్రించేందుకు కనిపిస్తే కాల్చివేత, కర్ఫ్యూ, ఉత్తర్వులను జారీచేశారు జిల్లా మెజిస్ట్రేట్. కర్ఫ్యూ విధించడంతో నగరంలోని దుకాణాలు, పాఠశాలలు మూసివేశారు. ఇంటర్నెట్ సేవలు కూడా నిలిచిపోయాయి. మరోవైపు గాయపడిన వారికి సోబన్ సింగ్ జీనా హాస్పిటల్ లో ట్రీట్‌మెంట్ అందిస్తున్నారు. చాలా మందికి తల, ముఖానికే గాయాలైనట్లు తెలిపారు డాక్టర్లు. మదర్సా కూల్చివేతను నిలిపివేయాలని కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై ఉత్తరాఖండ్ హైకోర్టు విచారణ చేపట్టింది. కానీ కోర్టు స్టే విధించడానికి నిరాకరించడంతో కూల్చివేత కొనసాగింది. ఈ కేసుపై ఈ నెల 14న మరోసారి హైకోర్టులో విచారణ జరగనుంది.

# 'చిట్టి డ్రాగన్‌ను ఆహ్వానించండి'..

## పిల్లల్ని కనాలంటూ జంటలకు సింగపూర్ ప్రధాని సందేశం

**సింగపూర్, ఫిబ్రవరి 9:** పిల్లల్ని కనేలా యువ జంటలను ప్రోత్సహిస్తూ సింగపూర్ ప్రధాన మంత్రి లీ సీన్ లూంగ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. చైనా నూతన సంవత్సరం సందర్భంగా సందేశం ఇచ్చారు. ఫిబ్రవరి 10న చైనా కొత్త సంవత్సరంలోకి అడుగుపెట్టనుంది. రాశుల ప్రకారం ఇది వారికి డ్రాగన్ ఇయర్. ప్రతి 12 సంవత్సరాలకు ఒకసారి వస్తుంది. చైనా మూలాలు ఉన్న కుటుంబాలు డ్రాగన్ నామ సంవత్సరంలో జన్మించిన పిల్లలను అదృష్టంగా భావిస్తుంటారు. దీనిని లీ సీన్ లూంగ్ తన సందేశంలో ప్రస్తావించారు. 'యువ జంటలు మీ కుటుంబంలోకి చిట్టి డ్రాగన్‌ను ఆహ్వానించడానికి ఇది మంచి సమయం. మీకు ప్రభుత్వం అండగా



ఉంటుంది. కుటుంబ వ్యవస్థ, తల్లిదండ్రుల ఆకాంక్షలకు తగ్గట్టుగా మా మద్దతును కొనసాగిస్తాం. అంతిమంగా సంతానం విషయంలో తమకున్న పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని జంటలు నిర్ణయం తీసుకుంటాయి. మాతృత్వంలో అంతులేని ఆనందాన్ని పొందుతారని నేను నమ్ముతున్నాను' అని లీ తన అభిప్రాయం వ్యక్తం చేశారు. 'కుటుంబ వ్యవస్థ మన సమాజ నిర్మాణంలో అత్యంత కీలకమైనది. కుటుంబాలు ఎలాంటి పరిస్థితుల్లో అయినా మనకు మద్దతు ఉంటాయి. వీటి ద్వారానే మన ఆకాంక్షలు, విలువలు ఒక తరం నుంచి మరొక తరానికి అందుతాయి. ఈ మొత్తంలో ముఖ్యమైన అంశం సంతానాన్ని కలిగి ఉండడం. పిల్లల్ని ఈ ప్రపంచంలోకి తీసుకురావడం, వారి ఎదుగుదలను చూడడం కంటే మించిన ఆనందం తల్లిదండ్రులకు ఇంకేమీ ఉండదు. నా మాదిరిగా తాతలు ఆ సంతోషంలో భాగమవుతారు. పిల్లల్ని పెంచడంలో మేం తల్లిదండ్రులకు సహకారం అందిస్తుంటాం' అని లీ తన అనుభవాలను వెల్లడించారు.



# ఇండో-పసిఫిక్‌లో మాల్దీవులు కీలక భాగస్వామి: అమెరికా

**వాషింగ్టన్, ఫిబ్రవరి 9:** ఇండో-పసిఫిక్ ప్రాంతంలో మాల్దీవులు తమకు కీలక దేశమని అమెరికా పేర్కొంది. ఈ విషయాన్ని అమెరికా విదేశాంగ శాఖ పిటిఐకి వెల్లడించింది. 'మాల్దీవులతో సహకారాన్ని బలోపేతం చేసుకోవడానికి అమెరికా కట్టుబడి ఉంది. స్వేచ్ఛాయుత, సురక్షితమైన ఇండో-పసిఫిక్‌లో ఆ దేశం కీలక భాగస్వామి' అని పేర్కొంది. గత నెల 29-31 తేదీల మధ్య అమెరికా విదేశాంగ శాఖ సహాయ మంత్రి డొనాల్డ్ లూ మాల్దీవుల్లో పర్యటించారు. ఈ పర్యటన వివరాలను కోరగా అమెరికా విదేశాంగ శాఖ నుంచి ఈ మేరకు సమాధానం వచ్చింది. తన పర్యటనలో భాగంగా లూ మాల్దీవుల అధ్యక్షుడు ముయిజ్జుతో భేటీ అయ్యారు. రక్షణ సహకారం, ఆర్థిక వృద్ధి, ప్రజాస్వామ్య పాలన వంటి అంశాలు చర్చకు వచ్చాయి. ఈ విషయాలను అమెరికా విదేశాంగ శాఖ ప్రతినిధి వివరిస్తూ, 'మాల్దీవుల్లో అమెరికా దౌత్య కార్యాలయం ఏర్పాటుపై వారు చర్చించుకున్నారు. అది ఇరు దేశాల భాగస్వామ్యాన్ని, ప్రజల మధ్య సంబంధాలను బలోపేతం చేస్తుందని వారు అభిప్రాయపడ్డారు' అని పేర్కొన్నారు. ఆ తర్వాత లూ అక్కడి పౌరసమాజ ప్రతినిధులు, ఉన్నత విద్యాశాఖ అధికారులతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ప్రజాస్వామ్యపాలన, పారదర్శకతపై చర్చలు జరిపారు. భారత్-మాల్దీవుల మధ్య దౌత్యఘర్షణ చోటు చేసుకున్న సమయంలో అమెరికా నుంచి ఈ స్పందన రావడం గమనార్హం. తాజాగా భారత్ మాల్దీవుల్లోని సైనిక సిబ్బందిని వెనక్కి పిలిపించి, ఆ స్థానంలో సాంకేతిక సిబ్బందిని భర్తీ చేయాలని నిర్ణయించింది. మరోవైపు భారత్‌తో వివాదం కారణంగా ముయిజ్జుపై ప్రవేశపెట్టిన అభిశంసన తీర్మానాన్ని అక్కడి సుప్రీంకోర్టు నిలిపివేసింది.

# ఎన్ని సమన్లు పంపితే అన్ని పాఠశాలలు ఓపెన్ చేస్తా:కేజ్రీవాల్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:** ఢిల్లీలోని విద్యార్థులందరికీ నాణ్యమైన విద్యను అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ తేల్చి చెప్పారు. దర్యాప్తు సంస్థలు తనకు ఎన్ని సమన్లు పంపాయో ఢిల్లీ నగరంలో అన్ని పాఠశాలలను తెరుస్తానని కేజ్రీవాల్ స్పష్టం చేశారు. ఢిల్లీలోని మయూర్ విహార్ ఫేజ్3లో ప్రభుత్వ పాఠశాలకు శంకుస్థాపన చేసిన సందర్భంగా కేజ్రీవాల్ ప్రసంగించారు. బిజెపి దేశానికి అతిపెద్ద ఉగ్రవాదిగా మారిందన్నారు. కేంద్రం పరిధిలోని అన్ని దర్యాప్తు సంస్థలన్నింటినీ తనపైకి బిజెపి ప్రభుత్వం ఉసిగొల్పుతుందన్నారు. పేద పిల్లలకు నాణ్యమైన విద్యను అందించాలన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కలలను సాకారం చేస్తున్నామని తెలిపారు.



విద్యార్థులం దరికీ నాణ్యమైన విద్యను అందించి, పేదరికాన్ని రూపుమాపుతామన్నారు. ఢిల్లీలో ఆప్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి చాలా అద్భుతమైన పాఠశా లలను ప్రారంభించాము. ఇటీవల అనేక కొత్త పాఠశాలలు ప్రారంభించామని గుర్తు చేశారు. వీటిలో 1.5 లక్షల మంది పిల్లలకు చదువుకునే అవకాశం కలుగుతుందన్నారు.

# ఐఎఫ్‌ఎస్ అధికారి ఇంట్లో కోట్ల కొద్దీ నోట్లు

**డబ్బు లెక్కించే మెషిన్లు చూసి షాకైన అధికారులు!**

**డెహ్రాడూన్, ఫిబ్రవరి 9:** ఇడి సోదాల్లో అవినీతి అధికారి భాగోతం బట్టబయలైంది. అవినీతికి పాల్పడి అడ్డగోలుగా సంపాదించిన అతడి ఆస్తుల చిట్టా చూసి ఇడి అధికారులే నివ్వెరపోయారు. కోట్లకొద్దీ కరెన్సీ కట్టలు, కోట్లాది విలువచేసే నగలు, విలువైన పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. ఉత్తరాఖండ్‌కు చెందిన ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ అధికారి సుశాంత్ పట్నాయక్ నివాసంలో పక్కా సమాచారంతో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ సమయంలో రూ.4.5 కోట్ల నగదు, మరో రూ.34 కోట్ల విలువైన నగలు, పత్రాలు బయటపడ్డాయి. హరిద్వార్‌కు చెందిన ఐఎఫ్‌ఎస్ అధికారి సుశాంత్ పట్నాయక్ అటవీ భూముల కుంభకోణంలో నిందితుడిగా ఉన్నారు. మనీల్యాండరింగ్‌కు పాల్పడ్డాడన్న ఆరోపణలపై కెనాల్ రోడ్‌లోని ఆయన నివాసంలో తనిఖీలు చేపట్టింది. ఆయన ఇంట్లో ఏకంగా డబ్బు లెక్కించే మెషిన్లు చూసి ఇడి అధికారులు విస్తుపోయారు. ఎన్వలప్ కవర్లలో కొంత నగదు పెట్టి, వాటిపై కొందరు ఐఎఫ్‌ఎస్, రేంజర్



స్థాయి అధికారుల పేర్లు రాసి ఉండటం ఇడి గుర్తించింది. త్వరలోనే వారిని కూడా విచారి స్తామని తెలిపింది. కాంగ్రెస్‌నేత, మాజీ మంత్రి హరక్‌సింగ్ నివాసంతో పాటు ఢిల్లీ, ఉత్త రాఖండ్ సహా దేశవ్యాప్తంగా 16 చోట్ల ఏకకాలంలో దాడులు చేపట్టినట్లు ఇడి వెల్లడించింది. సుశాంత్ పట్నా యక్ నివాసంలో భారీగా నగదు పట్టుబడిన విషయంతెలియగానే ఆయనపై ఉన్నతాధికారులు చర్యలు చేపట్టారు.

## తాగునీరు ప్రాజెక్ట్ సంరక్షణకు ఆర్‌డబ్ల్యుఎస్ చర్యలు

గొలుగొండ, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త



మండలంలో లింగంపేట వద్ద బుదేరు నదిలో నిర్మించిన భారీ మంచినీటి ప్రాజెక్టును సంరక్షించే పనిలో ఆర్డబ్ల్యుఎస్ అధికారులు. 16 పంచాయతీలకు తాగునీరు అందించే ఉద్దేశంతో లింగంపేట వద్ద బుదేరు గడ్డలో భారీ మంచినీటి పథకం నిర్మించారు. ప్రాజెక్టు చుట్టూ ఇసుక నిల్వలు పెరిగి వేసవిలో కూడా నీటి ఎద్దడి రాకుండా నదిలో చిన్నపాటి కట్టు కూడా నిర్మాణం చేశారు. ప్రాజెక్టు చుట్టూ ఉన్న ఇసుక మెట్టన్ని త్రవ్వకుండా ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండానే ఇసుక ర్యాంపులు ఏర్పాటు చేశారనే ఉద్దేశంతో ప్రాజెక్టుకి వెళ్లే మార్గంలో కందకాన్ని ఆర్డబ్ల్యుఎస్ అధికారులు తవ్వించారు. ఈ ర్యాంపుల నుండి ఇసుకను తరలించకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. ఇలా ప్రాజెక్టు చుట్టూ ఉన్న ఇసుకను అక్రమంగా తరలించడంతో ప్రాజెక్టు చుట్టూ పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి నీటి ప్రవాహం ప్రాజెక్టు వద్ద నిలవకపోవడంతో రానున్న నీటి ఎద్దడి నేర్పడుతుందని ముందస్తు చర్యలు చేపట్టారు. దీంతో ఆర్డబ్ల్యుఎస్ అధికారులు ప్రాజెక్టును సంరక్షించే పనిలో పడ్డారు. దానిలో భాగంగా ఆరోజు ప్రాజెక్టు ఉన్న ప్రాంతంలోకి ఇసుక తవ్వకాలు జరగకుండా జేసీబీ సహాయంతో కందకాలు తవ్వించారు.

## అన్ని పాఠశాలలో నులిపురుగుల నిర్మూలన దినోత్సవం

గొలుగొండ, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త



జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం మండలంలో ఉన్న అన్ని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఉన్న పాఠశాలల్లో నిర్వహించారు. ఏఎల్ పురంలో సర్పంచ్ లోచల సుజాత ఆధ్వర్యంలో ఎంపీపీ గజ్జలపు మణికుమారి పాల్గొని డా.ప్రవీణ్ ద్వారా నులిపురుగుల మాత్రల విద్యార్థులకు పంపిణీ చేశారు. గొలుగొండ వైద్యాధికారి డాక్టర్ శ్యామ్ కుమార్ స్థానిక పాఠశాలలో విద్యార్థులకు వార్మింగ్ పంపిణీ చేశారు. చీడిగుమ్మలలో డాక్టర్లు ధనుంజయ్, మధుసూదన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు అందించారు. వైస్ ఎంపీపీ జక్కు నాగమణి డాక్టర్ శ్యాంకుమార్‌తో కలిసి విద్యార్థులకు మాత్రలను మింగించారు. అనంతరం వీరు మాట్లాడితే పిల్లలు తప్పనిసరిగా మాత్రలను వేసుకోవాలని కడుపులో పెరిగే నులుపురుగులను నివారించుకోవాలన్నారు. ప్రభుత్వం ద్వారా ఉచితంగా అందించే ఈ మాత్రను తప్పనిసరిగా పిల్లలకు అందేలా చూడాలన్నారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్లు, హెల్త్ అసిస్టెంట్లు, ఎఎన్ఎంలు, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, పాఠశాల ఉపాధ్యాయులు సహాయ సిబ్బంది పాల్గొన్నారు.

## జీవీఎంసీ 73వ వార్డులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

గాజువాక, ఫిబ్రవరి 9,ప్రభాతవార్త



జీవీఎంసీ 73వ వార్డులో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గాజువాక నియోజకవర్గ శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ కైలాస్‌నగర్‌లో కొత్తరోడ్లు కల్వర్టు మరమ్మతులకు 15 లక్షలు, సింహగిరి కాలనీలో జంగాల వీధి కొత్త రోడ్డ పనులకు 19 లక్షల 30 వేలు, సింహగిరి కాలనీ మదర్ తెరిసా ఆర్చ్ వద్ద గల రోడ్డుకు కల్వర్టుకు రూ.19 లక్షలతో నిర్మించే పనులకు శంకుస్థాపన చేపట్టడం జరిగిందని తెలిపారు. అభివృద్ధి సంక్షేమం వైకాపాతోనే అని అన్నారు. 73వ వార్డు కార్పొరేటర్ భూపతిరాజు సుజాత, వార్డు నాయకులు, మహిళా కార్యకర్తలు, కన్వీనర్లు వాలంటీర్లు, ఆర్పీలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## పురుగుల నివారణ కార్యక్రమం విజయవంతం

పాడేరు,ఫిబ్రవరి9,ప్రభాతవార్త



జాతీయ నులిపురుగుల దినోత్సవంలో భాగంగా తలసింగ్ ప్రభుత్వ బాలుర పాఠశాలలో 540 మంది విద్యార్థులకు నులిపురుగుల నివారణకు గాను ఆల్బెండజోల్ మాత్రలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ సిహెచ్.సాధన, పాఠశాల హెచ్ఎంతో జాన్ విద్యార్థులకు చప్పరించి తినాలని సూచించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ నులిపురుగులను ప్రతి ఆరు నెలలకు ఒకసారి వేసుకోవడం వల్ల పొట్టలో ఏర్పడే నులిపురుగులను మనం నివారించవచ్చని, రక్తహీన హీనత బాధ నుండి పడకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చునని, నులిపురుగులు పొట్టలు చేరకుండా ఉండాలంటే భోజనం చేసే ముందు చేతులను శుభ్రంగా కడుక్కోవాలని, వేళ్ల గోళ్లను ఎక్కువగా పెంచుకోకూడదని వారానికోసారి గోళ్లను తొలగించుకోవాలని, పరిశుభ్రమైన ఆహారం తినాలని, నులి పురుగులు పొట్టలో ఏర్పడడం వల్ల రక్తహీనత ఏర్పడటమే కాకుండా మనకు వ్యాధులు సంక్రమించినప్పుడు ఆ వ్యాధి తీవ్రతను తట్టుకోలేక ప్రాణాపాయం కలిగే అవకాశం ఎక్కువగా ఉందని, నులిపురుగులు పొట్టలో ఉండడం మూలంగా మంద బుద్ధి ఏర్పడుతుందని, పొట్ట పెరిగిపోతుందని, ముఖం తెల్లగా పాలిపోతుందని, ఇవన్నీటిని మనం నివారించుకోవాలంటే ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఆల్బెండజోల్ మాత్రలు ప్రతి ఒక్కరు క్రమం తప్పకుండా తీసుకోవాలని చెప్పారు. మన కుటుంబంలోని ఇతర సభ్యులకు కూడా తీసుకునే లాగా చెప్పాలని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు హెల్త్ అసిస్టెంట్ శెట్టి నాగరాజు, ఆశ వర్కర్ ఈశ్వరమ్మ పాల్గొన్నారు.


## మైనర్ బాలికపై అత్యాచారం.. పరారీలో నిందితుడు

పాడేరు,ఫిబ్రవరి 9,ప్రభాతవార్త

అల్లూరి జిల్లా పెదబయలు మండలం అడుగుల పుట్టు పంచాయతీ లాకేపుట్టు గ్రామానికి చెందిన ఏడేళ్ల బాలికపై 22 ఏళ్ల యువకుడు మాయమాటలు చెప్పి అభం శుభం తెలియని పసి పాపను అత్యాచారం చేసినట్లు స్థానిక ఎస్ఐ పులిమనోజ్ కుమార్ శుక్రవారం విలేకరులకు తెలిపారు. ఎస్ఐ అందించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. పెదబయలు మండలం అడుగుల పుట్టు పంచాయతీ లాకేపుట్టు గ్రామానికి చెందిన ఏడేళ్ల బాలికపై 22 ఏళ్ల యువకుడు అదే గ్రామానికి 7వ.తరగతి గల పాప బడికి వెళ్ళి చున్న క్రమంలో మాయ మాటలు చెప్పి పాప అక్క చదువుతున్న తురకల వలస స్కూల్లో వెళ్లి మీ అక్కను చూసి వద్దాం అని చెప్పి గ్రామంలో గల అటవీ ప్రాంతంలో తీసుకెళ్లి ఏడేళ్ల బాలికను అత్యాచారం చేశాడని సాయంత్రం కావస్తున్నా పాప కనిపించకపోవడంతో తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు గాలింపు చర్యలు చేపట్టారు. గ్రామ పరిసర ప్రాంతంలో వెతుకుచుండగా లాకేపుట్టు అటవీ ప్రాంతంలో గాలిస్తుండగా అత్యాచారానికి పాల్పడిన యువకుడు పాపను వదలి చూసి చూడటంతో వెళ్లిపోయాడని కుటుంబసభ్యులు ఆరోపించారు. ఈ సంఘటనపై విషయమై ఫిర్యాదు అందగా పిఓసిఎస్ఓ కేసు నమోదు చేసి దర్యాప్తు పోలీసులు చేపట్టారు. నిందితుడు పరారీలో ఉండటంతో గాలింపు చర్యలు చేపడుతున్నట్లు ఎస్ఐ మనోజ్ కుమార్ స్థానిక విలేకరులకు తెలిపారు.

## గిరిజనులకు లబ్ధి చేకూర్చిన ఈ శ్రమ్ కార్డ్


పాడేరు,ఫిబ్రవరి9,ప్రభాతవార్త



భారత ప్రభుత్వం కార్మిక శాఖ పేద బడుగు వర్గాలకు మేలు చేసే విధంగా రూపొందించిన ఈ శ్రమ్ కార్డ్ ఎంతమంది కార్మికులకో ఉపయోగపడుతుంది. ఈ సందర్భంగా సహాయ కార్మిక అధికారి సూర్యనారాయణ మాట్లాడుతూ ఈ పథకం అల్లూరి సీతారామరాజు జిల్లాలో హుకుంపేట మండలం బొందుబమామిడి, బిలియు పుట్ గ్రామానికి చెందిన వారికి ఈ శ్రమ్ కార్డు ద్వారా రెండు లక్షల రూపాయలు బీమా పొం దారని తెలిపారు. మత్స గెడ్డలో బట్టలు ఉతికి తుండగా గెడ్డలో పడిన మృతి చెందిన తమర్ల భవాని, మట్టి పెళ్లలు పడి మరణించిన గుల్లూరు దేవదాసు కుటుంబసభ్యులకు ఒక్కరికి రెండు లక్షల రూపాయిల బీమా బ్యాంక్ అకౌంట్‌లోకి జమ చేయడం జరిగిందని తెలిపారు. ఈ శ్రమ కార్డ్ పొంది ఎవరైనా ప్రమాదానికి గురి అయినట్లు అయితే ముందుగా సహాయక కార్మిక అధికారికి సమాచారం ఇవ్వాలని తెలిపారు. మిగిలిన కార్మికులు అందరూ ఈ శ్రమ్ కార్డులు తప్పనిసరిగా సంబంధిత సచివాలయంలో చేయించుకోవాలని తెలిపారు. స్థానిక కార్మికులు పాడేరు కార్యాలయంలో లేబర్ ఆఫీస్ సూర్యనారాయణను కలిసి ఈ కార్డు ద్వారా తమ కుటుంబాలకు ఎంతో మేలు జరిగిందని తెలిపారు.

## డ్రైవర్ల రహదారి భద్రతపై అవగాహన

యలమంచిలి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త



యలమంచిలి మండలం ములకలాపల్లి మై హోమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ కర్మాగారం నందు 35వ జాతీయ రహదారి భద్రత వారోత్సవాల్లో భాగంగా కంపెనీ నందు పనిచేయుచున్న డ్రైవర్లు ప్రైవేట్ వాహనాల డ్రైవర్ల రహదారి భద్రత గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఫ్యాక్టరీ దగ్గరలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు వ్యాసరచన డ్రాయింగ్ పోటీలు నిర్వహించి వారికి శుక్రవారం బహుమతులు ఫ్యాక్టరీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ వర్క్స్ విహెచ్ చౌదరి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫ్యాక్టరీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ చౌదరి మాట్లాడుతూ రోజురోజుకు రోడ్డు ప్రమాదాలు ఎక్కువ అవుతున్నందున వాటిని నివారించే బాధ్యత మన అందరి మీద ఉందని అందువలన ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా రహదారి నియమాలను ఉల్లంఘించకుండా వాటిని పాటిస్తూ ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ దోహద పడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిఎం ఆపరేషన్ బి.రామస్వామి సీనియర్ డిజిఎం ఎల్ శ్రీనివాసరావు డిప్యూటీ మేనేజర్ సతీష్ రెడ్డి గ్రామ జిల్లా పరిషత్ పాఠశాలలోని విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆంధ్ర మత్స్యకార జేపీసీ జిల్లా ఉపాధ్యక్షులుగా చోడిపల్లి వెంకటేష్

నక్కపల్లి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త



పాయకరావుపేట మండలం గజపతినగరం గ్రామానికి చెందిన చోడిపిల్లి వెంకటేష్ (వివేకానంద ఎడ్యుకేషన్ సొసైటీ డైరెక్టర్) ఆంధ్ర మత్స్యకార జేఏసీ అనకాపల్లి జిల్లా ఉపాధ్యాక్షులుగా నియమించబడ్డారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిక్కి కోదండరావు ఆదేశాల మేరకు అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకాయల శ్రీనివాస్, చోడిపల్లి వెంకటేష్‌కి నియామకపత్రాన్ని అందజేశారు. మత్స్యకారులకు అన్ని రంగాల్లో ప్రాదాన్యత ఇవ్వాలని, రానున్న ఎన్నికల్లో మత్స్యకారులకు అధిక సీట్లు కేటాయించాలని మత్స్యకారులకు రాజకీయ గుర్తింపు ఇవ్వాలని పిక్కి కోదండరావు డిమాండ్ చేశారు. అనకాపల్లి జిల్లాలో మత్స్యకారుల సమస్యలపై పోరాటం చేస్తానని చోడి పల్లి వెంకటేష్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో చోడీపల్లి అన్నవరం, గోసల రమణ, మని శేఖర్, సాయి శరన్, సుభాష్ మత్స్యకార నాయకులు పాల్గొన్నారు.

## కొయ్య ప్రసాద్ రెడ్డికి సత్కారం...

నక్కపల్లి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీలో చేరి మొట్టమొదటిసారిగా పాయకరావుపేట నియోజకవర్గం వచ్చిన రాష్ట్ర ఐటీ పరిశ్రమల విభాగపు మాజీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొయ్య ప్రసాద్ రెడ్డిని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మేడేటి శంకర్ నాయకత్వంలో సత్కరించారు. శుక్రవారం నక్కపల్లి ఆయన ను కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిశారు. ఈ సంతోషంగా ఉందంటూ సత్కరించి కాంగ్రెస్ పార్టీలో మీతో పాటు కష్టపడి పని చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు గుమ్మెల్ల గోవిందు, మండల పార్టీ అధ్యక్షులు ప్రగడ చక్రరావు, చిరంజీవి తిలక్, పాయకరావుపేట నియోజకవర్గం నాయకులు మారుతి చక్రవర్తి తదితరులు ఉన్నారు.

## గ్రామీణ ప్రజల ఆరోగ్యంగా ఉండాలి -ఇదే జగనన్న లక్ష్యం : వీసం

నక్కపల్లి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త



గ్రామీణ ప్రజలు ఆరోగ్యవంతులుగా ఉండాలని ఉద్దేశంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని పెట్టి వారి ఆరోగ్య పరిస్థితులు తెలుసుకుంటున్నారని ఇది దేశంలో ఏ ఒక్కరు చేయలేని ప్రయోగమని రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ అన్నారు. మండలంలోని రాజయ్యపేట గ్రామంలో శుక్రవారం సచివాలయ కార్యదర్శి పివిపి రాజశేఖర్ ఆధ్వర్యంలో గుడిచర్ల పిహెచ్ వైద్యులు ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష కార్యక్రమంలో రామకృష్ణతో పాటు జెడ్పిటిసి గోసలకాసులమ్మ ఈవోపీఆర్డి బి.సత్యనారాయణతో పాటు వీఆర్వో మూర్తి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

## టిడిపి కార్యకర్తలకు సత్కారం..

నక్కపల్లి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త



ఉపమాక పంచాయితీ పరిధిలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా నూటికి నూరుశాతం పూర్తి చేసిన కార్యకర్తలను రాష్ట్ర టిడిపి మహిళా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ టిడిపి నాయకులు కొప్పిశెట్టి బుజ్జి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఇటువంటి కార్యకర్తలు కష్టపడి బట్టే 2024లో చంద్రబాబును ముఖ్యమంత్రిగా చూస్తామని నమ్మకం ఉందన్నారు. కొప్పిశెట్టి జగదీష్, యలమంచిలి బుజ్జి, తోలేటి శ్రీను, వాసు తదితరులు ఉన్నారు.

## ఆరోజు హెూదాపై సంజీవిని అన్నావ్...

### ఈనాడు నిన్ను రక్షించుకోవడానికి మర్చిపోయావ్... నీ చీకటి నాటకాలు నీ వెనుక ఉన్నవారు.. ప్రజలు గ్రహించారు.. షర్మిలమ్మని మరో మాటంటే క్షమించేది లేదు: కాంగ్రెస్ నేత కొయ్య


నక్కపల్లి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త



రాష్ట్ర విభజన సందర్భంలో రాష్ట్రానికి ప్రత్యేక హెూదా విషయమై రాష్ట్రానికి సంజీవిని లాంటిదని మాట్లాడిన ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈనాడు నోరు విప్పడం లేదని బిజెపికి ఏ మేరకు తొత్తుగా మారారు అనేది అర్థమవుతుందని ఇది చాలు ఈ రాష్ట్ర ప్రజలు, మేధావులు గ్రహించడానికి రాష్ట్ర ఐటీ విభాగపు మాజీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొయ్య ప్రసాద్ రెడ్డి అన్నారు. శుక్రవారం నక్కపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రత్యేక హెూదా సంజీవని చెప్పిన వ్యక్తి నేడు నోరు విప్పడం లేదని ఈయనే కాదు ఈ ప్రత్యేకతపై చంద్రబాబు, పవన్, జగన్మోహన్ రెడ్డి దారిలో నడుస్తున్నారని విమర్శించారు. పిసిసి పగ్గాలు చేపట్టిన మరుక్షణం ప్రత్యేక హెూదాపై పిసిసి అధ్యక్షురాలుగా బాధ్యతలు తీసుకున్న షర్మిలమ్మ నిరసన దీక్ష చేపట్టిన మరుక్షణం వీరిలో వణుకు పుట్టిందని ఇప్పుడు మాట్లాడుతున్నారని సిగ్గుగా లేదా అని ప్రశ్నించారు. ఆనాడు చంద్రబాబుకు ఈనాడు జగన్మోహన్ రెడ్డికి పోలవరం ఒక ఏటీఎం లాగా వాడుకున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారులకు వచ్చిన వెంటనే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రాతినిధ్యం పెరిగిన మరుక్షణం ఎక్కడ ప్రత్యేక వాద పోలవరం పూర్తి చేయడం షర్మిలమ్మ బాధ్యతగా తీసుకుంటారని, ఇది మేనిఫెస్టోలో చేర్చడం జరుగుతుందని ప్రసాద్‌రెడ్డి అన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి కుంటుపడిందని అందుకు రూ.26 వేల కోట్లు అవసరమే ఉన్నదని, అది కాంగ్రెస్ పార్టీకే సాధ్యమవుతుందని అన్నారు. మహిళల గౌరవిస్తానని చెప్పిన ముఖ్యమంత్రి ఒకే కడుపున పుట్టిన చెల్లెమ్మను సంస్కారహీనులైన కొంతమంది వ్యక్తిత్వంపై మాట్లాడుతుంటే వారిని అదుపు చేయలేని ముఖ్యమంత్రి మహిళను గౌరవిస్తారని ఎద్దేవ్య చేశారు. సజ్జల రామకృష్ణారెడ్డి, విజయసాయి రెడ్డి నోరు అదుపు పెట్టుకోవాలని దిగజారుడుగా వివరిస్తే చూస్తూ ఊరుకునేది లేదని అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని దగ్గరుండి చంద్రబాబుతో చీకటి ఒప్పందాలు చేసుకొని బజారును పడేస్తారని అది సజ్జలకు విజయకు వెన్నతో పెట్టిన విద్యని అన్నారు. జగన్మోహన్ రెడ్డిని ఇటువంటి కొడుకుని ఎందుకు కన్నా అన్న అని మాట్లాడిన వ్యక్తులు బొత్స, ధర్మాన లాంటివారు టిడిపిలో ఉండి మాట్లాడిన గుడివాడ అమర్నాథ్ నేడు తన క్యాబినెట్లో ఉంచుకున్నారని, దీన్నిబట్టి చూస్తే జగన్ ఎటువంటి మనస్తత్వం కలిగిన వ్యక్తం అర్థమవుతుందన్నారు. రాజన్న దొర లాంటి వ్యక్తికే ముఖ్యమంత్రి ముఖం చూడలేదంటే ఇంకా తన సహచర ఎమ్మెల్యేలు చూసుంటారా అని ఎద్దేవా చేశారు. చంద్రబాబు నాయుడు అధికారం కోసం ఎటువంటి దిగజారుడు దిగారని అర్థం అవుతుందని పవన్, బిజెపి ఎన్ని సీట్లు అడిగినా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారంటే వారి పరిస్థితి ఏంటో అర్థం అవుతుందని ప్రసాద్ రెడ్డి అన్నారు. దీనిని బట్టి చూస్తే జగన్ చంద్రబాబు పవన్ బిజెపి ఐపీఎల్ మ్యాచ్ లాంటిదని కానీ కాంగ్రెస్ పార్టీ భారత క్రికెట్ జట్టు లాంటిదని కాంగ్రెస్ పార్టీలో ఆణిముత్యాలు ఉన్నారని అన్నారు. 2024 పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన మెజారిటీ సాధిస్తాదని ఆ నమ్మకం ఉందని కొన్ని రాష్ట్రాల్లో బిజెపి తుడిచిపెట్టి పోద్దని అన్నారు. మతసామ్రాష్యానికి కట్టుబడిన కాంగ్రెస్ పార్టీ మైనార్టీలకు అండగా ఉన్న కాంగ్రెస్ పార్టీ పేద వర్గాలకు ధైర్యాన్ని కల్పించే కాంగ్రెస్ పార్టీని ప్రజల ఆదరించడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఏపీలో ఏమీ లేదని మాట్లాడే వ్యక్తులకు రానున్న కాలంలో ఏముందో చూపిస్తామని విమర్శించే వైఎస్ఆర్ కాంగ్రెస్ నాయకులు రేపు ఏ గొడుగు కింద జారుతారో కల్లారా చూస్తారని అన్నారు. టిడిపి ప్రధాన ప్రతిపక్షంగా వ్యవహరించలేకపోయిందని ఎంతసేపు తిట్టుకోవడానికే సరిపోయిందని రెడ్డి విమర్శించారు. పాయకరావుపేట నియోజకవర్గంమే కాకుండా ఉమ్మడి విశాఖ జిల్లాలో స్థానికులకు ప్రాధాన్య తెలియదా ఎక్కడో మూడు జిల్లాల నుంచి ఉన్న వారిని పోటీలకు సిద్ధం చేస్తున్నారా ఇదా మీరు చెప్పిన మాటంటూ అన్నారు. ఈ ప్రాంతంలో సిట్టింగ్లకు టికెట్లు ఇవ్వాలని ఆలోచన మీకు రాలేదా కాంగ్రెస్ పార్టీ మాత్రం షర్మిలమ్మ నాయకత్వంలో స్థానికులకు టికెట్లు కేటాయిస్తామని అన్నారు. ఈ ఉత్తరాంధ్ర జిల్లాలను ప్రధానంగా పాయకరావుపేట నియోజకవర్గం ఒక బొత్స, చిన్న శ్రీను, గుడివాడ అమర్నాథ్, బొడ్డేడ ప్రసాద్, బూడి ముత్యాల నాయుడులు దోచేసుకున్నారని అన్నారు. కొంతమంది అయితే గ్రావెల్ వ్యాపారాలు, బొగ్గు వ్యాపారాలు స్థానిక కంపెనీలతో మిలాకత్ చేసుకున్నారని అన్నారు. స్థానికులకు 75శాతం ఉద్యోగాలు అని చెప్పిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఒక్కసారి పాయకరావుపేట నియోజకవర్గంలో ఉన్న హెటీరో, డెక్కన్ పరిశ్రమల్లో ఎంతమంది ఉద్యోగాలు ఇచ్చారో అందులో స్థానికులు ఎంతమంది తెలుసుకుంటే మంచిదని రెడ్డి విమర్శించారు. స్థానికులు ఉద్యోగాల కోసం రానున్న కాలంలో షర్మిలమ్మతో పోరాటం చేస్తామని హెచ్చరించారు. స్థానిక నాయకులతో కుమ్మక్కై యాజమాన్యాలు సిఎస్ఆర్ ఫండ్స్ ప్రక్క దారి పట్టిస్తున్నారని అన్నారు. 2024 ఎన్నికల్లో ఎవరికి 100 కోట్లు ఉంటే వారికే ఎంపీ సీట్ అని అందుకోసం స్థానికలకు కాకుండా టిడిపి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఒక దిలీప్ చక్రవర్తిని.. ఒక నాగబాబుని.. ఒక బొత్స కుటుంబాన్ని రంగలో దింపుతుందని ఇది ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఎవరైతే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వెనుకను ఉన్నారో వారంతా రానున్న కాలంలో కాంగ్రెస్ పార్టీ కోసం పని చేయడానికి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలు నెరవేర్చడానికి అడుగులు వేస్తున్నారు.. వెయ్యబోతున్నారని.. ఆశాభావం వ్యక్తం చేశారు. షర్మిలమ్మ నాయకత్వంలో రానున్న కాలంలో పెద్దఎత్తున విశాఖ ఉమ్మడి జిల్లా ప్రాంతాల్లో సమస్యల పైన పోరాటాలు చేయనున్నామని రెడ్డి చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మేడేటి శంకర్, గుమ్మెల్ల గోవిందు, మారుతి చక్రవర్తి, తిలక్, చిరంజీవి, ప్రగడ చక్రం, నీలి అశోక్, డాక్టర్ రఘు ఉన్నారు.

## విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ

యలమంచిలి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త



యలమంచిలి మండలం పురుషోత్తపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవ సందర్భంగా యలమంచిలి మండల అభివృద్ధి అధికారి కే.అప్పలనాయుడు విద్యార్థులకు మాత్రలను పంపిణీ చేశారు. ఈ మాత్రలు వేసుకోవడం ద్వారా శరీరంలో కలిగే చాలా రకాల సమస్యలకు కారణమైన నులిపురుగులు చనిపోతాయని తద్వారా విద్యార్థులకు మంచి పోషణ లభిస్తుందని తెలిపారు. పాఠశాలకు శుక్రవారం హాజరు కాని విద్యార్థులకు 16న తప్పనిసరిగా వేసుకోవాలని సూచించారు. ఇన్‌చార్జి ప్రధాన ఉపాధ్యాయులు సత్యనారాయణ ఆంగ్ల ఉపాధ్యాయులు జి.సర్వేశ్వరరావుసైన్స్ ఉపాధ్యాయులు సిహెచ్ నాగరత్నం పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఏ పరిశ్రమలకు శంకుస్థాపన లేవు...

### పరిశ్రమలను ఆహ్వానించేందుకే కొన్ని పనులు... నిర్వాసితులు సహకరించాలి.. ఏపీఐఐసీ జెడ్ఎం: త్రినాథ్

నక్కపల్లి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త



నక్కపల్లి మండలంలో ఎటువంటి పరిశ్రమలు ప్రస్తుత తరుణంలో నిర్మాణం చేపట్టడం లేదని, వాటికి సంబంధించిన శంకుస్థాపన లేవని, కేవలం ఏపీఐఐసీ సేకరించిన భూములకు సంబంధించి పరిశ్రమల ఆహ్వానాల కోసం కొన్ని వసతులు ఏర్పాటు చేయడం కోసమే జరుగుతుంది తప్ప మరొకటి లేదని ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ త్రినాధరావు అన్నారు. నక్కపల్లి వచ్చినా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ బల్క్ డ్రగ్స్ కంపెనీ అనేది ప్రస్తుతం ప్రతిపాదనలోనే ఉందని ఇంకా ఎందుకు సంబంధించిన ఏ కార్యక్రమం మొదలు పెట్టలేదని మొదలుపెట్టి నట్లు వస్తున్న మాటల్లో వాస్తవం లేదని అన్నారు. బల్క్ డ్రగ్స్ కంపెనీకి సంబంధించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు వచ్చే తప్ప దీనికి సంబంధించి చాలా కార్యక్రమాలు ఉన్నాయని ప్రజలకు తెలియకుండా ఏమీ జరగదని వారి అభిప్రాయాలు మేరకే జరుగుతాయి తప్ప ఏమీ జరగదని అన్నారు. కంపెనీలను ప్రోత్సహించేందుకు ఏపీఐఐసి సేకరించిన 4318 ఎకరాల్లో 1128 ఎకరాలు భూమి ఏషియన్ బ్యాంక్ సారాద్యంలో రోడ్లు నీటి వసతి డ్రైనేజ్ వంటివి ఇండస్ట్రియల్ పార్కులో భాగంగా గుర్తించడం తప్ప ఎటువంటి ఇబ్బందులు లేవని అన్నారు. ఇప్పటికే 90 శాతం మంది రైతులకు వారి భూములకు సంబంధించిన పరిహారం అందజేశామని ఐదు శాతం మంది వారి భూములకు సంబంధించిన పూర్తి వివరాలు అందచేయక పోవడం వలన ఆలస్యమైంది తప్ప రైతులకు అన్యాయం చేయాలని ఆలోచనలు లేమని జెడ్ఎం అన్నారు. ఎవరెవరికి అయితే పూర్తి పరిహారం రాలేదు అటువంటి వారు తక్షణమే వారి భూములకు సంబంధించిన పూర్తి వివరాలు అందజేస్తే జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అందజేయడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఈ ఐదు శాతం భూములు కూడా కొన్ని కొన్ని భూమి తగాదాలు కోర్టులో ఇబ్బందులు ఉన్నవే తప్ప మరొకటి లేవని అన్నారు. భూములు ఇచ్చిన రైతులందరికీ ఎప్పటి వరకు పలసాయంతోపాటు అన్ని విధాలుగా వారి నష్టపరిహారాన్ని అందజేయడం జరిగిందని అన్నారు. రాజయ్యపేట ప్రాంతంలో సొసైటీ భూములు వలన సాంకేతిక ఇబ్బందులు ఉన్నాయే తప్ప మూలపర్ర ప్రాంతంలో కొన్ని సమస్యలు ఉన్నాయి తప్ప ఎటువంటి ఇబ్బందులు లేవని మరి ఎందుకు పనులు అడ్డుకుంటున్నారో అర్థం కావడం లేదని అన్నారు. రైతులకు పూర్తిస్థాయిలో ఆలోచించి అధికారులకు పూర్తిస్థాయిలో సహకరిస్తే ప్రాంతం అభివృద్ధి చెందుతుంది రైతులు నష్టపోకుండా ఉంటారని ఇబ్బందులు ఉన్నవారు తక్షణమే పూర్తిస్థాయి వివరాలుతో సంప్రదించాలని కోరారు. చందనాడ, డీఎల్ పురం, రాజయ్యపేట, బుచ్చిరాజుపేట, వేంపాడు ప్రాంతాలను రైతులు అర్థం చేసుకోవాలని కోరారు. బల్క్ డ్రగ్స్ కంపెనీ మాత్రం ప్రతిపాదన మేరకే ఉంది తప్ప ఎటువంటి శంకుస్థాపన లేవని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డిప్యూటీ కలెక్టర్, తహశీల్దార్ శ్రీకాంత్, ఉప తహశీల్దార్ నీరజ తదితరులు ఉన్నారు.

## రహదారికి సహకరించండి -రైతులకు ఆర్డిఓ జయరాం వినతి...

నక్కపల్లి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త



పరిశ్రమల స్థాపన కోసం అవసరమైన రహదారి నిర్మాణానికి సేకరించే భూములు విషయమై రైతులు సహకరించాలని ఆర్డీవో జయరాం కోరారు. ఏపీఐఐసీ భూసేకరణలో భాగంగా పెట్రో కారిడార్కు అవసరమైన రహదారి నిర్మాణానికి మండలంలోని కాగిత నుంచి పాటి మీద వరకు రహదారి నిర్మాణానికి భూసేకరణ చేశారు. ఈ భూసేకరణకు రైతులు సరైన రాకపోతే భూములు ఇవ్వమని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో పలు దఫాలుగా చర్చలు జరిపిన విషయం తెలిసినదే! ఈ మేరకు మరోసారి రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ నాయకత్వంలో సర్పంచ్ రెడ్డి వరహాలు, పొడగట్ల పాపారావు, వెలగ ఈశ్వరరావు, సాదిరెడ్డి శ్రీను తదితరులతో కలిసి ఆర్డిఓతో చర్చించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఏ పరిహారానికి అయితే మాట్లాడేమో ఆ మేరకు రైతులు సహకరించాలని ఆర్డీవో కోరారు. రైతులతో మాట్లాడి చెబుతామని రామకృష్ణ ఆర్డిఓకు మాటిచ్చారు. అనంతరం ఆర్డీవో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నర్సీపట్నం డివిజన్ పరిధిలో జగనన్న గృహ నిర్మాణాలు సుమారు 14000 రిజిస్ట్రేషన్ కావాల్సిందని ఇప్పటివరకు 8000 వరకు పూర్తి చేసామని మిగతా కూడా పూర్తి చేస్తామని చెప్పారు. తహశీల్దార్ శ్రీకాంత్, ఉప తహశీల్దార్ ఎంఎస్ఎస్ నీరజ ఉన్నారు.

## వైవి సుబ్బారెడ్డిని కలిసిన డా.బంగారయ్య....

నక్కపల్లి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర రీజినల్ కో-ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డికి రాజ్యసభ నామినేటెడ్ కావడంతో గురువారం తాడేపల్లిలో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు పాయకరావుపేట నియోజకవర్గం వైఎస్సార్సీపి నాయకులు డా.బంగారయ్య శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గం పరిస్థితులు గురించి వివరించి, గత దశాబ్దకాలం పైగా నియోజక వర్గంలో ప్రజలకు అనేక రకాలుగా సేవలు అందిస్తున్నాను. ప్రజా అభిమానం ఉంది. నాకు ఎమ్మెల్యే పోటీ చేసే అవకాశం ఇప్పించాలని కోరారు.

## సచివాలయంలో అన్ని భవనాలను పూర్తి చేయండి : ఎన్ఆర్‌జిఎస్ అధికారులకు వినతి

నక్కపల్లి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త



ఎన్ఆర్‌జిఎస్ ద్వారా చేపట్టే సచివాలయంలో వివిధ విభాగాల నిర్మాణాలు నిలిచిపోయాయని తక్షణమే నిర్మించాలని కోరుతూ రేబాక సర్పంచ్ సాదిరెడ్డి శ్రీను, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ ఆధ్వర్యంలో ఉపాధి హామీ అంబుడ్స్‌మాన్‌కు శుక్రవారం వినతిపత్రం చేశారు. నాలుగేళ్లగా నిధులు మంజరై పనులు నిలిచిపోయాయని ప్రస్తుతానికి కార్యకర్తలు కొనసాగించడానికి కూడా భవనాలు లేవని నిలిచిపోయిన భవనాలు నిర్మించాలని నానాజీ అధికారులు కోరారు. పరిశీలించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఎంపీపీ ఏనుగుపల్లి, రత్నం, జెడ్పిటిసి గోశల కాసులమ్మ, పిఏసిఎస్ అధ్యక్షులు పొడగట్ల పాపారావు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వెలగా ఈశ్వరరావు, కర్రీ శ్రీను తదితరులు ఉన్నారు.

## వైజాగ్ చెన్నై ఇండస్ట్రీల్ కారిడార్ నిర్వాసితులకు పరిహారం, ప్యాకేజీ చెల్లించాలి

### జోనల్ మేనేజర్‌కు తేల్చి చెప్పిన నిర్వాసితులు

నక్కపల్లి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త



మండలంలో వైజాగ్ చెన్నై ఇండస్ట్రీల్ కారిడార్ కొరకు సేకరించిన భూములలో శుక్రవారం ముఖ్యమంత్రి రాష్ట్ర రాజధాని విజయవాడ నుండి ఇక్కడ బల్క్ డ్రగ్స్ ఏర్పాటు చేయడానికి వర్చ్యువల్‌గా శంఖుస్థాపన చేస్తారని సమాచారం ఉండటంతో కొప్పిశెట్టి వెంకటేష్.. సిపిఎం అప్పలరాజు ఆధ్వర్యంలో చందనాడ రెవెన్యూ భూములలోకి ఈ ఐదు రెవెన్యూ గ్రామాలు పరిధిలో గల భూములు కోల్పోయిన రైతులు, కూలీలు, మత్స్యకారులు, చేతి వృత్తిదారులకు ఎక్కువ సంఖ్యలో చేరుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఇక్కడకు ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ త్రినాథరావు చేరుకున్నారు. ఈసందర్భంగా నాయకులు, నిర్వాశితులు మాట్లాడుతూ సాగు భూములకు, చెట్లుకు పూర్తి స్థాయిలో పరిహారం, 2013 భూ సేకరణ చట్టం ప్రకారం పద్దెనిమిది సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరుకు పదిహేను లక్షలు, ఇళ్ళు కోల్పోతున్న వారికి పునరావాసం, ఇరవై ఐదు లక్షలు రూపాయలు ప్యాకేజీ చెల్లించాలని, వెంటనే ప్రతీ గ్రామంలో గ్రామ సభలు ఏర్పాటు చేసి నిర్వాశితులు సమస్యలు తెలుసుకోవాలని, గ్రామాలు వారీగా ఉన్న సమస్యలు జోనల్ మేనేజర్ దృష్టికి తీసుకుని వెళ్ళారు. ఈ సందర్భంగా జోనల్ మేనేజర్ మాట్లాడుతూ కాగిత రెవెన్యూ పరిధిలోని ఇక్కడ ఇళ్లు కోల్పోయిన ఏడువందల తొంబై ఐదు కుటుంబాలు వారికి ఇళ్ల స్థలాలు ఇచ్చి పునరావాసం కల్పిస్తామని తెలిపారు, సాగు భూములకు పరిహారం చెల్లిస్తామని తెలిపారు, గ్రామ సభలు, ప్యాకేజీ విషయం ఉన్నతాధికారులు దృష్టికి తీసుకుని వెళ్తామని తెలిపారు. అయితే ఈసందర్భంగా నిర్వాశితులు, నాయకులు మాట్లాడుతూ గ్రామ సభలు ఏర్పాటు చేసి ప్యాకేజీ, పునరావాసం తేల్చే వరకూ ఇక్కడ ఎటువంటి పనులు చేపట్టవద్దని తెలిపారు. ప్రభుత్వం స్పందించి పూర్తి స్థాయిలో ప్యాకేజీ, పరిహారం చెల్లించే వరకు పోరాటం దఫ దఫాలు ఉధృతం చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, మండల కార్యదర్శి ఎం.రాజేష్, బుచ్చిరాజుపేట గ్రామ సర్పంచ్ కాళ్ళ శ్రీనివాస్, అమలాపురం గ్రామ సర్పంచ్ పెదపూడి శంకర్రావు, నాయకులు సూరకాసుల గోవిందరావు రోకళ్ల గోవింద్, జీ.వెంకటరమణ, ఎస్.అప్పలరాజు, పి.గంగరాజు, పి.సత్తిబాబు, ఎస్.గోవిందరావు, శివాజి, బాబ్జీ, ప్రసాద్, శివ, కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

## పీవీకి భారతరత్న దేశానికి గర్వకారణం.....

నక్కపల్లి,ఫిబ్రవరి 9, ప్రభాతవార్త



భారత ప్రభుత్వం దేశ అత్యున్నత పురస్కారం భారతరత్న బిరుదును ఐదుగురి ప్రముఖులకు ఇవ్వడం పట్ల నక్కపల్లి, ఎస్.రాయవరం తాలూకా బ్రాహ్మణ సేవా సంఘం కార్యవర్గం హర్షం వ్యక్తం చేసింది. దీనిలో భాగంగా కర్పూర ఠాకూర్, లాల్ కృష్ణ అద్వానీ, మాజీ ప్రధాని చౌదరి చరణ్ సింగ్, ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దేశమాజీ ప్రధాని పివి నరసింహారావులకు దేశ అత్యున్నత పురస్కారం భారతరత్న బిరుదును ప్రకటించడం పట్ల సంఘ అధ్యక్షులు దేవగుప్తాపు వెంకట రామారావు ప్రధాన కార్యదర్శిలు గొట్టుముక్కల వరప్రసాద్ ఆచార్యులు దాతారం మురలీకృష్ణ శ్రీపాద భాస్కర ప్రసాదు ఆచంట రామకృష్ణ కార్యవర్గ సభ్యులు శ్రీపాద ప్రణవ్ రామ్, బ్రాహ్మణ సంఘం సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. దేశ సార్వభౌమాధికార సాధనలో వీరి కృషి ఎనలేనిదని వారు చెప్పారు.

## 14నుంచి గీతంలో అంతర్జాతీయ విద్యార్థుల ఉత్సవం

విశాఖపట్నం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త



గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో వివిధ కోర్సుల అభ్యసిస్తున్న వివిధ దేశాలకు చెందిన విద్యార్థుల ఆధ్వర్యంలో ఈ నెల 14వ తేదీ నుంచి 16వ తేదీ వరకు అంతర్జాతీయవిద్యార్థుల యువజనోత్సవాన్ని సంయుక్త24పేరిట నిర్వహిస్తున్నట్లు అంతర్జాతీయ విద్యార్థి వ్యవహారాల విభాగం డైరెక్టర్ డాక్టర్ కె పి కిషన్ తెలిపారు. దీనికి సంబంధించిన ప్రచార పత్రాన్ని శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి గుణశేఖరన్ అంతర్జాతీయ విద్యార్థి సమక్షంలో ఆవిష్కరించారు. స్టడీ ఇండియా కార్యక్రమం ద్వారా గీతంలో ప్రవేశాలు పొందిన విదేశీ విద్యార్థులకు జాతీయ, అంతర్జాతీయ వేదికలపై రాణించడం పట్ల రిజిస్ట్రార్ అభినందనలు తెలిపారు. సంయుక్త యువజనోత్సవం ద్వారా విద్యార్థులు తమ ప్రతిభ పాటవాలను ప్రదర్శించే అవకాశం లభిస్తుందన్నారు. కాగా ఈ నెల 14వ తేదీ నుంచి జరిగే యువజనోత్సవంలో క్రీడా పోటీలతో పాటు సంగీత నృత్య కార్యక్రమాలతోపాటు వివిధ దేశాల వంటకాలతో ఫుడ్‌ఫెస్టివల్ సహితం ఏర్పాటు చేసినట్లు గీతం అంతర్జాతీయ విద్యార్థుల రాష్ట్రంలోని వివిధ సంస్థ నుంచి 150మంది విదేశీ విద్యార్థులు ఈ ఉత్సవాలకు పేర్లు నమోదు చేసుకున్నారనితెలిపారు. ఉత్సవాలలోపాల్గొనాల్సిందిగాఇండియా, టాంజానియాదేశాల విద్యావేత్తలను ఆహ్వానించినట్లువారు వెల్లడించారు. ఈకార్యక్రమంలోక్యాంపస్ లైఫ్ డీన్ ఎమ్ బాలకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సత్యదేవుని దర్శించుకున్న రాష్ట్ర కార్మిక మంత్రి జయరాం

### ఘన స్వాగతం పలికిన ఆలయ అధికారులు, అర్చకులు



అన్నవరం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త

కాకినాడ జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీ వీరవెంకటసత్యనారాయణ స్వామి వారి దర్శనార్థం శుక్రవారం ఉదయం రాష్ట్ర కార్మిక మంత్రి గుమ్మనూరి జయరాం రత్నగిరికి విచ్చేశారు. ఆయనకు పి ఆర్‌ఓ సూపరింటెండ్ కొండ మూర్తి, గణపతి, ఆలయ మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. తదుపరి ఆలయ ప్రధాన అర్చకుడు ఇంద్రగంటి నరసింహమూర్తి అర్చకుడు ఇంద్రగంటి సుధీర్ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం వేద పండితులు వేద ఆశీర్వచనం అందించగా ఆలయ ఏఈఓ దామెర వెంకట కృష్ణారావు స్వామి వారి చిత్రపటం ప్రసాదం అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ సూపరింటెంట్ కృష్ణప్రసాద్ సీతారామయ్య, స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ పెన్షనర్ల ధర్నా

జగదాంబ, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త



ఈపిఎస్-95 పెన్షనరు పదవీ విరమణ అనంతరం చాలీచాలని పింఛన్‌తో దుర్భర జీవనాన్ని సాగిస్తూ ఉన్నారని ఉత్తరాంధ్ర అభివృద్ధి దక కన్వీనర్ అజయ్‌శర్మ అన్నారు. ఆల్‌పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ఆధ్వర్యంలో శుక్రవారం మద్దిపాలెం వద్దఉన్న పిఎఫ్ కార్యాలయం ఎదురుగా ఈపిఎస్-95 పెన్షనర్లు పలు ప్రభుత్వ సంస్థల నుండి పదవి విరమణచేసిన విశ్రాంత ఉద్యోగులు ధర్నా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఎం నాయకుడు అజయ్‌శర్మ మాట్లాడుతూ మిన్నంటే ధరలు, వెలాడే ఆరోగ్యసమస్యలతో సతమతమవుతున్న పెన్షనర్లకు ప్రభుత్వ చిన్నచూపు చూడడం దుర్మార్గమన్నారు. లక్షలు కోట్లు పెట్టుబడిదారులకు దారాదత్తుంచుకుని, వీరి కనీస పెన్షన్ గా ఇవ్వడం 9 వేలు పెన్షన్, భార్యాభర్తలకు వైద్యసదుపాయం నిరాకరించడం హేయమన్నారు. వాస్తవానికి పెన్షన్లు ఉండే రికవరీ చేసిన సొమ్ముద్వారా ఒక్కొక్కరికి రూ.6,886లు పెన్షన్ ఇవ్వవచ్చునని, ఉదేపెన్షన్ఫండ్లో జమచేస్తే, దానిపై వచ్చే వడ్డీ, ఇప్పటికే పెన్షనర్లకు రెండు మూడురెట్లు అధికంగా పొందవచ్చన్నారు. ఈ పిఎఫ్ సొమ్ము అంబానీ, అదానీలకు దారాదత్ త చేస్తుండని దుయ్యబట్టారు. ఈ సమావేశానికి అప్రా జిల్లా గౌరవ అధ్యక్షులుబిటి మూర్తి, అధ్యక్షులుకె.దీనబంధు, ఉపాధ్యక్షులు యువిఎస్‌ఎన్ రెడ్డి, ప్రధానకార్యదర్శి ఎస్వీ హెచ్‌స్సిన్ వేదికనలంకరించి ప్రసంగించారు. అనంతరం పిఎఫ్ కమిషనర్‌కు మెమొరాండం అందచేసారు. ముందుగా పెన్షనర్లు నినాదాలుచేస్తు ఊరేగింపుగా సభాస్థలికి చేరుకున్నారు. ఈ సమావేశంలో అంబాజానారాయణరావు (సెయిల్) అప్పలరాజు (డిసిసి)బాజాజీ (విదేశల జూట్‌మిల్), వై.అప్పారావు (షిప్‌యార్డ్) సూరినాయుడు, చంద్రశేఖర్, ప్రసాద్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నులిపురుగుల నివారణ దినోత్సవం

విశాఖపట్నం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త



నులి పురుగుల బారిన పడిన పిల్లలు శారీరకంగా మానసికంగా బలహీన పడతారని పిల్లల్లో నులి పురుగుల నివారణ సమస్య కోసం తప్పనిసరిగా నులిపురుగుల నివారణకు వినియోగించే ఆల్బెండజోల్ మాత్రలు ఇవ్వాలని జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి జయ అన్నారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జరిగిన కార్యక్రమంలో భాగంగా 19ఏళ్లలోపు పిల్లందరికి ఆల్బెండజోల్ మాత్రలు వస్తుంగా మింగేలా చూడాలని ఆ మాత్ర తీసుకోవడం ద్వారా ఎలాంటి దుష్ప్రభావాలు ఉండవని జాతీయ సేవా పథకం అధికారులు డాక్టర్ పోలా ఉమామహేశ్వరరావు, డాక్టర్ టి శామ్యూల్ డేవిడ్ రాజ్ డాక్టర్ జి వి ప్రతాప్, డాక్టర్ బి లక్ష్మీ అన్నారు. ఈసందర్భంగా కళాశాలలో ఉన్న 19సంవత్సరాల లోపు విద్యార్థిని విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలను కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎన్‌ఎస్‌ఎస్ పి ఒ లు పంపిణీచేశారు.

## ఆభరణాల కళాత్మకత ప్రదర్శన



ఆరిలోవ, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త

పర్యావరణ, సామాజిక, పాలన మార్గదర్శక సూత్రాలను నిబద్ధతతో ఆచరించడం ఒక ప్రాథమిక బాధ్యతగా మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ పాటిస్తుందని సంస్థ సాధించిన నికర లాభాలలో 5శాతం మొత్తాన్ని, అట్టి కార్యకలాపాల కోసం ఆయా దేశాల్లో కేటాయిస్తుందని సామాజిక స్పృహ కలిగిన, బాధ్యతాయుతమైన సంస్థగా ఉండటానికి, సంస్థ యొక్క ఈ ఎస్ జి లక్ష్యాలను క్రమంగా బలోపేతం చేస్తున్నామని మీడియా ప్రతినిధి తెలిపారు. ఆస్ట్రేలియాలోని సిడ్నీ నగరంలో తమ కొత్త షోరూమును ప్రారంభించడం ద్వారా, ఆస్ట్రేలియాలో వ్యాపార కార్యకలాపాలు ప్రారంభించిన మొట్టమొదటి భారతీయ అంతర్జాతీయ ఆభరణాల బ్రాండుగా చరిత్ర లిఖించిందని ఈ షోరూమ్ ప్రారంభించడంతో 13వ దేశంలో మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ కార్యకలాపాలను విస్తరించడాన్ని సూచిస్తుందన్నారు. ఈ సందర్భంగా మలబార్ గ్రూప్ చైర్మన్ ఎం.పి అహమ్మద్ మాట్లాడుతూ ఆస్ట్రేలియాలో కార్యకలాపాలు ప్రారంభించిన మొట్టమొదటి భారత దేశ అంతర్జాతీయ ఆభరణాల రిటైల్లర్గా ఇది మాకు గర్వకారణమని ప్రపంచ వేదికపై భారతీయ ఆభరణాల కళాత్మకతను ప్రదర్శించడం ఆస్ట్రేలియాలో విస్తరించడం ద్వారా, మా ప్రతిపాదన మేక్ ఇన్ ఇండియా మార్కెట్ టుది వరల్ అమలు చేయడంలో మా నిబద్ధత మరోసారి నిరూపించబడిందన్నారు.

## ఔత్సాహిక పారిశ్రామికవేత్తల అభివృద్దే తమ బ్యాంకు ధ్యేయం

### సులభ, తక్కువ వడ్డీతో త్వరితగతిన రుణ సదుపాయం -పంజాబ్ నేషనల్ బ్యాంక్ డీజీఎం అభిజిత్ సిన్హా

విశాఖపట్నం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త





ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను అభివృద్ధి చేసి వారిని మంచి పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే తమ బ్యాంక్ ధ్యేయమని పంజాబ్ నేషనల్ బ్యాంక్ డీజీఎం అభిజిత సిన్హా పేర్కొన్నారు. గంగవరం మండలంలోని నూతన పారిశ్రామికవాడలో ఆటోనగర్, ఎంఎస్ఎంఈ పారిశ్రామిక వేత్తలతో శుక్రవారం ఎంఎస్ఎంఈ మెగా లోన మేళాను నిర్వహించారు. ఈసందర్భంగా వారిని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలనే ఉద్దేశంతో గ్రూప్ ప్రభుత్వంతో తమ బ్యాంకు ఒంతయు కుదుర్చుకుందన్నారు. దీని ప్రకారం చిన్న, మధ్య తరహా పరిశ్రమలను ఏర్పాటు చేసుకోనే వారికి రుణాలను అందించడానికీ అభివృద్ధి చేయడమే ఈకార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. ఈసందర్భంగా వివిధ రకాల లోన్లకు సంబంధించిన వివరాలను వారు క్షుణ్ణంగా పారిశ్రామికవేత్తలకు వివరించారు. అదేవిధంగా ప్రభుత్వం ద్వారా అందే సబ్సిడీ రుణాలపై కూడా వారు తెలియజేశారు. ఈసందర్భంగా పారిశ్రామికవేత్తల సందేహాలను నివృత్తి చేసి రుణాలు అవసరమైన వారి నుంచి వివరాలను సేకరించారు. ఈకార్యక్రమంలో చీఫ్ మేనేజర్లు శ్రీకాంత్, భూపేష్‌పాండ్య, సీనియర్ మేనేజర్ సత్యనారాయణ చిట్టూరు బ్రాంచ్, మేనేజర్స్ యుగంధర్, భాస్కర్‌లతో పాటు పలుమేరు ఆటోనగర్ ఎంఎస ఎంఈ యూనియన్ నాయకులు సభ్యులు పాల్గొన్నారు.

## నులిపురుగుల నియంత్రణ లేకుండా అనారోగ్య సమస్యలకు కారణం



జగదాంబ, ఫిబ్రవరి 9,ప్రభాతవార్త

పిల్లల్లో నులిపురుగుల నియంత్రణ లేకుంటే అనేకరకాల అనారోగ్య సమస్యలకు కారణం కానున్నాయని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలలహక్కుల పరిరక్షణ కమిషన్ (ఏపిఎస్‌సిపిసిఆర్) సభ్యులు గొండు సీతారాం అన్నారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం అక్కయ్యపాలెం ఎస్‌జిఎ కాలనీ జీవిఎంసి హైస్కూల్ విద్యార్థులకు నులిపురుగులు మాత్రలు వేసే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు మాత్రలు వేశారు. అనంతరం ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ నులిపురుగులు వల్ల ప్రధమంగా రక్తహీనత మొదలౌతుందని, పోషకాహార లోపం ఉత్పన్నమౌతుందని అన్నారు. ఇటీవల జాతీయస్థాయిలోఅందించిన నివేదికలో ఆరుమాసాలు నుండి ఆరేళ్లలోపు ఉన్న 4 పదిమంది పిల్లల్లోఏడుగురరక్తహీనత కల్గి ఉన్నట్లు అధికారిక లెక్కలుచెబుతున్నాయని అన్నారు. వీటిని నియంత్రించుకుంటే ఎన్నో వ్యాధులు ఎదుర్కొనేవాల్సి ఉంటుందన్నారు. ప్రతీ ఆరుమాసాలకు ఒక మాత్ర చొప్పున వేసుకుంటే ఆరోగ్యవంతమైన సమాజాన్ని స్థాపించవచ్చని అన్నారు. పిల్లల్లో మూడు రకాల నులిపురుగులు ఆవాసం ఏర్పాటు చేసుకుంటాయని వీటిలో ఏలిక పాములు, పెంకిపురుగులు, పోర్ పాములుగా అభివర్ణిస్తారన్నారు. వివిధ అధ్యయనాల కారణ ఈనులిపురుగులు గుడ్లు మట్టిలో వేయిపాట్లు దెబ్బతినకుండా ఉంటాయని వివిధఅధ్యయనాలు చెబుతున్నాయన్నారు. వీటి నివారణకు దిన జాగ్రత వర్గలు, రిసాల రికుదల పాటించడం వల్ల సాధ్యపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీతమ్మధార మండల విద్యాశాఖాధికారి డి.రామారావు, కెవి బాలామణి, డైవెలప్‌మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ రమణకుమారి పాఠశాల ఇన్‌చార్జి హెడ్‌మాస్టర్ ఆర్.శ్రీనివాసరావు, వార్డుసచివాలయం హెల్త్ సెక్రటరీ ఎం.కమలమ్మ, ఆశా కార్యకర్త ఎండి నజీమా తదితర శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## విప్లవాత్మక ఆర్థిక సంస్కరణల పితా మహుడు పీవీకి భారత రత్న రావటం చాలా గర్వంగా ఉంది

మునగపాక, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త



మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు భారత రత్న ప్రకటిం చడం పై శ్రీ గాయత్రి సేవా ట్రస్ట్ చైర్మన్, సెక్రటరీ పెద్దింటి సూర్య నారాయణ మూర్తుల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీవీ జాతి మరువ లేని నేత అని, దేశ ఆర్థిక వ్యవస్థకు పీవీ ఆయువుపట్టుగా నిలిచాడు అని అన్నారు. పీవీ చేపట్టిన ఆర్థిక సంస్కరణల ఫలాలే ప్రస్తుతం దేశం అనుభవిస్తుందని తెలిపారు. పీవీకి భారతరత్న ఇవ్వడం తెలుగు ప్రజలందరికీ గర్వకార ణమని, సంతోషంగా ఉందని, పీవీ సంస్కరణలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని, ప్రజల క్షేమమే పీవీ జీవితంగా భావించారని అన్నారు. దేశంలో సంస్కరణలకు ఆద్యుడు పీవీ నరసింహారావు అని అన్నారు. ఈ సందర్భంగా పెద్దింటి సూర్యనారాయణమూర్తులు కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఆశా వర్కర్లపై పని భారం తగ్గించాలి అంటూ ఆందోళన

గొలుగొండ, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త



ఆశ వర్కర్లపై పని భారం తగ్గించాలని కోరుతూ శుక్రవారం ఆందోళన చేపట్టారు. ర్యాలీగా బయలుదేరి తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగారు. ప్రభుత్వ విధానాలు ఏఐసిఎం పెత్తనం తగ్గించాలని తమకు అప్పగించిన పనిని సక్రమంగా నిర్వహిస్తూ పనిచేస్తున్నామని వీరి అన్నారు. అయితే స్థానిక ఏఎన్ఎమ్స్ తమపై తీవ్ర ఒత్తిడి తీసుకొస్తూ ప్రతి పనిలో మీరే చేయాలంటూ తమపైనే ఒత్తిడి తెస్తున్నారని ఆవేదించారు. ప్రజల వివరాలు, గర్భిణులు, బాలింతలు, పిల్లల అన్ని వివరాలు తమ వద్ద సిద్ధంగా ఉన్నప్పటికీ మరలా మరలా వివరాలు అందజేయాలంటూ ఒత్తిడి తేడమే కాకుండా గర్భిణీల డెలివరీ సమయంలో కూడా దూర ప్రాంతాలకు మీరే వెళ్లాలంటూ పని భారం పెంచుతున్నారని ఆవేదన చెందారు. ఇవి అన్నిటిపై ప్రభుత్వం చేసి తమని కూడా ఆదుకోవాలని స్థానిక సిబ్బందిచే వేధింపులు తగ్గించాలని తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండలంలో ఉన్న ఆశా వర్కర్లు యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

వార్త CLASSIFIEDS వార్త

**CHANGE OF NAME**

★ I, Shaikh Kalim (Old Name) S/O Shaikh Rahim Nuroddin, 249/1, Salabatpur, Newasa, Ahmednagar, Maharashtra 414603. Affidavit No.15AB 676242 dated 25/01/2024. I have changed my name as Kalim Rahim Shaikh (New Name). Hereafter my name is known as Kalim Rahim Shaikh (New Name).
(Ro.No.48707)

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిముతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## యువతలో ఉత్సాహాన్ని నింపిన యువశక్తి సదస్సు

### గత 12 ఏళ్లలో ఏపి నుండి 50 లక్షల మంది వలస వెళ్లారు : పల్సస్ సిఇఒ డా.గేదెల శ్రీనుబాబు

జగదాంబ, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త



యువతకు చక్కటి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, వారికి ఉజ్వల భవిష్యత్తును అందించాలన్నదే లక్ష్యంగా పల్సస్ గ్రూప్ సిఇఒ డా.గేదెల శ్రీనుబాబు పేర్కొన్నారు. సిరిపురం గురజాడ కళాక్షేత్రంలో శుక్రవారం ఉదయం నుంచి గేదెల శ్రీనుబాబు ఆధ్వర్యంలో జరిగిన యువశక్తి సదస్సు ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. యువతలో స్ఫూర్తిని నింపేందుకు నిర్వహించతలపెట్టిన ఈ సదస్సులో పెట్టుబడులు, ఆవిష్కరణలలో సుదీర్ఘ అనుభవం ఉన్న గేదెల శ్రీనుబాబు సుదీర్ఘమైన ఉత్తేజకరమైన ప్రసంగం చేశారు. ముఖ్య గా యువత ముందున్న సవాళ్లను పరిష్కరించడం, అలాగే పారిశ్రామిక పురోగతి, భవిష్యత్ ఉపాధి అవకాశాలను ప్రదర్శించడం ద్వారా విశాఖతోపాటు ఆంధ్రావ్యవస్థను సాధికారత కల్పించడం లక్ష్యంగా చేసుకుంది. ఈకార్యక్రమంలో పది వేల మంది ఇంజనీరింగ్, వివిధ డిగ్రీ హోల్డర్లు పాల్గొన్నారు. గత 12 సంవత్సరాలలో, ఆశ్చర్యపరిచే విధంగా 5 మిలియన్ల (50లేనవి) డిగ్రీ హోల్డర్లు ఉద్యోగ అవకాశాలకోసం ఆంధ్రప్రదేశ్ నుండి40 లక్షల మంది (4 మిలియన్ల) జబి, సాఫ్ట్‌వేర్ సిస్టమలు వస్తే ఏపిలో 40,000 కంటే తక్కువ మంది ఉన్నారని, ఈ దుస్థితికి కారణం రాజకీయ నాయకులు అని పల్సస్ గ్రూప్ సిఇఒ డా.గేదెల శ్రీనుబాబు పేర్కొన్నారు. డా.శ్రీనుబాబు ఇంతవరకు 5 యువశక్తి సదస్సులు, 5 రైతు సదస్సులు నిర్వహించి 50 లక్షల మందికి చేరువై ప్రభావం చేసారన్నారు. ఏపి అంతటా 4 కోట్లమంది ప్రజలను చేరుకోవాలనే లక్ష్యంతో రాబోయే 50 రోజుల్లో అదనంగా 10 యువశక్తిసదస్సులు 10 రైతు సాధికారత సదస్సులను నిర్వహించే ప్రణాళికలను ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమాలు యువత, రైతులకు సాధికారత కల్పించడానికి, ఏపి, భారతదేశంలో రాబోయే 2024 ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఏపికి ఎదురవుతున్న సవాళ్లు మరియు పరిష్కారాలపై ఎన్నికలలో సమాచారంతో కూడిన ఎంపికలు చేయడం గురించిన అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా నిర్వహిస్తున్నారు. విశాఖ ఆర్థిక వృద్ధిని ప్రోత్సహించడానికి డా.గేదెల శ్రీనుబాబు ఈ స్ఫూర్తిదాయక సదస్సుకు యువత పెద్దఎత్తున రావాలని పిలుపునిచ్చారు. ఆర్థిక శ్రేయస్సుకోసం ఒకనినాదంనిచ్చారు. ఇది విశాఖ నగరం 100 బిలియన్ ఆర్థికవ్యవస్థగా ఎదగాలనే ప్రయాణాన్ని ప్రోత్సహించేందుకు సిద్ధమన్నారు. ఆవిష్కరణలు, పెట్టుబడులను ప్రోత్సహించడం, ఆంధ్రప్రదేశ్‌ను వృద్ధికేంద్రంగా తీర్చిదిద్దడానికి ఉన్న అవకాశాలపై డా.గేదెల శ్రీనుబాబు తన మనసులోని అభిప్రాయాలను వివరించారు. ఈ యువసదస్సు కు విశాఖ నుండే కాకుండా ఉత్తరాంధ్రలో పలు ఇంజనీరింగ్, ఇతర కళాశాలల విద్యార్థులు, యువత హాజరై డా.శ్రీనుబాబు ప్రసంగాన్ని ఆసక్తిగా తిలకించారు. బలమైన ఆర్థిక శక్తిగా ఎదగడానికి అవసరమైన అన్ని సామర్థ్యాలను కలిగి ఉంది విశాఖ. అందుకుగాను యువతే చోదకశక్తి కావాలి. డాక్టర్ శ్రీనుబాబు గేదెల డిజిటల్ యుగంలో నిరంతర అభ్యసనం అనేది విజయానికి కీలకం. మారుతున్న సాంకేతికతలను అందిపుచ్చుకోవడం ద్వారా, మన యువత నూతన ఆవిష్కరణలకు నాయకత్వం వహించడంతోపాటు ఆర్థిక పురోగతికి దోహదపడాలని పిలుపునిచ్చారు. నూతన సాంకేతికతను సన్నద్ధం చేయడంలో మెళకువలను డా.గేదెల శ్రీనుబాబు వివరించారు. విశాఖతోపాటు ఉత్తరాంధ్ర జిల్లాల యువత, విద్యార్థులు పాల్గొన్నారు.

## వివాహాది శుభకార్యాలకు అద్భుతమైన వస్త్రాల ప్రదర్శన

విశాఖపట్నం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త

రానున్న వివాహాదిశుభ సందర్భంగా నేషనల్ సిల్క్ ఎక్స్‌పో ఫిబ్రవరి 9వ తేదీ నుండి 13వ తేదీ వరకు 5రోజుల పాటు స్థానిక హోటల్ గ్రీన్ పార్క్, వాల్తేరు మెయిన్‌రోడ్డు నందు భారీ వస్త్ర ప్రదర్శన నిర్వహిస్తున్నారు. ఈ ఎక్స్‌పోలో అద్భుతమైన ఎత్నిక్ వస్త్రాలు సాంప్రదాయ సిద్ధమైన ప్రింట్లు, విభిన్న వర్ణాలు, విస్తృత డిజైన్ వస్త్రాలు పలు ఉపకరణాలు అన్ని ఒకేచోట లభిస్తాయి. ఎన్నో రకాల చీరలు సల్వార్లు టాప్‌లు, లెనిన్ వస్త్రాలు లభిస్తాయి. పోచంపల్లి కలంకారి చీరల నుండి సంప్రదాయ కోల్‌కత్తా లేదా భాగల్‌పూరి ప్రింట్లు, లక్నోచికన్ వర్క్, బనారస్ సిల్క్, చేనేత, రంగుల అద్దిన ప్రింట్లు, లేదా ఎంబ్రాయిడరీ వస్త్రాలు సరికొత్త కలెక్షన్స్ ఈ ఎక్స్‌పోలో మీకు లభిస్తాయని తెలిపారు. రేషుమ పల్లుతో, నేసిన మట్కా సిల్క్ చీరలు ఫైబర్ చీరలు, ఛాబు జమ్దానీ, బలుచారి, కాంతా వర్క్ వంటి చీరలు ఆకర్షణీయమైన కలెక్షన్లు అందిస్తుంది. ఈ ప్రదర్శన ఉదయం 11గంటల నుంచి రాత్రి 8.30గంటల వరకు ఉంటుంది. అన్ని రకాల డెబిట్ క్రెడిట్ కార్డుల ద్వారా చెల్లింపులు స్వీకరించ బడతాయని నిర్వాహకులు తెలిపారు.

## అమెజాన్ ఫ్యూచర్ ఇంజనీర్ ప్రోగ్రామ్ ప్రారంభించిన అమెజాన్ ఇండియా

విశాఖపట్నం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త

అమెజాన్ ఇండియా ఆం ధ్రప్రదేశ్ తమ అమెజాన్ ఫ్యూచర్ ఇంజనీర్ ప్రోగ్రామ్ కింద లీడర్‌షిప్ ఫర్ ఈక్విటీ క్రెస్ట్ ఆలయన్స్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మధ్య ఒక ఎంఓయు కుదిరినట్లు ప్రకటించింది. పాఠశాల విద్య కమిషనర్ సురేష్ కుమార్ సమగ్ర శిక్షా రాష్ట్ర ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు ఎస్ సీ ఈ ఆర్ టీ డైరెక్టర్ ప్రతాపరెడ్డి నాయకత్వ ప్రభుత్వ అధికారుల సమక్షంలో ఈ ఎంఓయు పై సంతకాలు జరిగాయి. ఈ ఎంఓయు రాష్ట్రంలో ప్రారంభమైన కార్యక్రమాన్ని సూచిస్తుంది తొలుత శ్రీకాకుళం, విజయనగరం, వైజాగ్ జిల్లాలో ఈకార్యక్రమం ప్రారంభించారు. ఈకార్యక్రమం 2024-25విద్యా సంవత్సరం నాటికి 10వేల మంది విద్యార్థులకు కంప్యూటర్‌సైన్స్ విద్యతో సాధికారత కల్పించడం లక్ష్యంగా పెట్టుకుంది 2026-27నాటికి 100,000మంది విద్యార్థులపై ప్రభావం చూపనుందని అంచనా వేయబడింది.

## విశాఖలో మూడవ బ్రాండ్ స్టోర్ ప్రారంభించిన వోల్టాస్

జగదాంబ, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త

భారతదేశపు నబర్1 ఎసికంపెనీ. టాటా సంస్థకు చెందిన వోల్టాస్ లిమిటెడ్, నేడువిశాఖపట్నంలో తమ సరికొత్త, ప్రత్యేకమైన బ్రాండ్‌స్టోర్‌ను ప్రారంభించింది. ఈ బ్రాండ్‌స్టోర్ విశాఖలో మూడోవది ఆంధ్రప్రదేశ్‌లో 11వది. ఈ అత్యాధునిక బ్రాండ్‌స్టోర్, రుగ్గెన కస్టమర్ అనుభవాన్ని అందించడానికి వోల్టాస్ నిబద్ధతను సూచిస్తుంది ఈ స్టోర్‌ను వోల్టాస్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ అం డ్ సిఇఒ ప్రదీప్‌బక్షి అధికారికంగా ప్రారంభించారు. వోల్టాస్ భారతదేశంలోని స్ప్లిట్, విండోఎయిర్ కండీషనర్‌లలో రెట్టింపు లీడర్‌గా కొనసాగుతోంది. భారతదేశం యొక్క ఎయిర్‌కండిషనర్ అమ్మకాలలో ఎక్కువభాగం చిన్న నగరాల నుండి మిలియన్‌కంటే తక్కువ జనాభా ఉన్న నగరాల నుండి అధికంగా ఉంది. విశాఖపట్నం వంటి నగరాల్లో పెరుగుతున్నఉష్ణోగ్రతలు, అధిక తేమ స్థాయిల కారణంగా ఎయిర్‌కండీషనర్లకు అధిక డిమాండ్ ఉంది. మెరుగైన వినియోగశక్తి, సరసమైన ధర పథకాల ఫలితంగా కొనుగోళ్లు సులభతరం కావటం ఈ పెరుగుతున్న డిమాండ్‌కు ఒక కారణం. దీన్ని కన్స్యూమర్ డ్యూరబుల్స్ రంగంలో పేరెన్నికగన్న గ్రేట్ ఈస్టర్న్ రిటైల్ ప్రైవేట్ లిమిటెడ్ నిర్వహిస్తుంది.

**CHIEF EXECUTIVE OFFICER, ZILLA PRAJA PARISHAD, VISAKHAPATNAM DISTRICT, ANDHRA PRADESH**

**SHORT TENDER NOTICE**

Rc. No. 24/2020 Date: 10-02-2024

Sealed Tenders are invited from Firms & Suppliers registered in Andhra Pradesh for supply of it Infrastructure Materials to Zilla Praja Parishad, Visakhapatnam. Sale of tender schedule from **Dt:10-Feb-2024 to Dt:14-Feb-2024, 12.00 PM** on all office working hours. Interested bidders should submit a request letter on their firm letter head for issue of tender document along with application fees for **Rs.500/- (Rupees Five hundred only)** in the form of Demand Draft in favour of **CEO, Zilla Praja Parishad, Visakhapatnam** from any national bank. All terms and conditions mentioned in Tender Document.

Sd/- CEO, Zilla Praja Parishad, Visakhapatnam District.

ఇండియన్ బ్యాంక్ — గాజువాక శాఖ
2-1-16, వి.పి. కృష్ణ ప్లాజా, ఎస్‌.హెచ్-5, బిహెచ్‌పివి ఎదురుగా, రామ్‌నగర్, మెయిన్ రోడ్డు, విశాఖపట్నం. ఫోన్ : 0891-2700200

**స్వాధీనత ప్రకటన**

(Appendix - IV) రూలు 8(1) (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం ఇండియన్ బ్యాంక్ యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి సెక్షన్ 13 (12)కు అనుబంధమైన రూల్స్ 8 మరియు 9 ప్రకారము సంక్రమించిన అధికారములతో ...

స్థిరాస్తి వివరములు ...

తేది : 08-02-2024 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : గాజువాక ఇండియన్ బ్యాంక్

ఇండియన్ బ్యాంక్ — ఎం.వి.పి. కాలనీ శాఖ
ప్లాట్ నెం.11, ఎం.వి.పి-1, సెక్టార్-2, ఎం.వి.పి.కాలనీ, విశాఖపట్నం-530017, ఫోన్: 0891-2520222

**డిమాండ్ నోటీసు**

(సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 యొక్క సెక్షన్ 13(2) ప్రకారం నోటీసు)

...

స్థిరాస్తి యొక్క వివరములు ...

తేది : 03-02-2024 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం ఇండియన్ బ్యాంక్



8లో

## పల్లెకు పోదాం ప్రచారం చేద్దాం కార్యక్రమం

### గ్రామాల్లో బీజేపీ కార్యకర్తలు పర్యటన-బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాగి కాశీవిశ్వనాధరాజు

విశాఖపట్నం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త

పల్లెకు పోదాం ప్రచారం చేద్దాం కార్యక్రమం ద్వారా గ్రామాల్లో బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు. భారతీయ జనతా పార్టీ విశాఖ పార్లమెంట్ కార్యాలయంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాగి కాశీవిశ్వనాధరాజు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ కేంద్ర కమిటీ పిలుపు మేరకు దేశంలోని ఏడు లక్షల గ్రామాలలో బీజేపీ కార్యకర్తలు 17కోట్ల మంది ప్రజలను కలిసి కేంద్ర పథకాలు వివరిస్తారని రాష్ట్రంలో 22వేల మిగతా 8లో

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
26
శనివారం, 10 ఫిబ్రవరి, 2024


## టిస్లా కంపెనీకి ప్రత్యేక రాయితీలు లేవు



### రాజ్యసభలో విజయసాయిరెడ్డి ప్రశ్నకు మంత్రి జవాబు

జగదాంబ, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త

ఎలక్ట్రిక్‌కార్లకంపెనీ టిస్లాకు ప్రత్యేకంగా ఎలాంటిరాయితీలను కల్పించడంలేదని భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి కృష్ణపాల్ గుర్జర్ స్పష్టంచేసారు. భారత్‌లో ఎలక్ట్రిక్ కార్ల తయారీ పరిశ్రమ నెలకొల్పేందుకు రాయితీలతోకూడిన ప్రతే ్యక విధానం ఏదీ ప్రభుత్వం రూపొందించలేదని కూడా ఆయన పేర్కొన్నారు.రాజ్యసభలో శుక్రవారం వైఎస్సా ర్సీపి సభ్యులు వి.విజయసాయిరెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా జవాబిస్తూ ఈ విషయం వెల్లడించారు. దేశంలో ఎలక్ట్రిక్ కార్లతోపాటు అత్యాధునిక మిగతా 8లో

## పోలింగ్ బూత్ ఏజెంట్లతో కె.కె రాజు సమావేశం


5లో

## విశాఖ-కర్నూలు హైస్పీడు కారిడార్ ప్రాజెక్టుకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వాలి

### విశాఖ నుంచి భోగాపురం వరకు ఆరు లైన్లు రహదారికి సహకరించండి-మెట్రో రైల్ ప్రాజెక్టుకు త్వరగా ఆమోదించాలి -ప్రధాని నరేంద్ర మోదీని కోరిన సీఎం జగన్


8లో

## నగరంలో నేషనల్ స్కిల్ కాన్‌క్లేవ్ ప్రారంభం

### అనంతరం నైపుణ్యాభివృద్ధి, శిక్షణ శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్-స్కిల్ కాస్కేడింగ్ పారడైమ్‌ను ఆవిష్కరించిన మంత్రి బుగ్గన-వంద మిలియన్ లెర్నర్స్ ఎక్సెల్ ఐఆర్, జీయూవీఐ, హెచ్‌ఈఆర్‌ఈ టెక్నాలజీస్-ఏపీపీఎస్ఎస్డీసి మధ్య అవగాహన ఒప్పందం-8ఎంవోయు కుదుర్చుకున్న ఏపీ ప్రభుత్వం



8లో

విశాఖపట్నం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త

విశాఖపట్నంలోని రాడిసన్ బ్లూ హోటల్‌లో శుక్రవారం ఉదయం నేషనల్ స్కిల్ కాన్క్లేవ్ ప్రారంభించారు ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా నైపుణ్యాభివృద్ధి, శిక్షణ శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ పాల్గొన్నారు. ఈనేపధ్యంలో ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా ప్రారంభించారు ఈసందర్భంగా ఆయన స్కిల్ కాస్కేడింగ్ పారడైమ్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 100మిలియన్ లెర్నర్స్ (ఆరిజోనా స్టేట్ యూనివర్సిటీ) ట్రస్టెడ్ జాబ్స్,తాత్విక్ బ్యూటీ వెల్ నెస్,ట్రైన్డ్ నర్సస్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (టీఎన్ఏఐ) ఎక్సెల్ ఐఆర్,జీయూవీఐ, హెచ్‌ఈఆర్‌ఈ టెక్నాలజీస్ ఏపీపీఎస్ ఎస్డీసీ మధ్య అవగాహన ఒప్పందం కుదిరిందన్నారు. వివిధ రంగాలకు చెందిన సంస్థలతో మొత్తం 8ఎంవోయూలు కుదుర్చుకున్నదని వివరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నైపుణ్యాభివృద్ధి కోసం గత ఐదేళ్లలో నిర్వహించిన కార్యక్రమాలు చాటేలా వీడియో ప్రదర్శన నిర్వహించారన్నారు. ఏపీఎస్ఎస్డీసీకి సంబంధించిన న్యూస్కిల్ న్యూస్ లెటర్‌ను ఆవిష్కరించారు. నైపుణ్యంలేని రంగంలో రాణిస్తున్న బెస్ట్ ప్లేస్ మెంట్ పార్ట్నర్ సీఎస్ఆర్ పార్ట్నర్ మిగతా 8లో

## దివంగత పీవీ నరసింహారావుకి ప్రతిష్టాత్మక భారతరత్న ప్రకటించడంపై హర్షం

### బీజేపీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు


8లో

## ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు-2023 రాష్ట్ర స్థాయి ఫైనల్ పోటీలు

### ప్రారంభించిన పర్యాటక సంస్కృతిక క్రీడా శాఖా మంత్రి ఆర్ కె రోజా


8లో

విశాఖపట్నం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సహకారంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం క్రీడా ప్రాధికార సంస్థ వారి ఆధ్వర్యంలో ఆడుదాం ఆంధ్ర అనే బ్రాహత్తర కార్యక్రమంను క్రికెట్, బాడ్మింటన్, ఖో-ఖో కబడ్డి, వాలిబాల్ ఐదు క్రీడాంశాలలో గ్రామ, వార్డు మండల నియోజకవర్గం జిల్లా, రాష్ట్ర స్థాయిలో (5దశలలో) సుమారు 41రోజులు పాటు డిసెంబర్ 26, 2023 నుంచి ఫిబ్రవరి 13,2024 వరకు క్రీడా పోటీలను నిర్వహిస్తున్నం ఇందులో భాగంగా శుక్రవారం రాష్ట్ర స్థాయి పోటీలని ప్రారంభించటకు రాష్ట్ర పర్యాక సాంస్కృతిక క్రీడా శాఖ మంత్రి ఆర్ కె రోజా పాల్గొన్నారు ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి క్రీడా కారుడికి శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో పాల్గొనడం చాలా సంతోషంగా వుందన్నారు. జగనన్న ఈ కార్యక్రమం నిర్వహణకీ 120కోట్లు కేటాయించడం చాలా సంతోషంగా వుందన్నారు. ఈ పోటీలకు 37.35లక్షల క్రీడాకారులు నమోదు చేసుకున్నారు. అందులో 13.77క్రీడాకారిణిలు పాల్గొన్నారు అని తెలిపారు. నియోజకవర్గ స్థాయిలో విజేత జట్టుకు రూ.8,92,50,000/- జిల్లా స్థాయిలో గెలపొందిన జట్టకి రూ. 8,,92,50,000/- జిల్లా స్థాయిలో గెలపొందిన జట్లకి రూ. 2,41,80,000/- లకు 68,742 క్రీడాకారులకు నగదు బహుమతిగా అందించడం జరిగింది. ప్రాముఖ్యత కలిగిన ఈ క్రింద ఫ్రాంచిజీలు నియోజకవర్గం జిల్లా స్థాయి పోటీలలో ప్రతిభగల క్రికెట్ బాడ్మింటన్ ఖో-ఖో,కబడ్డీ క్రీడాకారులను గుర్తించడం జరిగింది. అదేవిధంగా రాష్ట్ర స్థాయి పోటీలలో ప్రతిభ గల క్రీడాకారులను గుర్తుంచడం మిగతా 8లో

## ఎంవివి పాదయాత్రకు నిరాజనం పలికిన తూర్పు నియోజకవర్గం ప్రజలు

### 35వ రోజు 11కిలోమీటర్లు కొనసాగిన...-తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంపీ సత్యనారాయణ


8లో

## కొరుప్రోలులో భారీ చోరీ


5లో

## సిపిస్సార్ కింద ట్రాఫిక్ విభాగానికి 32 బైకులు, క్రేన్ అందజేత


5లో

## ఘణంగా సింహాద్రినాధుడి తెప్పోత్సవం



## వైసీపీకి మరో ఛాన్స్ ఇస్తే రాష్ట్రం ఆధోగతి

### జనసేన ఆత్మీయ సమావేశంలో నాగబాబు


8లో

## విశాఖ బీచ్‌లో వృద్ధురాలి ఆత్మహత్యాయత్నం!

### కుమారుల తీరుతో కలత...


8లో

## ఆడుదాం-ఆంధ్ర క్రీడాకారులకు సౌకర్యాలు కల్పించండి

### జీవీఎంసీ అదనపు కమిషనర్ కె ఎస్ విశ్వనాధన్


8లో

## దివంగత పీవీ నరసింహారావుకి ...

విశాఖపట్నం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త

దివంగత మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకి ప్రతిష్టాత్మక భారతరత్న ప్రకటించడంపై హర్షం వ్యక్తమవుతున్నది. ప్రధాని నరేంద్రమోడీ కి ధన్యవాదాలు తెలియజేసారు. శుక్రవారం ప్రధాన నరేంద్ర మోడీ ప్రభుత్వం పూర్వ దేశ ప్రధాని, తెలుగు బిడ్డ దేశ ప్రజలందరూ గర్వించే, గౌరవించే పీవీ నరసింహారావుకి భారతరత్న అవార్డుని ప్రదానం చేయడం జరిగింది. ఇది భారతీయులందరూ ప్రసంసించే ఒక్క తెలుగు వారందరూ కూడా గర్వించదగ్గ అంశం అని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ పార్టీలతో సంబంధం లేకుండా వేరే పార్టీకి చెందిన ఎవరైనా సరే ఇంతకు ముందు గుర్తించి వారిని గౌరవించడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వాలు ఇవ్వనటువంటి గౌరవాన్ని మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకి భారతరత్న అవార్డు ద్వారా ఇవ్వడం ప్రధాని నరేంద్ర మోడీ పీవీ నరసింహారావు పట్ల చూపిన గౌరవానికి, అభిమానానికి ఒక తెలుగు వాడిగా గర్విస్తున్నాను. దేశం ఆర్థికంగా విచ్ఛిన్నమైన పరిస్థితుల్లో ప్రధానిగా బాధ్యతలు చేపట్టి 1991 నుంచి 1996వరకు ప్రధానిగా పీవీ తన హయాంలో దేశంలో ఆర్థిక సంస్కరణలు ద్వారా ఊహించని మార్పులు తీసుకురావడం జరిగింది. భారత రాజకీయ చరిత్రలో విశిష్టవ్యక్తిగా, ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రిగా వారు చేసిన సేవలు మరువలేనివి, మరుపురానివి ఈరోజు రాజ్యసభలో చైర్మన్ పీవీకి భారతరత్న అవార్డు ప్రకటించినప్పుడు కాంగ్రెస్ సభ్యులు స్పందించకపోవడం కనీసం తమ సంఘీభావాన్ని హర్షాన్ని సైతం తెలియజేయక పోవడం ఆశ్చర్యాన్ని బాధను కలిగించిందన్నారు. కాంగ్రెస్‌లో కేవలం ఒక్క కుటుంబానికి ప్రాధాన్యత ఇవ్వాలన్న వారి కుత్సిత ఆలోచన వారి తప్పు, దేశ అభివృద్ధి కోసం కృషి చేసినటువంటి ఒక మహోన్నతుడు ఆయన పీవీ నరసింహారావుకి ఇటువంటి అవార్డు ప్రసాదించడం నిజంగా దేశ ప్రజలందరికి ముఖ్యంగా తెలుగు వారికి ఎంతో గౌరవం పీవీ చేసిన సేవల్ని స్మరిస్తూ వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ వారి సేవలు చిరస్మరణీయంగా నిలిపివేలా ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఇచ్చిన ఈగౌరవం చాలా మెచ్చుకోదగినదని తెలియజేస్తూ ప్రధానికి ధన్యవాదాలు తెలిపారు.

## నేషనల్ స్కిల్ కాన్‌క్లేవ్ ప్రారంభం

7వ పేజీ తరువాయి..

ట్రైనింగ్ ప్యాట్నర్, ట్రైనింగ్ సెంటర్లకు మంత్రి చేతుల మీదుగా పురస్కారాల ప్రదానం చేశారు ఏపీలో అత్యుత్తమ విధానాలే అమలు చేసేందుకు వియత్నాం, జర్మనీ దక్షిణ కొరియా సహాయల దేశాలు తిరిగాం అని తెలిపారు. గత 30-40ఏళ్ల కాలంలో నైపుణ్యరంగంలో చాలా మార్పులు చేర్పులు జరిగాయని తెలిపారు. అందుబాటులో ఉన్న వనరులను బట్టి అవకాశాలను సృష్టించాం అన్నారు. స్థానిక పరిశ్రమ అవసరాలను బట్టి నైపుణ్య శిక్షణకు ప్రాధాన్యత ఇవ్వడాన్ని వివరించారు.నైపుణ్యాభివృద్ధి సంస్థల ఎస్ సురేష్‌కుమార్ నైపుణ్యాభివృద్ధి పర్యావరణ వ్యవస్థ యొక్క సామర్థ్యాన్ని మెరుగుపరచడంలో పరిశ్రమ విద్యాసంస్థ ప్రభుత్వ సహకారం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పడం ద్వారా సందర్భాన్ని నిర్దేశించారు.డాక్టర్ వినోద్‌కుమార్ వి.అక్కడ అతను ఏపీలోని పారిశ్రామిక, కార్మిక శక్తి దృష్టాంతం గురించి వివరంగా చర్చించారు. ఈ సమావేశంలో భాగస్వామ్యమైన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు ఉపాధి, శిక్షణ శాఖ డైరెక్టర్ నవ్య ఏపీఎస్ఎస్‌డిసి ఎండీ ప్రభుత్వ ఎస్ సురేష్‌కుమార్, స్కిల్స్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ డిపార్ట్‌మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఏపీ ప్రభుత్వం స్కిల్స్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ డిపార్ట్‌మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ పోలా భాస్కర్, కమిషనర్ ఆఫ్ కాలేజియేట్ టెక్నికల్ ఎడ్యుకేషన్ ఏపీ డాక్టర్ వినోద్‌కుమార్ ఎండి సీఈవో ఏపీఎస్ఎస్‌డిసి డాక్టర్ ఏ రవిశంకర్ అయ్యన్నార్, కమిషనర్ విశాఖ పోలీసు, వివిధ రాష్ట్ర ప్రభుత్వ విభాగాల ప్రఖ్యాత నైపుణ్యాభివృద్ధి అభ్యాసకులు ప్రముఖ పరిశ్రమ నాయకులు హెచ్ఆర్ రిక్రూటర్లు విశ్వవిద్యాలయాల నుంచి ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పల్లెకు పోదాం ప్రచారం చేద్దాం కార్యక్రమం

7వ పేజీ తరువాయి..

పంచాయితీలలో ఈనెల 9,10,11తేదీల్లో లబ్ధిదారులను కలిసి పథకాలు వివరిస్తారు అని పేర్కొన్నారు. స్వచ్ఛభారత్ ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం క్రింద పక్కా ఇళ్ళు వంటి పథకాలు గురించి ప్రచారం చేస్తాం అన్నారు. మొత్తం 18రకాల కార్యక్రమాలు నిర్వహిస్తాం అని తెలిపారు. సంఘ్ పరివార్ పార్టీ బ్రాండ్ పేరిట కేంద్రం నాణ్యమైన బియ్యం రూ. 29కి వెనుకవ్వు రూ.60కి, గోధుమపిండి రూ.26కి ఇస్తున్నారు అని గుర్తు చేశారు అంగన్వాడీల ద్వారా బాలింతలకు నగదు ప్రోత్సాహకాలు ఇస్తున్నారని అన్నారు. రైల్వే జోన్ నిర్మాణానికి స్థలం కోసం రాష్ట్ర ప్రభుత్వం ముడసర్లోవ ముంపు ప్రాంతంలో ఉన్న స్థలాన్ని కేటాయించడం జరుగుతుందని అన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటి మాట్లాడుతూ పల్లెకు పోదాం (గావ్ ఛలో అభియాన్) కార్యక్రమం ద్వారా ఈనెల 9 10, 11వ తేదీలలో భీమిలి, శృంగవరం కోట నియోజకవర్గాలలో అన్ని గ్రామాలలో కూడా జిల్లాకు సంబంధించిన ప్రతి కార్యకర్త ఒకరోజు మొత్తం 24గంటల పాటు ఒక గ్రామంలో పర్యటించి అదే గ్రామంలో బస చేసి కేంద్ర ప్రభుత్వం పథకాలను ప్రజలకు వివరిస్తారని అన్నారు. కేంద్రప్రభుత్వం ఏపీకు అనేక పథకాల ద్వారా నిధులివ్వడం జరుగుతుందని ఒక విధంగా చెప్పాలంటే సుమారు 80శాతం రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం ఇచ్చే నిధుల తోనే నడుస్తుందని అన్నారు. కానీ ప్రచారం లేని కారణంగా ప్రజలకు కేంద్ర ప్రభుత్వమే నిధులు ఇస్తుందనే విషయం తెలియడం లేదు కావున ప్రతి భారతీయ జనతా పార్టీ కార్యకర్త గ్రామాలలో గల ప్రజలకు ఇస్తున్నట్టువంటి పథకాల గురించి నిధుల గురించి ఇంటింటికి వెళ్లి ప్రచారం చేస్తారని తద్వారా రానున్న ఎన్నికలలో ప్రజల మన్ననలను పొందే విధంగా కృషి చేస్తారని తెలిపారు. ఈసమావేశంలో బీజేపీ విశాఖ జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ డి వి ఎస్ ఎల్ అరుణకుమారి బీజేపీ జిల్లా మీడియా ప్యానలిస్ట్ సేనాపతి మహేష్ పాల్గొన్నారు.

## విశాఖ బీచ్‌లో వృద్ధురాలి ఆత్మహత్యాయత్నం!

విశాఖపట్నం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త

కన్నకొడుకులే ఆమెకు విలన్లలా మారారు. వచ్చే పింఛన్ మొత్తాన్ని లాగేసుకుంటూ నిర్లక్ష్యంగా చూస్తున్నారు. దీంతో ఇంకెందుకీ బతుకనుకుంటూ ఆమె విశాఖ బీచ్‌కు శుక్రవారం ఉదయం వచ్చి సముద్రంలో దూకి ఆత్మ హత్యాయత్నానికి పాల్పడ్డారు. సమీపంలో ఉన్న బీచ్ గార్డు పోలరాజు ఈ దృశ్యాన్ని చూసి తక్షణమే పరుగులు పెట్టి ఆమెను కాపాడారు. మర్రిపాలెం కు చెందిన సత్యవతి (60) రైల్వే పెన్షనర్.ఆమెకు ముగ్గురు కుమారులున్నారు. రెండో కొడుకు ఆఖరి కుమారుడు ఆమె నుంచి పెన్షన్ ఆశిస్తున్నారు. వృద్ధురాలి బాగోగులు పట్టించుకోవడం లేదన్నది ఆమె ఆవేదన ఈనేపథ్యంలో ఆత్మహత్యకు ప్రయత్నించారని కానిస్టేబుల్ రాజు ద్వారా విషయం తెలుసుకున్న రెడ్ క్రాస్ సంస్థ పెల్లర మేనేజర్ మురళి బీచ్ వద్దకు చేరుకున్నారు. తక్షణమే ఆమె పెద్ద కుమారుడు నారాయణను పిలిపించి కౌన్సెలింగ్ చేయించారు. మిగతా ఇద్దరు కొడుకులతో మాట్లాడించి మరోసారి అలా జరగకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. వృద్ధురాలి ప్రాణాల్ని కాపాడిన బీచ్ గార్డు స్థానిక పోలీసులకు రెడ్ క్రాస్ విశాఖ నిర్వాహకులు సత్యవతి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## టిస్లా కంపెనీకి ప్రత్యేక రాయితీలు లేవు

7వ పేజీ తరువాయి..

ఆటోమోటివ్ టెక్నాలజీ (ఎఎటి)తో కూడిన త్పాదనలకోసం ప్రభుత్వం ఉత్పత్తితో ముడిపడిన రెండు ప్రోత్సాహక పథకాలను (పిఎల్ఎ)లను రూపొందించినట్టు తెలిపారు. ఎఎటితోపాటు దేశంలో అడ్వాన్స్‌డ్ కెమిస్ట్రీ సెల్ (ఎసిసి) బ్యాటరీల ఉత్పాదనను కూడా పిఎలః స్కీమ్‌లో చేర్చినట్టు చెప్పారు. నేషనల్ ప్రోగ్రామ్ ఆన్ అడ్వాన్స్‌డ్‌కెమిస్ట్రీ సెల్స్ (ఎసిసి) బ్యాటరీ స్టోరేజి కార్యక్రమం కింద ఈ రంగంలో దేశీయంగా ఎసిసి బ్యాటరీలను ఉత్పత్తిని ప్రోత్సహించే లక్ష్యంతో 2021 మే 12న ప్రభుత్వం ఉత్పత్తితో ముడిపడ్డ ప్రోత్సాహక పథకాన్ని ప్రకటించింది. దీనికోసం 18వేల 100 కోట్ల రూపాయలను బడ్జెట్‌లో కేటాయించింది. దేశంలో 50 గిగావాట్‌అవర్స్ (జిడబ్ల్యుహెచ్) సామర్థ్యం వరకు ఎసిసి బ్యాటరీల ఉత్పత్తి సామర్థ్యాన్ని స్థాపించడం ఈ పథకం ఉద్దేశ్యమని మంత్రి పేర్కొన్నారు. ఇక ఆటోమొబైల్ ఆటో విడిభాగాల పరిశ్రమ కోసం 2021 సెప్టెంబర్ 15న ఉత్పత్తితో ముడిపడ్డ ప్రోత్సాహక పథకం (పిఎల్ఐ)ని ప్రభుత్వం ఆమోదించింది. దీనికోసం 25 వేల 938 కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయింపు జరిగింది. దేశంలో ఎలక్ట్రిక్ వాహనాలు వాటి విడిభాగాలతోపాటు అత్యంత అధునాతన ఆటోమోటివ్ టెక్నాలజీ ఉతత్పాదనలను ప్రోత్సహించడం ఈ పథకం లక్ష్యం. అయితే ఈపిఎల్ఐ స్కీంకోసం కంపెనీల నుంచి దరఖాస్తుల స్వీకరణకు తుది గడువు ముగిసిపోయిందని మంత్రి వెల్లడించారు. అడ్వాన్స్‌డ్ కెమిస్ట్రీ సెల్ బ్యాటరీ స్టోరేజి కార్యక్రమం కింద ఈ ఏడాది జనవరి 24న ప్రకటించిన పిఎల్ఐ పథకానికి ఆసక్తిగల కంపెనీల నుంచి రిక్వెస్ట్ ఫర్ ప్రపోజల్స్‌ను ఆహ్వానించడం జరిగింది. దీనికి అమెరాకికు చెందిన టిస్లా కంపెనీ కూడా ఆర్ఎఫఫసి పంపించవచ్చని భారీపరిశ్రమల శాఖ సహాయ మంత్రి పేర్కొన్నారు.

## రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు క్రెడిట్ గ్యారంటీ...

రైతు ఉత్పతిత్తిదారుల సంఘాల(ఎస్‌పిఓ)ను ప్రోత్సహించే ఉద్దశంతో కేంద్ర ప్రబుత్వం అమలు చేస్తున్న క్రెడిట్ గ్యారంటీ స్కీం కింద ఆంధ్రప్రదేశ్‌లో 406 రైతు ఉత్పత్తిదారుల సంఘాలు (ఎఫ్‌పిఒ) రిజిస్టర్ అయినట్లుకేంద్ర వ్యవసాయరైతు సంక్షేమ శాఖ మంత్రి అరుజన్ ముండా వెల్లడించారు. రాజ్యసభలో శుక్రవారం వి.విజయసాయిరెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా బదులిస్తూ ఈ ఏడాది జనవరి 31నాటికి దేశవ్యాప్తంగా 7906 రైతు ఉత్పత్తిదారుల సంగాలు ఈ పథకం కింద రిజిష్టర్ అయినట్టు తెలిపారు. ఉత్తరప్రదేశ్ మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, బీహార్, రాజస్తాన్, ఒడిశా రాష్ట్రాల తర్వాత అత్యధిక ఎస్‌పిఒ (ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్స్) రిజిస్టర్ అయిన రాష్ట్రాల జాబితాలో ఎపి ఏడవ స్థానంలో ఉందన్నారు. రూ.4496కోట్లబడ్జెట్‌తో 2019-20 నుంచి 2023-2024 వరకు ఐదేళ్ల కాలానికి రైతు ఉత్పత్తిదారుల సంఘాల ఏర్పాటు ప్రోతా స్సహం పథకం ప్రారంభించినట్టు మంత్రి తెలిపారు.2023 డిసెంబర్ 31 నాటికి దేశవా ్యప్తంగా 10 వేల రైతు ఉత్పత్తిదారుల సంఘాలు ఏర్పాటు ప్రోత్సాహం పథకం అమలు చేస్తున్న ఏజెన్సీలకు రూ.1054.56కోట్లువిడుదల చేసినట్టు మంత్రి తెలిపారు. గత రెండు ఆర్థిక సంవత్సరాల్లో 66 శాతానికి మించి 7960 రైతు ఉత్పత్తిదారుల సంఘాలు ఏర్పాటైనట్టు మంత్రి పేర్కొన్నారు.

## గిరిజన మనుగడ.. భవిష్యత్తు గిరి గ్రామాల్లో ఉండాలంటే నారా చంద్రబాబు నాయుడు నాయుడు సిఎం కావాలి : మాజీ మంత్రి మణికుమారి



పాడేరు,ఫిబ్రవరి9,ప్రభాతవార్త

ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో కొట్టగుల్లి సుబ్బారావు అధ్యక్షతలో పాడేరు మండలం గుడివాడ గ్రామం, లోచలిపుట్టు గ్రామంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిదిగా మాజీ మంత్రి మత్స్యరాస మణికుమారి మాట్లాడుతూ రేపు మన గిరి జన మనుగడ గ్రామాల్లో భవిష్యత్తు మనుగడ ఉండా లంటే నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేసుకోవాలని, ఈ ఎన్నికలు తెలుగుదేశం, జనసేన ప్రభుత్వం గెలిపించాలను కోరుతూ సైకో పాలన అంతం చేస్తే తప్ప ఈ రాష్ట్రానికి మోక్షం లేదన్నారు. జగన్ పాలనలో ఏపీలో నిత్యావసరాల ధరలు విపరీతంగా పెరిగిపోయాయనీ, ఐదేళ్ళలో ఒక్కొక్క కుటుంబం మీద ఈ ధరల భారం 8 లక్షలు అయ్యింది. మరి బటన్ నొక్కుడు కార్యక్రమాల్లో ఒక్కో కుటుంబానికి 8 లక్షలు ఇచ్చాడా ఈ జగన్ రెడ్డి అని మాజీ మంత్రి విమర్శించారు. వైఎస్సార్ ప్రభుత్వం ఏర్పాటు తర్వాత స్పెషల్ స్టేటస్, స్పెషల్ రైల్వే జోన్ తెస్తానని చెప్పిన ఈ జగన్మోహన్ రెడ్డి ఇంతవరకు మాట నిలబెట్టుకోలేదు. ఇంతవరకు ఆంధ్ర రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసినటువంటి సైకో ముఖ్యమంత్రి ప్రజలందరూ కూడా తెలుగుదేశం పార్టీకి మద్దతు తెలపాలని కొట్టగుల్లి సుబ్బారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా మాజీ జెడ్పీ చైర్మన్ కాంతమ్మ, మాజీ ఎంపీపీ ముత్యాలమ్మ, మాజీ సర్పంచ్ పిన్న దొర, ఎన్టీఆర్ సంఘ అధ్యక్షులు పూసర్లగోపి, వార్డ్ మెంబర్ అమరావతి, వార్డ్ మెంబర్ కొంతల గంగమ్మ, టీఎన్ఎస్ఎఫ్ వినోద్, కిముడు ఈశ్వరమ్మ, శీతక్క, మాధవి, మనీ, రత్నాలమ్మ, గూడెపు పార్వతమ్మ, వర్తనప్పలకొండ, గ్రామ పెద్దలు తెలుగింటి ఆడపడుచులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం కోసం ఆశ కార్యకర్తలు నిరసన

నర్సీపట్నం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త




తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని శుక్రవారం నర్సీపట్నంలో ఆశా కార్యకర్తలు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఆర్డీవో కార్యాలయం నుంచి ర్యాలీగా ఎన్టీఆర్ స్టేడియం వరకు చేరుకున్నారు. అనంతరం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి అడిగర్ల రాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆశా కార్యకర్తల న్యాయమైన సమస్యలను పరష్కరించకపోగా, ఆశలపై నిర్బంధం విధించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మహిళా కార్మికులని చూడకుండా తిప్పుతూ కనీసం మంచినీళ్లు ఇవ్వకుండా అనేక ఇబ్బందులకు గురి చేశారన్నారు. ఇప్పటికైనా ఆశల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ నాయకులు అరుణ, ఘనలక్ష్మి, రమణి, వరలక్ష్మి, రేవతి, అమ్మాజి తదితరులు పాల్గొన్నారు.

## సీఎస్ఆర్ కింద ట్రాఫిక్ విభాగానికి 32 బైకులు, క్రేన్ అందజేత

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ మహానగరంలో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని సమర్థవంతంగా నిర్వహించదానికి పోలీస్‌ప కమిషనర్ రవిశంకర్ అన్ని శాఖల భాగస్వామ్యంతో ముందుకు వెళ్తున్నారు. ఈ మేరకు పలు ప్రైవేట్ సంస్థలు కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా నగర ట్రాఫిక్ విభాగానికి అవసరమైన వాహనాలు, ఇతర సామగ్రి సమకూర్చుతున్నారు. ఆ ప్రయత్నంలో భాగంగానే విశాఖలో ఉన్న అర్చేల్లర్ మిట్టల్ అండ్ నిప్పం స్టీల్ ప్రైవేట్ లిమిటెడ్ పోలీస్ కమిషనర్‌ని కలిసి సీఎస్ఆర్ క్రింద 32 మోటార్ సైకిళ్లను, ఒక క్రేన్‌ను అందించారు. ఈ సందర్భంగా సీపీ రవిశంకర్ మాట్లాడుతూ సీఎస్ఆర్ క్రింద 32 మోటార్ సైకిళ్లను, ఒక క్రేన్‌ను అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. మోటార్ సైకిళ్లకు అదనంగా డిస్ప్లే బోర్డులు ఇవ్వడం, ట్రాఫిక్ నిబంధనలు పాటించమని చెప్పడానికి చాలా బాగా పనిచేస్తాయన్నారు. ప్రముఖ నగరాలలో కూడా ట్రాఫిక్ మోటార్ సైకిళ్లకు లేదని, ఎవరైనా ట్రాఫిక్ నిబంధనలు పాటించక పోతే సదరు ఫోటోలను పోలీస్ వాట్స్ అప్ నంబరు 9493336633కు పంపగలరనీ, వారిపై తగుచర్యలు తీసుకోబడతాయన్నారు. జిల్లా కలెక్టర్ మల్లికార్జున మాట్లాడుతూ ట్రాఫిక్ పోలీసులు సహాయంతో రోడ్డు ప్రమాదాలలో మృతుల సంఖ్య చాలా వరకూ తగ్గించగలిగామన్నారు. అర్చేల్లర్ మిట్టల్ అండ్ నిప్పం స్టీల్ ప్రైవేట్ లిమిటెడ్‌కు అభినందనలు తెలిపారు.

## రాష్ట్ర వ్యాప్తంగా 9న నుంచి 16న మాప్ అప్ డే జరిగే జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం

పీఎం పాలెం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త



రాష్ట్ర వ్యాప్తంగా 9న నుంచి 16న మాప్ అప్ డే జరిగే జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం భాగంగా విశాఖ పట్నం జిల్లాలో గల 1నుండి 19సం.ల వయసు గల బాల బాలికలకు అనగా అంగన్వాడి, ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేటు పాఠశా లలు, కళాశాలలో చదివే విద్యార్థులకు, కౌమార బాల బాలికలకు నులిపురుగుల నిర్మూలన నిమిత్తం ఆల్బెండజోల్ మాత్రలను ఉచితంగా ఇస్తారు. ఈ మాత్రలను 1 సంవత్సరం నుండి రెండు సం.ల వయసు గల పిల్లలకు సగము మాత్రను నీటిలో కరిగించి త్రాగించాలని రెండు నుండి మూడు సం.ల వయసు గల పిల్లలకు పూర్తి మాత్రను నీటిలో కరిగించి త్రాగించాలని మూడు నుండి పంతొమ్మిది సంవత్సరముల వయసు గల వారికి పూర్తి మాత్రను మధ్యాహ్నం భోజనం చేసిన అర గంట తరువాత చప్పరించేటట్లు చూడాలని ఈ మేరకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. జాతీయ నులిపురుగుల నిర్మూలన దినం గురించి ప్రాముఖ్యత ను, అవశ్యకతను వివరంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి పి.జగదీశ్వరరావు, ఆర్‌బిఎస్‌కె ప్రోగ్రాం అధికారి డా.ప్రశాంతి తెలిపారు. ఈ మాత్ర వలన ఎటువంటి దుష్పరిణామాలు కలుగవని, పిల్లల మానసిక, శారీరక పెరుగుదల, రోగనిరోధక శక్తిపిరుగుదల, రక్తహీనత తగ్గుట తెలియజేయడమైనదని 9న జరిగే కార్యక్రమంలో ఈ మాత్రను తప్పక వేసుకోవాలని డివోర్మింగ్ చేయబడని పిల్లలకు 16న తప్పకుండ వేసుకోవలసిందిగా విజ్ఞప్తి చేయడమైనదని ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు విద్యాశాఖా, మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖల సహకారంతో నిర్వహించనున్నామని తెలిపారు.

## విశాఖ-కర్నూలు హైస్పీడు కారిడార్ ప్రాజెక్టుకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వాలి

విశాఖపట్నం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త ప్రతినిధి

విభజన చట్టంలో భాగంగా విశాఖ-కరూ ్నల్ హైస్పీడ్ కారిడార్‌ను వయా కడప మీదుగా బెంగుళూరుకు పొడిగించాలని, దీనిపై వెంటనే పరిశీలించి పూర్తిచేసి ఈ ప్రాజెక్టు సాకారం అయ్యేలా విధంగా చర్యలు తీసుకోవాలని ప్రధాని మంత్రి నరేంద్ర మోదీని సీఎం జగన్మోహన్ రెడ్డి కోరారు. ప్రధాని మంత్రి మోదీని గురువారం సీఎం జగన్ ఢిల్లీ కలిసి పలు అంశాలపై చర్చించారు. ఇరువురు సమావేశంలో రాష్ట్రంలో పలు పెండింగ్ ప్రాజెక్టులతోపాటు విశాఖకు సంబంధించిన పలు అంశాలను సీఎం ప్రస్తావించారు. కడప-పులివెందుల-ముదిగుబ్బ -సత్యసాయి ప్రశాంతి నిలయం -హిందూపూర్ కొత్త రైల్వేలైన్‌ను దీంట్లో భాగంగా చేపట్టాలని సీఎం కోరారు. ఈ ప్రాజెక్టు వల్ల వెనుకబడిన రాయలసీమ ప్రాంతానికి కనెక్టివిఈ ఏర్పడుతుందన్నారు. విశాఖ మెట్రో రైల్ ప్రాజెక్టుకు వీలైనంత త్వరగా ఆమోదం తెలిపాలని ప్రధానిని సీఎం కోరారు. విశాఖ నగరాన్ని భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయంతో అనుసంధానించేలా ప్రతిపాదించిన భోగాపురం, భీమిలి, రుషికొండ, విశాఖ పోర్టునలు కలిపే 55 కిలోమీటర్ల ఆరు లైన్ల రహదారికి తగిన సహాయ సహకారాలు అందిచాలని సీఎం విజఞప్తి చేశారు.

## ఎంవివి పాదయాత్రకు నిరాజనాలు పలికిన తూర్పు నియోజకవర్గం ప్రజలు

విశాఖపట్నం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త

విశాఖ తూర్పు నియోజకవర్గంలో విశాఖ పార్లమెంట్ సభ్యులు, వైసీపీ సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ పాదయాత్రకు ప్రజలు నిరాజనాలు పలుకుతున్నారు. 35వ రోజు శుక్రవారం విశాఖ 19, వార్డుల్లో జనంలో జనం కోసం 35వ రోజుకు చేరింది. స్థానిక జీవీఎంసీ 19వ, 22వ వార్డులో జాలరిపేట, సిద్ధార్థ నగర్, న్యూ రేసవానిపాలెం శివనందపురం, ప్రాంతాలలో వార్డుల వైసీపీ ఇంచార్జిలు పీతల గోవింద్ సూరాడ వెంకటలక్ష్మిదాస్‌తో కలిసి పాదయాత్రగా ప్రతిగడపగడపకు వెళ్లి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎంపీ ఎంవివి ఇంటింటికి వెళ్ళి ఇప్పటివరకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ ఈసందర్భంగా స్థానిక జీవీఎంసీ 19వ వార్డు జాలరీపేటలో జి అమ్మోర్ నూకరత్నం ఇంట్లో మధ్యాహ్నం భోజనం చేసి పర్యటించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అర్హులైన ప్రతి ఒక్కరికి కూడా సంక్షేమ పథకాలు అందించారని, కుల మత విచక్షణ లేకుండా కూడా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు వంద శాతం అందించిన ఘనత వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి దక్కుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో వార్డు వైసీపీ ఇంచార్జి సూరాడ దాస్, వాడామోదలు గణేష్, 19వ వార్డు గ్రామ పెద్దలు తెడ్డ పరసన్న, పూజారి సత్త్యయ్య, పీతల మమేష్, శశికళ, కె పద్మావతి , శ్యాం, అప్పలరాజు, ఈశ్వరరావు నాగమణి పలు కార్పొరేషన్ డైరెక్టర్లు చైర్మన్లు వివిధ అనుబంధ సంఘాల నాయకులు , గ్రామపెద్దలు పార్టీ శ్రేణులు మహిళలు పాల్గొన్నారు.

## వైసీపీకి మరో ఛాన్సిస్తే రాష్ట్రం అధోగతి

విశాఖపట్నం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త

జనసేన పార్టీ సిద్ధంతాలను అధినేత పవన్ కళ్యాణ్ పోరాటపటిమను ప్రజల్లోకి తీసుకుని వెళ్లి పార్టీన గెలిపించి పవన్ కళ్యాణ్ ను సీఎం చేద్దామని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొణదెల నాగబాబు అన్నారు. వైసీపీకి మరో ఛాన్సిస్తే రాష్ట్రం అధోగతి పాలవ్వడం ఖాయమన్నారు. శుక్రవారం మాడుగుల మండలం ఘాట్ రోడ్డ జంక్షన్‌లో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు పంచకర్ల రమేష్ బాబు, మాడుగుల నియోజకవర్గం సమన్వయకర్త రాయపురెడ్డి కృష్ణ ఆధ్వర్యంలో జన సైనికుకలతో ఆతీ ్మయ సమావేశంలో నాగబాబు మాట్లాడుతూ టిడిపి, జనసేన పొత్తులో ఎవరికి సీటు కేటాయించిన గెలుపే లక్ష్యంగా కృషి చేయాలన్నారు. వైసీపీ ప్రభుత్వానికి రానున్న ఎన్నికలలో ప్రజలే బుద్ధి చెప్పారన్నారు. రోడ్లు రిజర్వాయర్లు వంటి ప్రజల అవసరాలను గాలికొదిలేసిన ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు ఓట్లు అడగడానికి వస్తే తగిన బుద్ధి చెప్పాలని వైసీపీకి సమిష్టిగా పనిచేసే విజయం సాధించాలన్నారు. మాడుగుల నియోజకవర్గంలో సమస్యలను నాగబాబు దృష్టికి రాయపురెడ్డి రెడ్డి కృష్ణ తెచ్చారని రమేష్‌బాబు అన్నారు. సొంత చెల్లి తల్లి ఇద్దరూ వైసీపీ ప్రభుత్వం పోవాలని కోరుతున్నారంటే జగన్మోహన్‌రెడ్డి పాలన ఎంత ఘోరంగా ఉందో ముఖ్యమంత్రి గ్రహించాలన్నారు. మాడుగుల మండలం ఘాట్ రోడ్ జంక్షన్లో జనసేన పార్టీ ఆత్మీయ కలయిక పేరిట ఇంత మంచి కార్యక్రమం ఏర్పాటు చేసిన రాయపురెడ్డి కృష్ణను నాగబాబు పర్యటన జనసైనికుల్లో జోష్ నింపింది. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పంచకర్ల రమేష్‌బాబు సుందరపు విజయ్ కుమార్, సుందరపు సతీష్‌కుమార్ వీర సురేఖ, గుమ్మడి శ్రీరామ్ గట్రెడ్డి శివాజీ, గొర్రుపోటు రామ్మూర్తి నాయడు, గంటల వరమామూర్తి, జెర్రిపోతుల నానాజీ, చంద్రరావు, నాలుగు మండలాల నుంచి జనసేన పార్టీ అధ్యక్షులు జనసేన నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్ర క్రీడాకారులకు సౌకర్యాలు కల్పించండి

విశాఖపట్నం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త

గ్రామీణ పట్టణ ప్రాంతాలలో క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆడాదాం ఆంధ్ర క్రీడల పోటీలను విశాఖ నగరం వేదకగా నిర్వహించడం జరుగుతుందని జీవీఎంసీ అదనపు కమిషనర్ కె ఎస్ విశ్వనాధన్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన ఆంధ్ర మెడికల్ కాలేజీ గ్రౌండ్ లో క్రీడలకు సంబంధించి ఏర్పాటు చేస్తున్న పనులను పరిశీలించారు. ఈసందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ ఈనెల 9 నుంచి 13వ తేదీ వరకు విశాఖ నగర వేదికగా ఆడుదాం ఆంధ్ర పోటీలలో పాల్గొనేందుకు విచ్చేయుచున్న క్రీడాకారులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని సదుపాయాలను ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత ్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుంచి ఎందరో క్రీడాకారులు నగరానికి వస్తునందున వారికి స్వాగతం బోర్డులతో పాటు సదుపాయాలకు సంబంధించిన సూచిత బోర్డులు, హోర్డింగులు బిల్ బోర్డులు ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని అలాగే క్రీడాకారులకు త్రాగునీరు. పారిశుధ్యం విద్యుత్తు సదుపాయం మొదలైన వాటిని ఏర్పాటు చేయాలని మహిళా క్రీడాకారుల కొరకు ఆంధ్ర యూనివర్సిటీ మహిళా హస్టల్ లో ఏర్పాటు చేసిన వసతులలో ఎటువంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు చేపట్టాలని జోనల్ కమిషనర్ బంటు సన్యాసినాయుడును ఆయన ఆదేశించారు. ఈ పర్యటనలో పట్టణ ప్రణాళిక అధికారి సురేష్‌కుమార్, ప్రధాన వైద్య అధికారి డాక్టర్ నరేష్‌కుమార్, ఏ ఎం ఓ హెచ్ డా రాజేశ్, తాగునీటి విభాగం కార్యనిర్వాహక ఇంజనీర్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు 2023 రాష్ట్ర స్థాయి ఫైనల్ పోటీలు

7వ పేజీ తరువాయి..

కోరకు ఫ్రాంచైజులు సిఎస్‌కె ఏసిఏ, ప్రోఖబాడీ,బ్లాక్ హెక్స్ వాలిబాల్, శ్రీకాంత్ సింధు బ్యాంట్మెంటన్ అకాడమి,ఖో-ఖో, అసోసియేషన్ విశాఖపట్నం విచేస్తున్నారు అని తెలిపారు. మన ముఖ్యమంత్రి జగనన్న ప్రారంభించిన ఈ పోటీలు మళ్లీ జగనన్న చేతలు మీదనే ముగియబోతున్నాయి. సుమారు 45రోజుల పాటు నిర్వహించిన ఈ పోటీలను క్రీడాకారులు నుంచే కాకుండా ఉత్సాహం ఉన్న సామాన్యుల నుంచి కూడా చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈకార్యక్రమంలో ఇండియన్ క్రికెట్ ప్లేయర్ భరత్, శాప్ చైర్మన్ బైరెడ్డి సిదార్థ రెడ్డి, విశాఖ మేయర్ గొలగాని హరివెంకటకుమారి, శాసనమండలి సభ్యురాలు వరుదు కళ్యాణి ప్రిన్సిపాల్ సెక్రటరీ ప్రాద్యుమ్న, విశాఖ జిల్లా కలెక్టర ఎ. మల్లికార్జున, శాప్ విజిఎండి ధ్యాన్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## కొరుప్రోలులో భారీ చోరీ

### తాళాలు వేసున్న ఇంటికి కన్నం వేసిన దొంగలు -పదకొండు తులాల బంగారు ఆభరణాలు, ఇరవై తులాల వెండి, అరవై వేలు నగదు మాయం

నక్కపల్లి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త



మండలంలోని కొరుప్రోలు గ్రామంలో భారీ చోరీ జరిగింది. తాళాలు వేసినవి వేసినట్లుండగానే ఎవరూ లేని సమయం చూసి దొంగలు హస్తలాఘవం చూపించారు. వివరాల్లోకి వెళితే కొరుప్రోలు గ్రామం బిసి కాలనీకి చెందిన పినపాత్రుని నాగలక్ష్మి రెండు రోజుల క్రితం తన బంధువుల ఇంటికి విశాఖపట్నం వెళ్ళింది. శుక్రవారం సాయంత్రం ఇంటికి వచ్చి చూసేసరికి వేసిన గేటు తాళం వేసినట్లుగానే ఉండగా, లోపలి గదికి వెళ్ళే తాళాలు పగలగొట్టబడి ఉన్నాయి. లోపలికి వెళ్ళి చూడగా బీరువా తాళాలు తెరచి ఉండగా అందులో చీటీ పాడి పెట్టిన అరవైవేల రూపాయల నగదు, మూడున్నర తులాల నక్లెస్, మూడున్నర తులాల నల్లపూసలు, మూడుతులాల రెండు చైనులు, అరతులం ఉంగరం, అరతులం చెవిదిద్దులు, ఇరవై తులాల వెండి వస్తువులు కనపడలేదని నాగలక్ష్మి తెలిపారు. వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వడంతో అనకాపల్లి నుండి క్రైం సబ్ ఇన్స్‌పెక్టర్ నరసింహారావు బృందం వచ్చి ఘటనాస్థలిని పరిశీలించారు. ఎస్.రాయవరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## వెలుగు కిరణం సిసి సత్యం : ఎపిఎం స్వామి



### సిసి సత్య నారాయణకు సన్మానం

ఎటపాక, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త

సిసి సత్య నారాయణ సేవలు అమోఘం అని, వెలుగు కిరణం అని వెలుగు ఏపి ఎం స్వామి పేర్కొన్నారు. శుక్రవారం ఎటపాక వైటీసిలో సిసి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎపిఎం మాట్లాడుతూ గత 3సం.గా మండల సమాఖ్యలో బాధ్యతలు నిర్వహించి బదిలీపై వెళ్లడం బాధాకరం అన్నారు. క్లస్టర్ సిసిగా బాధ్యతలు చేపట్టి తన క్లస్టర్ సభ్యులకు కాకుండా మండలంలోని అన్ని క్లస్టర్‌లకు తమ సేవాలని అందించారన్నారు. మండల సమాఖ్యలో ఎపిఎంకీ అండగా ఉంటూ సూచనలు సలహాలు ఇచ్చారన్నారు. మండల సమాఖ్య సిబ్బందితో పలు సహకారాలు అందించి అభివృద్ధి పదంలో ముందుకు సాగేందుకు ఎపిఎంకీ అండగా ఉంటూ ముందుకు సాగారన్నారు. అంతేకాకుండా కార్యాలయ సిబ్బంది, వివోఏలతో సన్నిహితంగా ఉంటూ, వారికి గ్రామ సమాఖ్యలో ఏ అవసరం వచ్చిన తక్షణమే స్పందించి వారికి ఆన్లైన్ సమస్య లేదా రికవరీ సమస్యలకు పరిష్కార మార్గం చూపారన్నారు. తోటి క్లస్టర్ సభ్యులకు ప్రతి విషయంలోను ధైర్యాన్ని నింపుతూ ఉండేవారని గుర్తు చేశారు. అనంతరం వివోఏలు శాలువ కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఎంఎస్ లీడర్ శ్రీలత, సిసిలు క్రిష్ణవేణి, నాగేశ్వరావు, లక్ష్మి నారాయణ, సివో సాయి, ఎంఎస్ఏ సౌజన్య, వివోఏలు తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసి డీఎస్సీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలి

### ఆదివాసి స్పెషల్ డీఎస్సి నోటిఫికేషన్ జారీ చేయాలి -ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.బాలదేవ్





అరకులోయ, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఐటీడీఏ పరిధిలో ఆదివాసి డీఎస్సీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి శిక్షణ ఇవ్వాలని, అలాగే ఆదివాసి స్పెషల్ డిఎస్సి నోటిఫికేషన్ జారీ చేయాలని ఆదివాసి గిరిజన సంఘం అల్లూరి సీతారామరాజు జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.బాలదేవ్ మాట్లాడుతూ పాడేరు ఐటీడీఏ పరిధిలో ఆదివాసీ డిఎస్సీ అభ్యర్థులు వేల సంఖ్యలో ఉన్నారని, డీఎస్సీ నోటిఫికేషన్ రావడంతో శిక్షణ కేంద్రాలకు లక్షలాది రూపాయలు ఖర్చు చేసి అప్పుల పాలవుతున్నారన్నారు. పాడేరు ఐటిడిఏ ఆధ్వర్యంలో అరకువేలి, పాడేరు, చింతపల్లి కేంద్రాల్లో ఆదివాసి డీఎస్సీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో ఆదివాసి నిరుద్యోగులకు శిక్షణ ఇచ్చి తోడ్పాటు అందించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ డీఎస్సీ నోటిఫికేషన్‌కు అను సంధానంగా ఆదివాసి స్పెషల్ డిఎస్సి నోటిఫికేషన్ జారీ చేయాలని, పాడేరు ఐటీడీఏ పరిధిలో గిరిజన సంక్షేమ శాఖ మండల ప్రజా పరిషత్ పాఠశాలల్లో 800 పైగా ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ఆదివాసి స్పెషల్ డిఎస్సి ద్వారా వాటిని భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన డీఎస్సీ 6,100 పోస్టుల్లో ఉమ్మడి విశాఖపట్నం జిల్లాకు ఎస్జిటి 101 స్కూల్ అసిస్టెంట్ 133 టీజీటీ 95 పోస్టులు కేటాయించినట్టు ప్రచారం జరుగుతుందన్నారు. పాడేరు ఐటీడీఏ పరిధిలో ఆదివాసిలకు ఎన్ని ఉపాధ్యాయ పోస్టులు అనేది స్పష్టతలేదని, గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో ఎస్జీటీ ఉపాధ్యాయ పోస్టులు ఎన్ని కేటాయించారో స్పష్టత లేక గందరగోళాలకు ఆదివాసి డీఎస్సీ అభ్యర్థుల గురవుతున్నారని తక్షణమే స్పష్టంగా ప్రకటన చేయాలన్నారు. ఆదివాసి స్పెషల్ డిఎస్సి నోటిఫికేషన్ జారీ చేసి 800 పైచిలుకు ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని ఆదివాసి డిఎస్సి అభ్యర్థులకు ఉచిత శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో బోధించాలని ఆదివాసి గిరిజన సంఘం డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆదివాసి గిరిజన సంఘం అరకువేలి మండల అధ్యక్షులు జి.బుజ్జి బాబు మండల ఉపాధ్యక్షులు పి.నానిబాబు, మండల సహాయ కార్యదర్శి కే.బుజ్జిబాబు పాల్గొన్నారు.

## లాంగ్ టర్మ్ ఇంటెన్‌షిప్స్ కొరకు అవగాహన సదస్సు

అరకులోయ, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త



అరకులోయ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశా లలో ఫైనల్ ఇయర్ విద్యార్థులకు ఆంధ్ర యూనివర్సిటీ ఉత్తర్వులు మేరకు ఫిబ్రవరి 16 నుండి మే 15వ తారీకు వరకు లాంగ్ టర్మ్ ఇంటర్న్ షిప్ ఉంటుందని కళాశాల ప్రిన్సిపల్ డా.సిహెచ్.రామకృష్ణ తెలిపారు. శుక్రవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఫైనలియర్ విద్యార్థినులు అందరూ కచ్చితంగా ఇంటెన్‌షిప్ శిక్షణ తరగతులకు తప్పక హాజరుకావాలని సూచించారు. కళాశాలలో ఉన్న అధ్యాపకులు మెంటార్లుగా వ్యవహరించి విద్యార్థుల ప్రగతిని అంచనా వేస్తారని, తద్వారా జాబ్ డ్రైవ్ ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు అవకాశం ఉంటుందని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ చక్కటి అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ పట్టాసి చలపతిరావు, అధ్యాపకులు డా.బలరాం, డా.మురళి, డా.సుభాన్, ప్రసాద్, డా.స్వర్ణలత, డా.లక్ష్మి, దివ్య మౌనిక, ప్రణీత, రోజా రాణి, అన్నపూర్ణ, లాలి కుమారి, సంధ్య, బోధనేతర సిబ్బంది గోపాలకృష్ణ, సునీల్, సుందర్‌రావు, రిచా, చంటిబాబు, ఫైనలియర్ విద్యార్థులు పాల్గొన్నారు.

## పోలింగ్ బూత్ ఏజెంట్‌లతో సమావేశం నిర్వహించిన కె.కె రాజు

విశాఖపట్నం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గంలో 53వ వార్డుకు సంబంధించిన పోలింగ్ బూత్ ఏజెంట్లు, ముఖ్య నాయకులతో పంజాబ్ హోటల్ జంక్షన్ 53వ వార్డు పార్టీ కార్యాలయం దగ్గర 53వ వార్డు కార్పొరేటర్ బర్కత్ అలితో కలిసి విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కృష్ణారావు మాస్టర్, జెసిఎస్ మండల కన్వీనర్ అమర్ రెడ్డి, సీనియర్ నాయకులు షేక్ బాబ్జి, హనుమంత్, రామలక్ష్మి, జ్ఞానేష్,సుశీల, ఝాన్సీ, సుజాత, ఆదిలక్ష్మి, షేక్ నభి, సత్యారావు, భార్గవ్, సంపత్, భాను, చిన్న, బాలాజీ, జోష్నా, జయలక్ష్మి, ఆలీ, ఆన్సర్ వల్లి, గిరీష్, శ్రీదేవి, రాజారావు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు కశింకోటలో శ్రీగౌరీ పరమేశ్వరుల ఉత్సవం

కశింకోట,ఫిబ్రవరి 9, ప్రభాతవార్త



నేడు కశింకోట శ్రీగౌరీ పరమేశ్వరుల మహోత్సవం జరపడానికి ఉత్సవ కమిటీ సభ్యులు అన్ని ఏర్పట్లు చేసినట్లు తెలిపారు.గత 65 సంవత్సరాల నుంచి కశింకోటలో ప్రతీఏటా ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ఈ ఉత్సవం నిర్వహిస్తున్నారు.జిల్లాలోనే అతి పెద్ద ఉత్సవంగా నిర్వహిస్తారు. కశింకోట శ్రీగౌరీపరమేశ్వరుల ఉత్సవం అంటే జిల్లా నాలుమూలల నుంచి బందువులు,భక్తులు పాల్గొని శ్రీగౌరీపరమేశ్వరుల దర్శన ప్రాప్తి పొందుతారు.ఈ సంధర్భంగా గ్రామంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తారు.అలాగే స్టేజి ప్రోగ్రాలు కూడా ఏర్పాటు చేసారు.శనివారం ఉదయ నుంచి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.అనంతరం మద్యాహ్నం నుంచి శ్రీగౌరీపరమేశ్వరుల ఉత్సవ విగ్రహాలను గ్రామ పురవీధుల గూండా ఊరేగింపు కార్యక్రమం నిర్వహించి స్థానిక శారదానదిలో నిమజ్జన కార్యక్రమం నిర్వహిస్తారు.ఘనంగా శ్రీగౌరీపరమేశ్వరుల సారె ఊరేగింపు.. శ్రీగౌరీపరమేశ్వరుల మహోత్సవం సంధర్భంగా శుక్రవారం కశింకోటలో అమ్మవారి సారె ఊరేగింపు ఘనంగా నిర్వహించారు.మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి పసుపు,కుంకుమ సారె,చీర,రవికలు,పిండివంటలు, పండ్లు,పుష్పాలు,కాయలుతో భారీ ఎత్తున కశింకోట పురవీధుల గూండా ఊరేగింపు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు వేగి గోపి,కాండ్రేగుల సతీష్,భీశెట్టి ఆనందరావు,పెంటకోట రాము,ఆడారి నర్సింగరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీఆంజనేయస్వామి వారి తీర్థ మహోత్సం

కశింకోట,ఫిబ్రవరి 9, ప్రభాతవార్త



మండలంలోని ఏఎస్‌పేట గ్రామంలో విశాకడెయిరీ డైరక్టరు ఔెఔమలసాల రమణారావు,సర్పంచ్ మలసాల ధనమ్మ ఆద్వర్యంలో ఘనంగా శ్రీఆంజనేయ స్వామివారి తీర్థ మహోత్సం శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈసం ధర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.మద్యాహ్నం భారీ ఎత్తున అన్న సమారాదన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని అనకాపల్లి వైసీపీ సమన్వయకర్త మలసాల భరత్‌కుమార్,వైసీపీ మండల అధ్యక్షుడు మలసాల కిషోర్ ప్రారంభించారు.రాత్రికి గ్రామంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మలసాల అనురాధ,మలసాల కుమార్‌రాజా మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## కశింకోటలో నులిపురుగుల నిర్మూలన దినోత్సవం

కశింకోట,ఫిబ్రవరి 9, ప్రభాతవార్త



కశింకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో మండలంలోని అన్ని పాఠశాలలు,అంగన్వాడి కేంద్రాలలో పిల్లలకు నులిపురుగుల నివారణ మాత్రలు మింగించడం జరిగింది.1 నుంచి 5 సంవత్సరాల లోపు పిల్లలు 3405 గాను,3157 మంది పిల్లలకు,6నుండి 19 సంవత్సరాల లోపు పాఠశాల ,కళాశాల పిల్లలు 8989 మందికి గాను,8333 మందికి మొత్తం 12,394 మందికి గారు 11,489 మందికి మరియు,గర్భిణీ స్త్రీలు 47 మందికి నులిపురుగుల నివారణ మాత్రలు ఆరోగ్య సిబ్బంది మరియు పాఠశాల సిద్దంది సమన్వయంతో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టరు తిరుపతిరావు,యశోద,ఆరోగ్య విస్తరణాధికారి సత్యనారాయణ, పరమానాందరావు, సూపర్‌వైజర్లు, రామ్మూర్తి, విజయలక్ష్మి, సుభానీ, రామకృష్ణగుప్తా, ముసిలినాయుడు,హనుమంతు ఏఎన్‌ఎంలు,ఆశ కార్యకర్తలు,సిబ్బంది మరియు డిపిఎన్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు మరియు అప్పారావు, ఉపాధ్యాయలు ఆచంట రవి,ఆనంద్, ప్రభాకర్ పాల్గొన్నారు.

## చోడవరంలో నాలుగో విడత ఆసరా సంబరాలు

చోడవరం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త



చోడవరం మండలంలో శివాలయం వద్ద నాలుగో విడత ఆసరా సంబరాలలో స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చోడవరం మండల పరిధిలో 14కోట్ల 57లక్షల చెక్కును అర్హులైన మహిళలకు అందజేసినందుకు వారికి మా ప్రాంత మహిళల తరపున కృతజ్ఞతలు తెలిపారు. మహిళ సాధికారత కోసం కృషి చేస్తున్న ప్రభుత్వం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వమని వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా అక్క చెల్లమ్మల ఖాతాల్లో నగదును జమచేస్తూ వారి అభ్యున్నతికి దోహదపడుతున్నారని తెలిపారు. అలాగే నవరత్న పథకాల ద్వారా ప్రతి ఒక్క కుటుంబానికి లబ్ది చేరుకుస్తున్నారని గుర్తు చేశారు. దేశ చరిత్రలో లోనే 250కోట్ల పథకాల రూపంలో ప్రజలకు అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడద్దిదే నని అన్నారు. అలాగే ద్వాక్రా అక్క చెల్లమ్మలు తీసుకున్న రుణాలను మాఫీ చేసి ఆడిన మాట తప్పని ముఖ్యమంత్రి నిరూపించుకున్నారన్నారు. గత ప్రభుత్వంలో ఎన్నడై చూడని అభివృద్దిని నేడు మనం చూస్తున్నామని ఇది అంతా ముఖ్యమంత్రి దయవల్లేనని కొనియాడారు. కార్యక్రమంలో ఏడువాక సత్యారావు, పల్లా నర్సింగరావు, ఎంపీపీ గాడి కాసులమ్మ, వెంపలి ఆనంద్, సూర్యనారాయణ, బండి నూకాలమ్మ శ్రీనివాస్, డివిఆర్ దండు రాంబాబు, అన్నపూర్ణ, శ్యామల, ఒరుగంటి నెహ్రు బాబు, అధిక సంఖ్యలో కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## 50 ఏళ్ల స్నేహ బంధం అపూర్వ కలయిక

చోడవరం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త



50ఏళ్ల స్నేహ బంధం శుక్రవారం అపూర్వంగా కలిసింది. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1974 పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన 35మంది పూర్వ విద్యార్థులు కలుసుకున్నారు. అనంతరం పాత జ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు. పరస్పరం పరిచయం చేసుకున్నారు. అప్పట్లో చదువుకున్న వారందరూ కలుసుకోవడానికి బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఈర్లె శ్రీరామ్మూర్తి డాక్టర్ నీలం నాగేంద్రబాబు, జీ.విశ్వేశ్వరరావు, పూసర్ల సుధీర్ కృషి చేశారు. ఈ సందర్భంగా తాము చదువుకున్న పాఠశాలకు తమ వందు ఏదైనా సాయం చేసేందుకు ముందుకు వచ్చారు. వీరంతా వివిధ రంగాలలో ఉన్నత స్థాయిలో వున్నారు. ఇకపై ప్రతి ఏటా కలుసుకోవాలని నిర్ణయించారు.

## కనుల విందుగా సింహాద్రినాధుని తెప్పోత్సవం (నౌకవిహారం)

సింహాచలం ఫిబ్రవరి 9ప్రభాతవార్త

సింహాద్రినాధుని తెప్పోత్సవం పుష్యబహుళ అమావాస్య శుక్రవారం సాయంత్రం నేత్రానందంగా జరిగింది.శ్రీ వరహాలక్ష్మినరసింహ స్వామివారు వేణుగోపాలస్వామి అలంకరణలో ఉభయ దేవేరేలు శ్రీదేవి, భూదేవి సమేతంగా అప్పన్న తెప్ప తిరునాళ్లలో భక్తులు కు ధర్శనమిచ్చారు.భక్తులు స్వామిని దర్శించుకుని భక్తి పారవశ్యంతో పులకించిపోయారు. తెప్పోత్సవం సందర్భంగా సింహగిరి పై అప్పన్న ఉత్సవ మూర్తులు గోవిందరాజస్వామిని వేణుగోపాలుని అలంకరణలో స్వర్ణాభరణాలతో సర్వాంగ సుందరంగా అలంకరించి మెట్ల మార్గం ద్వారా కొండదిగువకు తీసుకువచ్చారు. తొలిపావంచా వద్దకు చేరుకున్న స్వామివారిని ఆలయ అధికారులు గ్రామస్తులు,దేవస్థానం అధికారులు స్వాగతం పలికారు. భక్తజన సందోహం నడుమ అప్పన్న ను ఊరేగింపుగా వరహ పుష్కరిణి వద్దకు తీసుకువచ్చారు. వివిధ రకాల పూలతో,విద్యుత్ దీపాలంకరణతో సర్వాంగ సుందరంగా శోభాయమానంగా తీర్చిదిద్దిన హంస వాహనంపై స్వామిని ఉభయ దేవేరులను అధిష్టింపజేశారు. హరినామస్మరణల నడుమ, మంగళవాయిద్యాల నడుమ,వేద మంత్రాలు వల్లిస్తూ హంస వాహనాన్ని పుష్కరిణిలో మూడు పర్యాయాలు తెప్పోత్సవాన్ని నిర్వహించారు. పుష్కరిణి మధ్యలో ఉన్న మండపంలో అప్పన్న ఉత్సవ మూర్తులు ఆశీనులను కావించి పాంచరాత్రి ఆగమ శాస్త్రం ప్రకారం వైదిక వర్గాలు విశేష పూజలు నిర్వహించారు. అనంతరం పానకం,బెల్లం, వడపప్పు,నువ్వులను స్వామికి నైవేద్యంగా సమర్పించారు. పూజా కార్యక్రమాలు అనంతరం తిరిగి వచ్చే అప్పన్న దర్శనం కోసం వేలాది మంది భక్తులు వేచి చూశారు. హరినామ స్మరణలు చేస్తూ కీర్తనలు పాడారు.. అనంతరం స్వామిని మార్కెట్ కూడలిలోని పుష్కరిణి సత్రం వద్దకు తీసుకువచ్చారు. అక్కడ నుంచి స్వామిని సర్వజన మనోరంజని వాహనంపై వుంచి మాడ వీదుల్లో గ్రామ తిరువీధి మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్వామి రాకకోసం కోండక్రింద గ్రామ వీధుల్లో స్వామివారికి స్వాగతం పలుకుతూ రంగురంగుల ముగ్గులు వేశారు.పళ్ళ, కాయలును స్వామికి భక్తులు సమర్పించారు. ఉత్సవంలో భారీగా బాణసంచా కాల్చారు. వైదిక పెద్దలు ,స్థానాచార్యులు టిపి రాజగోపాల్ ,ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో ఉత్సవం తిరువీధిలో ఘనంగా ముగిసింది. అనంతరం స్వామిని మెట్లమార్గం గూండా సింహగిరి తీసుకువెళ్లి పవళింపు సేవ నిర్వహించారు. సింహాద్రినాధుని తెప్పోత్సవం సందర్భంగా కార్యనిర్వాహణాధికారి.ఎస్ .శ్రీనివాసమూర్తి, ఇఇ ,శ్రీనివాసరాజు ,రాంబాబు, వివిధ విభాగాల ఏఈఓలు ఆధ్వర్యంలో వరహాపుష్కరిణి వద్ద సిబ్బందిగా ఏర్పాట్లు చేశారు.

## సమస్య మీది -పరిష్కారం పివి ది

సింహాచలం ఫ్రిభవరి9 ప్రభాతవార్త



గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో 98వార్డు కార్పోరేటర్ పి.వి.నరసింహం గుడ్‌మార్నింగ్ కార్యక్రమంలో భాగంగా ఇచ్చిన ఫిర్యాదుల మేరకు వార్డులో పలు సమస్యలపై జివిఎంసి కమిషనర్ మేయర్ ,తెలియజేస్తూ వార్డులో నిధులు తేస్తూ కోత్తరోడ్డులు ,మరియు మరమ్మత్తులు కార్యక్రమాని చేయపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గోశాల లేఅవుట్ సుమారు 14.5 లక్షలు,జిల్లా పరిషత్ స్కూల్ రోడ్డు సుమారు 19.5 లక్షల కార్పోరేటర్ నిధులతో జరుగుతున్న పనులను శుక్రవారం పి.వి.నరసింహం పరిశీలించారు. ఈ సందర్భంగా పి.వి మాట్లాడుతూ వార్డులో గల ప్రజలు ఫిర్యాదు మేరకు నిరంతరం పర్యటన చేయడం జరుగుతుందని అదే విధంగా వార్డులో విద్యుత్‌దీపాలు ,వెలగక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోటున్నాము అని గుడ్‌మార్నింగ్ కార్పోరేటర్ కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదు మేరకు అధికారలుతో మాట్లాడి తక్షణం చర్యలు చేపట్టాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు పట్నాల.ధర్మరాజు, పండూరి ,మురళీ,స్థానిక కోలని సంఘం సభ్యులు ముగ్గు.కిరణ్ ,మురళీ తదితరలు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల్లో మౌళిక వసతుల కల్పనకు ప్రాధాన్యత

### సెక్టోరియల్ అధికారులు, బిఎల్ఒలు, విఆర్వోలతో జెసి భావన

కొయ్యూరు, ఫిబ్రవరి9, ప్రభాతవార్త



రానున్న సార్వత్రిక ఎన్నికలదృష్ట్యా ఏ ఒక్క ఓటరు అసౌకర్యానికి గురవకుండా పోలింగ్‌స్టేషన్లలో మౌళికవసతుల కల్పనకు అధికప్రాధాన్యతనిస్తున్నట్టు అల్లూరిసీతారామరాజు జిల్లా జాయింట్ కలెక్టర్ వైష్ణవిభావనతెలిపారు.శుక్రవారం మండలకేంద్రంలో మండలపరిషత్ కార్యాలయ సమావేశమందిరంలో ఆమె సెక్టోరియల్‌అధికారులు.బిఎల్ఒలు,విఆర్వోలు,ఇంజనీరింగుఅధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ పోలింగ్‌కేంద్రాలకు వచ్చే ఓటర్లకు ఎటువంటి అసౌకర్యం కలుగరాదన్నారు. మండలంలోని 53 పోలిసింగ్‌స్టేషన్లలోనూ విద్యుత్,తాగునీరు, ర్యాంప్‌లు, వైద్యం తదితర అన్నిరకాల మౌళికవసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్‌స్టేషన్లలో విధిగా రెండు తలుపులూ ఉండేలా జాగ్రత్తపడాలన్నారు. వృద్ధులు, వికలాంగులు, మహిళలు ఇలా అన్నిరకాల ఓటర్లను, వారి అవసరతను దృష్టిలో పెట్టుకుని పోలింగ్‌స్టేషన్లలో మౌళికవసతులు కల్పించాలన్నారు. పోలింగ్‌స్టేషన్లలో మౌళికవసతులను గుర్తిస్తే, వాటిని ఏర్పాటు చేయడానికి త్వరితగతిన చెల్లింపులు చేయడం జరుగుతుందని జెసి వివరించారు. కార్యక్రమంలో తహశీల్దార్ రాజేశ్వర్రావు, డిటి సీతారాం, మండలింజనీరింగుఅధికారి రామకృష్ణ, ఆర్‌డబ్ల్యుఎస్ జెఇ విశ్వతేజ, గ్రామసచివాలయాల ఇంజనీరింగుఅసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వోన్నత పాఠశాల ఇకపై 'ప్రభుత్వ జూనియర్ కళాశాల'..!

### అప్‌గ్రేడ్‌పై సర్వత్రా హర్షం.. ఎమ్మెల్యే,ఎంపిపిలకు ధన్యవాదాలు

కొయ్యూరు, ఫిబ్రవరి9, ప్రభాతవార్త



కొన్నిఏళ్లుగా ఉన్న కొయ్యూరు ప్రభుత్వోన్నత పాఠశాల ఇకపై ప్రభుత్వజూనియర్ కళాశాలగా అప్‌గ్రేడ్ అయింది. ఈమేరకు రాష్ట్రవిద్యాశాఖ మంత్రి బొత్ససత్యనారాయణ విడుదలచేసిన ఉత్తర్వుల్లో పాడేరు అసెంబ్లీనియోజకవర్గంనుండి అప్‌గ్రేడ్ కాబడిన ప్రభుత్వ ఉన్నతపాఠశాలల్లో కొయ్యూరు పాఠశాల ఉంది. 2024-25 విద్యా సంవత్సరం నుండి ప్రభుత్వజూనియర్ కళాశాల ప్రారంభం కానుంది. ఇది ఈ చుట్టుప్రకల విద్యార్థులకు గొప్పశుభవార్తే. మండలంలోని ఎంతోమంది ఇంటర్‌మీడియట్ విద్యార్థినీవిద్యార్థులు, ముఖ్యంగా గిరిజనేతర విద్యార్థినీవిద్యార్థులకు స్థానికంగా ప్రభుత్వజూనియర్ కళాశాల లేకపోవడంతో మైదానప్రాంతాలకు వెళాల్సి వచ్చేది. కొంతమంది విద్యార్థులు రాకపోకలు సాగించడానికి ఇబ్బందులు పడగా, మైదాన ప్రాంతాల్లో నివాసముంటూ విద్యాభ్యాసంచేసే విద్యార్థులు ఆర్థికంగా ఇబ్బందులు పడేవారు. ఈ క్రమంలో మండలకేంద్రంలో ప్రభుత్వజూనియర్ కళాశాల ఏర్పాటు ఎంతో అత్యవసరమని ఎంపిపి బడుగురమేష్ పలుమార్లు ఎమ్మెల్యే కొట్టగుళ్లిభాగ్యలక్ష్మి దృష్టికీ, పలువురు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లిభాగ్యలక్ష్మి స్పందించి, రాష్ట్రమంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. మొత్తంమీద రానున్న విద్యాసంవత్సరం నుండి మండలకేంద్రంలో ప్రభుత్వజూనియర్‌కళాశాల ప్రారంభం కానుండటంతో పలువురు హర్షం వ్యక్తంచేస్తూ, ఎమ్మెల్యే కొట్టగుళ్లిభాగ్యలక్ష్మి, ఎంపిపి బడుగురమేష్‌లకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుకుంటున్నారు.

## 'బోడిదొర' ఆరోగ్యంపై కలెక్టర్ ప్రత్యేక చొరవ!

### పరామర్శించిన ఎంపిడిఒ సీతయ్య-తక్షణ సాయంగా రూ.5వేలు అందజేత

కొయ్యూరు, ఫిబ్రవరి9, ప్రభాతవార్త



మన్యంవీరుడు అల్లూరిసీతారామరాజు ప్రధానఅనుచరుడైన మల్లుదొర మనవడు గాంబోడిదొర ఆరోగ్యంపై జిల్లాకలెక్టర్ సుమిత్‌కుమార్ ప్రత్యేకచొరవ తీసుకున్నారు. ఈ మేరకు జిల్లాకలెక్టర్ ఆదేశాలమేరకు ఎంపిడిఒ లాల ంసీతయ్య నర్సీపట్నం ఏరియాఆసుపత్రికి వెళ్లి, బోడిదొర తాజాఆరోగ్యస్తితిపై ఆరాతీయడమే కాకుండా కలెక్టర్ ఆదేశాలతో ఒక ఎఎన్‌ఎం,ఆశావర్కరు, కుటుంబీకులతో కలిపి బోడిదొరను విశాఖపట్నం కెజిహెచ్‌కు ప్రత్యేకఅంబులెన్సులోపంపించారు. ఈ సంధర్భంగా తక్షణసాయంగా రూ.5వేలు అందించారు. ఈ సంధర్భంగా ఎంపిడిఒ లాలంసీతయ్య మాట్లాడుతూ-కలెక్టర్ ఆదేశాలప్రకారం బోడిదొర ఆరోగ్యంపై దృష్టిసారించామన్నారు. బోడిదొర కెజిహెచ్‌నుండి తిరిగొచ్చాక అతనికి అవసరమైన మౌళికవసతులు కల్పి ంచడంతోపాటు, నిత్యావసరసరుకులు అందించాలని ఆదేశించారన్నారు. అలాగే అతనికి ఫ్రీఫ్యాబ్రిక్ మెటీరియల్‌తో హౌస్ నిర్మించి ఇవ్వమని ఆదేశించినట్టు ఎంపిడిఒ వివరించారు. తనతోపాటు టిడబ్ల్యుఎఇ రామకృష్ణ, పంచాయితీకార్యదర్శి రాంబాబును లంకవీధి వెళ్లమని ఆదేశించినట్టు ఎంపిడిఒ సీతయ్య వివరించారు.హెల్పింగ్‌హ్యాండ్స్ ప్రతినిధుల పరామర్శ., మండలంలోని రాజేంద్రపాలెం పిహెచ్‌సి నుండి శుక్రవారం నర్సీపట్నం రిఫర్ చేయబడిన మల్లుదొర మనవడైన గాంబోడిదొరను శుక్రవారం నర్సీపట్నం ఏరియాఆసుపత్రిలో హెల్పింగ్‌హ్యాండ్స్ ప్రతినిధులు టి.మల్లేష్, కురుజుశ్రీనుబాబు,చంద్రరావు, సతీష్ తదితరులు పరామర్శించారు. బోడిదొర ఆరోగ్యం కుదుపడేందుకు మెరుగైన వైద్యం అందేలా తమవంతు కృషిచేస్తామన్నారు.

## నేడు పాఠశాలలు యధావిధిగా కొనసాగింపు : ఎంఇఓ టి.సూరయ్యరెడ్డి

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలంలో 10 తేదీ రెండో శనివారం అయినప్పటికీ ఉన్నతస్థాయి అధికారులు ఉత్వర్థులు మేరకు పాఠశాలలుయధావిధిగా పనిచేస్తాయని రాజవొమ్మంగి యంఇఓ.2 తూము సూరయ్యరెడ్డి తెలిపారు. 220 రోజులు పాఠశాలల పనిదినాల లక్ష్యం పూర్తి కావాలన్నారు.


## నేడు కింద్రలో ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమం

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం కింద్ర సచివాలయం వద్ద శనివారం ప్యామిలీ డాక్టరు కార్యక్రమం జరుగుతుందని లాగరాయి పిహెచ్‌సి డా.కె,ఉషశ్రీ తెలిపారు. కింద్ర పంచాయతీలో అనారోగ్య సమస్యలతో ఉన్నవారు ఈవైద్యసేవలను పొందాలని డా.ఉషశ్రీ వెల్లడించారు.

## నులిపురుగులు నివారణతో ఆరోగ్యం : ఎంపిపి గోము వెంకటలక్ష్మి

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త



నులిపురుగులు నివారణకు ఆల్బండిజల్ మాత్రలు వేసుకోవడం వలన చాలా ఉపయోగకరమని అల్లూరిజిల్లా రాజవొమ్మంగి యంపిపి గోము వెంకటలక్ష్మి అన్నారు. శుక్రవారం జాతీయ నులిపురుగులు నివారణ దినోత్సవం సందర్భంగా రాజవొమ్మంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోపిహెచ్‌సి డా.సుష్మ,డా.నాగార్జున ఆద్వర్యంలో విద్యార్థులు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా యంపిపి వెంకటలక్ష్మి మాట్లాడుతూ నులిపురుగులు వలన రక్తహీనత, ఆకలి మందగించడం, ఎదుగుదల లోపించడం వంటి అనారోగ్య సమస్యలు ఏర్పడతాయన్నారు. వీటి నివారణకు ఆల్బండిజల్ మాత్రను ప్రతీ ఒక్కరూ వేసుకోవాలన్నారు. రాజవొమ్మంగి పిహెచ్‌సి పరిధిలో 41 అంగన్‌వాడీ కేంద్రాలు, 2కళాశాలలు, 41 పాఠశాలలు కలిపి 2,115 మంది ఆల్బండిజల్ మాత్రలను వేసుకోవడం జరిగిందని డా.సుష్మ తెలిపారు. ఈకార్యక్రమంలో యంపిపి గోము వెంకటలక్ష్మి, వైస్ యంపిపి డిపల్లి ప్రసాద్, సిహెచ్‌ఓ పద్మావతి, ఎఎన్‌ఎమ్‌లు పి.సత్యవతి, రత్నకుమారి, పి.గంగాభవాని, హెల్త్‌అసిస్టెంట్ లక్ష్మయ్య పాల్గొన్నారు. జెడ్డంగి పిహెచ్‌సి పరిధిలోడా.యామినిప్రియ, డా.నాగార్జున ఆద్వర్యంలో 40 అంగన్‌వాడీ కేంద్రాలు, 40 పాఠశాలలు లోగల 2,666 మందికి 2,399 మందికి ఆల్బండిజల్ మాత్రలను వేయించారు.ఈ కార్యక్రమంలో డా.యామినిప్రియ,డా.నాగార్జున,హెల్త్‌ఎద్యుకేటర్ సుధాకర్,కోసూరి లక్ష్మణరావు,వెంకటరమణ, ఎఎన్‌ఎమ్‌లు, ఆశలు, అంగన్‌వాడీ వర్కర్లు, ఉపాద్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. లాగరాయి పిహెచ్‌సి పరిధిలో గల కింద్రలో జాతీయ నులిపురుగులునివారణ దినోత్సవ కార్యక్రమాన్ని యంపిపి గోము వెంకటలక్ష్మి ప్రారంబించారు. 19 పాఠశాలలు, 22 అంగన్‌వాడీలు పరిధిలో 1,820 మందికి ఆల్బండిజల్ మాత్రలు వేయాల్సి ఉండగా 1,087 మంది వేసుకున్నారని డా.ఉషశ్రీ తెలిపారు. సిహెచ్‌ఓ దైవకృపాచార్యులు, హెచ్‌వి చిన్నయ్యమ్మ, ఎఎన్‌ఎమ్‌లు డి.మంగరాజు,కె.వెంకటలక్ష్మి, డి.కృష్ణవేణి, హెల్త్‌అసిస్టెంట్ సిహెచ్.రామిరెడ్డి, యం.యల్.హెచ్‌పి కె.బాగ్యలక్ష్మి, కె.సుష్మ, ఆశలు, అంగన్‌వాడీవర్కర్లు పాల్గొన్నారు.

## రాజవొమ్మంగిలో వర్షపుజల్లు

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండల కేంద్రంలో శుక్రవారం రాత్రి వర్షపు జల్లుపడింది. వర్షం కోసం జీడిమామిడి రైతులు ఎదురుచూస్తున్నారు.

## జిల్లాలో 6,475 మంది విద్యార్థులకు నులిపురుగు మాత్రలు వేయించారు

### జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారిణి, ఇన్‌చార్జి డిఎం అండ్ హెచ్‌ఒ డా. సిహెచ్ సాధన

పాడేరు,ఫిబ్రవరి9,ప్రభాతవార్త:



జిల్లాలో6,475ప్రభుత్వ,ప్రైవేటు కళాశాలలు,ఎయాశాలలు,అంగన్‌వాడీకేంద్రాల్లో చదువుతున్న 3,35,065మంది1-18 సంవత్సరాల విద్యార్థినీ విద్యార్థులకు జాతీయ నులుపురుగులు దినోత్సవం సందర్భంగా నులుపురుగుల మాత్రలను విద్యార్థినులకు వేయించడం జరిగిందని జిల్లా ఇమ్యూనైజేషన్ అధికా రిణి,ఇన్‌చార్జి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ సిహెచ్ సాధన పేర్కొన్నారు.గిరిజన ప్రాంతంలో విద్యార్థులు ఎక్కువగా రక్తహీనతతో బాధప డుతున్నారని ప్రతీ ఆరు నెలలకు ఒక సారి నులుపురుగులు మాత్రలు తీసుకోవడం వలన దీనిని అరికట్టవచ్చని ఆమె తెలిపారు.పిల్లలు నులుపురుగులు పెరగకుండా చేతులు శుభ్రంగా కడుగుకోవాలని,గోళ్లు ఎప్పటి కప్పుడు కట్ చేసుకోవాలని వ్యక్తి గత పరిశుభ్రత పాటించాలన్నారు.ఈ కార్యక్రమంలో మినుములూరు వైద్యాధికారి డాక్టర్ గోపాలకృష్ణ,రాష్ట్రీయ బాలసురక్ష కార్యకర్త జిల్లా మేనేజర్ డాక్గర్ వై.కిశోర్‌కుమార్,ప్రభుత్వ ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంజుల,మినుములూరు వైద్య సిబ్బంది,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో సక్రమంగా అమలు కాని మధ్యాహ్న భోజన పథకం

### ఆయా పాఠశాలల ఉపాధ్యాయులపై చర్యలకు -మధ్యాహ్న భోజన పథకం డైరెక్టర్ శోభిక ఆదేశాలు జారీ : ప్రభుత్వ పాఠశాలల్లో విస్తృత తనిఖీలు

పాడేరు,ఫిబ్రవరి9,ప్రభాతవార్త:



ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్నం భోజన పథకం సక్రమంగా అమలు చేయకపోవడంపై సంబందిత అధికారులపై ఆయా పాఠశాలల ఉపాధ్యాయులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని పాఠశాలల విద్యాశాఖ మధ్యాహ్నం భోజన పథకం డైరెక్టర్ శోభిక ఎస్‌ఎస్ హెచ్చరించారు.శుక్రవారం విద్యాశాఖ స్కూల్ ఎడ్యూకేషన్ డైరెక్టర్ శోభిక పాడేరు ప్రభుత్వ హైస్కూల్,గుడివాడ ఎంపిపి స్కూల్,కిండంగి ఎంపిపి స్కూల్,సుంద్రుపుట్టు ఎంపిపి స్కూల్,చింతలవీధి ఎంపిపి పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీలు చేసారు.ఈ తనిఖీల్లో ఆయా పాఠశాలల్లో మధ్యాహ్నం భోజన పథకం అమలు తీరుపై క్షుణ్ణంగా ఆరా తీసారు.అయితే ఏ పాఠశాల్లో కూడా మధ్నాహ్నం భోజన పథకం సక్రమంగా అమలు చేయకపోవడంతో సంబందిత ఉపాధ్యాయులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ శాఖాపరమైన చర్యలకు డైరెక్టర్ శోభిక ఆదేశించారు. అంతేకాకుండా ఆయా పాఠశాల్లో స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలించారు .విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్నం భోజన పథకం అమలు చేయటంలేదని డైరెక్టర్ తనిఖీల్లో వెల్లడి కావడంతో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసారు.అంతేకాకుండా పాఠశాలల్లో వంటశాల శుభ్రంగా లేకపోవడం, కొత్తగా పాఠశాలలకు ఇచ్చిన వంట పాత్రలు వాడక పోవడం,మధ్యాహ్నం భోజన పథకం రిజిస్టర్లు సక్రమంగా లేకపోవడంపై డైరెక్టర్ శోభిక తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసారు.పాడేరు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులతో కలిసి డైరెక్టర్ సహపంక్తి భోజనం చేస్తూ విద్యార్థులకు అందుతున్న భోజనంపై అలాగే విద్యాబోధనపై డైరెక్టర్ ఆరా తీసారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యావాఖ అధికారి గౌరీశంకర్,బ్రహ్మాజీ,ఎడి జి.అప్పారావునాయుడు,పాడేరు ఎంఈఓ-1 ఎస్.రామచంద్రరావు, ఎంఈఓ-2 సిహెచ్‌సరస్వతీ,డిప్యూటీ డిఇఓ చెల్లయ్య,డిపిసి వి.వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



## ఆశా వర్కర్ల అక్రమ అరెస్టులకు నిరసనగా ర్యాలీ

కూనవరం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త




ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారానికి ఛలో విజయవాడ కార్యక్రమానికి బయలు దేరిన వారిని ప్రభుత్వ ఆదేశాలతో అక్రమ అరెస్టులు చేయడంతో దానికి నిరసనగా మండల కేంద్రంలో మానవహారంతో వారి నిరసన తెలియజేశారు. అనంతరం కూనవరం నుండి టేకులబోరు వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీఐటియూ మండల కార్యదర్శి కొమరం పెంటయ్య మాట్లాడుతూ సమస్యల పరిష్కారం చెయ్యకుండా అక్రమంగా కేసులు పెట్టడం తగదని అన్నారు. ఆశాల సమస్యలు పరిష్కరిం చకుంటే పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ నాయకులు మేకల నాగేశ్వరరావు,రేణుక,రాణి,శారదా,భద్రమ్మ,ఝాన్సీ ,రుక్మిణి,సుజాతతదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ షర్మిలరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరనున్న వైసిపి నాయకులు, మాజీ ట్రైకార్ చైర్మన్‌సతక బుల్లిబాబు

పాడేరు,ఫిబ్రవరి9,ప్రభాతవార్త



వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీలో తగిన గుర్తింపు లేని కారణంగా వైసిపికి రాజీనామా చేసిన సీనియర్ నాయకులు,ట్రైకార్ మాజీ చైర్మన్ సతక బుల్లిబాబు ఈనెల 10వ తేదీ(శనివారం) కాంగ్రెస్ పార్టీలో తన అనుచర వర్గంతో చింతపల్లిలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి సమక్షంలో చేరనున్నారు.ఇందుకు సంబందించిన చర్చలు బుల్లి బాబు షర్మిలతో జరిపినట్టు తెలుస్తోంది.కాంగ్రెస్ పార్టీలో ట్రైకార్ మాజీ చైర్మన్ సతక బుల్లిబాబుతోపాటు తన ముఖ్య అనుచరు లు,నియోజక వర్గం పరిధిలో ఉన్న సర్పంచు లు,ఎంపిటిసిలు,వైసిపిముఖ్యనాయకులు చేరుతున్నట్టు తెలిసింది.

## వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దించడమే లక్ష్యం..

పాడేరు,ఫిబ్రవరి9,ప్రభాతవార్త:



రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వాన్ని గద్దెదించాలని, గిరిజన ప్రాంతం అభివృద్ధి చెందాలంటే రాష్ట్రముఖ్యమంత్రిగా నారా చంద్రబ ాబునాయుడు రావాలని అన్ని వర్గాల ప్రజలు ఈ ఎన్నికల్లో టిడిపి-జనసేన పార్టీలకు మద్దతు ఇవ్వాలని కోరుతూ తెలుగుదేశం పార్టీ నాయకులు కిల్లు వెంకట రమేష్‌నాయుడు ఆధ్వర్యంలో శుక్రవారం పాడేరు పట్టణంలో బైకు ర్యాలీ నిర్వహించారు.ముందుగా పాడేరు అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు రమేష్‌నాయుడు నిర్వహించి అనంతరం అమ్మవారి ఆలయం నుంచి ర్యాలీ ప్రారంభించారు.ఈ ర్యాలీ అంబేద్కర్ జంక్షన్ నుంచి పాడేరు ఐటిడిఎ కార్యాలయం వరకు అక్కడ నుంచి పాడేరు మెయిన్ రోడ్డు మీదుగా సుంద్రుపుట్టుమీదుగా అమ్మవారి ఆలయం వరకూ ఈ ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీలో మాజీ సర్పంచులు కిల్లు వెంకటరత్నం,మాజీ ఎంపిటిసి అడపా నర్సిమూర్తి,మాజీ సర్పంచులు మజ్జి భీమేష్,బాకూరు బాలరాజు,ఉల్లిరామారావు,వెంకటేశ్వర్లు,శోభ శ్రీను,బొంజుపడాల్,తౌడయ్య తదితరులు పాల్గొన్నారు.

## చింతూరులో ఘనంగా ప్రారంభమైన 5వ జాతీయ ఆదివాసి సమ్మేళనం

### ఆదివాసి సంప్రసాదాయాలను -సంస్కృతిని కాపాడుదాం అంటూ పిలుపు

చింతూరు డిశంబర్ 09 ప్రభాతవార్త



చింతూరు కేంద్రంగా శుక్రవారం 5వ జాతీయ ఆదివాసి సమ్మేళనం కార్యక్రమము ఘనంగా ప్రారంభమైంది.ఆదివాసి సాంప్రదాయాల ప్రకారం గిరిజన పూజారులు పూజలు నిర్వహించి ఆదివాసి అమరులకు ఘన నివాళి అర్పించారు.అనంతరం జెండాను ఆవిష్కరించారు.కార్యక్రమము ప్రారంభ వేదికగా తెలంగాణాలోని ఆదిలాబాద్ జిల్లా మర్లవాయి ప్రాంతానికి చెందిన ఆదివాసిలు గుస్సాడి నృత్యాన్ని ప్రదర్శించి అలరించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆదివాసి సంక్షేమ పరిషత్ జాతీయ ప్రధాన కార్యదర్శి సున్నం వెంకటరమణ మాట్లాడుతూ ఆదివాసిలు తమ సంస్కృతి, సాంప్రదాయాలనుభావితరాలకు అందించాలని, ఆదివాసిల అనేక సాంప్రదాయాలు కనుమరుగు కాకుండా కాపాడాలని,ప్రతి గిరిజన గ్రామాల్లో నేటికి పచ్చల పండుగా,చిక్కుడు పండుగ, భూమి పండుగ వంటి పండుగలను నిర్వహిస్తున్నా రని, అటువంటి ఎన్నో సాంప్రదాయాలను నేటి తరం మర్చిపోకుండా వాటిని గుర్తు చేయటంతో పాటు ప్రతి ఆదివాసి తమ ఆదివాసిల అభివృద్ధి కోసం కృషి చేయాలన్న సంకల్పంతో మూడు రోజుల పాటు జరిగే గిరిజన సమ్మేళనలో అనేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని,ఈకార్యక్రమానికి పొరుగు రాష్ట్రాల నుంచి కళాకారులు తరలివచ్చారని తమ సాంప్రదాయాలను ఈ వేదికగా మరోసారి గుర్తుచేసుకుందామని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమ వేదికపై గిరిజన పెద్దలతో పాటు జాతీయ అధ్యక్షులు దాట్ల నాగేశ్వరరావు,సోడె మురళి,బంగారు వెంకట్ ,తిమ్మసాయి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా డీ వార్మింగ్ డే



బాడంగి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

స్థానిక బాడంగి జడ్పీ పాఠశాలలో జాతీయ నులుపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు స్థానిక జడ్పీటీసీ సభ్యుడు పెద్దింటి రామారావు చేతుల మీదుగా అల్బెండోజోల్ మాత్రలను విద్యార్థులకు వేయించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది మాట్లాడుతూ విద్యార్థులు పరిశుభ్రంగా ఉంటూ తమ పరిసరాలు కూడా పరిశు భ్రంగా ఉంచుకుంటే నులిపురుగులు శరీరంలోకి రావని నులుపురుగులు ఉంటే విద్యార్థులలో రక్తహీనత పోషకాహార లోపం, ఆకలి మందగించడం, నీరసం, ఆందోళన కడుపునొప్పి, వికారం, వాంతులు, విరోచనాలు, బరువు తగ్గడం వంటి ఇబ్బందులు వస్తాయని కాబట్టి ప్రతి విద్యార్థి తప్పకుండా అల్బాండోజోల్ మాత్రలు మింగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో ఆంజనేయులు, ఎండిఒ రాజేశ్వరి, ప్రదానోపాధ్యాయులు సత్యనారాయణ, స్థానిక ఎంపటిసీ డి.శ్రీనివాసరావు, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# డీవార్మింగ్ వలన రక్తహీనత మటు మాయం

కొత్తవలస, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త



పిహెచ్‌సి వియ్యంపేటలో జాతీయ నులిపురుగులు నిర్మూలన కార్యక్రమంలో భాగంగా వియ్యంపేట డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్, జడ్పీ ఐస్కూల్ ప్రిన్సిపాల్ జయశ్రీ, ప్రధానోపాధ్యాయులు జి.సాంబశివరావు ఆధ్వర్యంలో వైద్యాధికారి డాక్టర్ గోపాలకృష్ణ పిల్లలకి కడుపులో నులిపురుగులు నిర్మూలనకి అల్బండోజోల్ మాత్రం మింగించారు. ఈ కార ్యక్రమంలో పిహెచ్‌సి జగదాంబ, హెచ్.వి.పద్మావతి, హెచ్.ఎస్.ఈశ్వరరావు, హెల్త్ అసిస్టెంట్ సత్యారావు, ఎ.ఎస్.ఎం.భవాని, స్టాప్ నర్స్ దీప, ఎంఎల్‌హెచ్‌పిలు ఏ.ఎస్.ఎం ఆశ వర్కర్స్ పాల్గొన్నారు.

# అంతర్జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం

బలిజిపేట, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త



అంతర్జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా బలిజిపేట మంలంలో పెదపెంకి గ్రామంలో శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులు అందరికీ కూడా నులిపురుగులు మందులు ఇచ్చి వాటి జాగ్రత్తలు పాటించాల్సిందిగా కోరారు. బలిజిపేట మండలంలో ఉన్నటువంటి జిల్లా పరిషత్ పాఠశాలలో సుమారు 4200 మంది విద్యార్థినీ విద్యార్థులకు డాక్టర్ క్రాంతి కిరణ్మయి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గుడివాడ నాగమణి, జడ్పీటీసీ అలజంగి రవికుమార్, కదిపింకి సర్పంచ్ పాపారావు, బలిజిపేట సరపంచ్ రాగలత తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు శాస్త్ర సంబంధ అంశాల్లో నైపుణ్యత సాధించాలి

గరివిడి, ఫిబ్రవరి 9 ప్రభావార్త



విద్యార్థులు శాస్త్ర సంబంధ అంశాల్లో నైపుణ్యత సాధించి వృత్తిపరమైన విజయాలు పొందాలని వక్తలన్నారు. ప్రణాళిక బద్ధంగా విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలను అదిరోహించాలని విద్యార్థి లోకానికి ఉద్బోదించారు. సాథనిక పశువైద్య కళాశాలలో వార్షికోత్సవ వేడుకలు అత్యంత వేడుకగా జరిగాయి. ప్రధమ వార్షికోత్సవ వేడుకల్లో కళాశాల అసోసియేట్ డీన్ ప్రొఫెసర్ డాక్టర్ మక్కేన శ్రీను, కళాశాల వార్షిక నివేదిక చదివి వినిపించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న విశ్వవిద్యాలయ విద్యార్థి సంబంధ అధికారి జె.వి రమణ, పూర్వ విశ్వవిద్యాలయ పరీక్షల అధికారి డాక్టర్ అలహా సింగారి, జీవీఎంసీ అడిషనల్ కమీషనర్ ఆక్టర సన్యాసిరావులు ప్రసంగిస్తూ పశు వైద్య విద్యన:బ్యసించిన విద్యార్థులనేమంది గ్రూప్ వన్ పరీక్షల్లో ఫలితాలు సాదించి ఉద్యోగాలు పొందుతున్నారన్నారు. పశువైద్య విద్యతో ఉన్నతంగా ఎదగాలని వారన్నారు. కాగా సాంస్కృతిక, క్రీడ, విభాగాల్లో ప్రతిభ కనభరించిన ఎస్.సృజన, కె.మానస సుజాత, ఎస్.సృజన, జెవి.వివిఎన్ బి.సుధాకర్‌రెడ్డి, సృజనలకు జ్ఞాపికలను అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలకు పశు సంవవర్ధక సంయుక్త సంచాలకులు డాక్టర్ ఎం.కిశోర్, డాక్టర విశ్వేశ్వరరావు, డాక్టర్ ఎం.వి.రమణ, ప్రొఫెసర్ డాక్టర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# చీపురుపల్లిలో జనంలోకి జనసేన



గరివిడి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

చీపురుపల్లి నియోజకవర్గ కేంద్రంలో జనసేన నాయకులు జనంలోకి జనసేన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. చీపురుపల్లి సంతలో చిరు వ్యాపారులకు, రిక్షా కార్మికులకు జనసేన గుర్తు అయిన గాజు గ్లాసుతో టీ సరఫరా చేసి గుర్తుని ప్రజల్లోకి తీసుకెళ్ళారు. జనసేన పార్టీ సిద్ధాంతాలను వారు వివరించారు. ఈ కార్యక్రమంలో కోట్ల కృష్ణ, సాసుబిల్లి రామునాయుడు, శిగ తవిటినాయుడు, దనుంజయ తదితరులు పాల్గొన్నారు.

# ఎటువంటి లోపాలు లేకుండా చూడాలి

కొత్తవలస, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త



ఓటరు లిస్టులో ఎటువంటి పొరపాట్లు జరగకుండా అప్రమత్తంగా చూడాలని ఎస్.కోట నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి పి.మురళీకృష్ణ అనానరు. శుక్రవారం కొత్తవలస తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో అందరూ బూత్ లెవెల్ అధికారులు, సూపర్‌వైజర్‌లు అదే విధంగా సెక్టార్ ఆఫీసర్స్ అందరితో సమావేశం ఏర్పటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో అందరూ బిఎల్‌ఒలకే ఎన్నికల నోటిఫికేసన్ వచ్చే వరకు ఫారం 6,7,8 క్లయిమ్స్‌ను ప్రొసెస్ చేయలెనని, అదేవిధంగా పత్రికల్లో ఎటువంటి ప్రతికూల వార్తలు రాకుండా ఓటరు లిస్టు పొరపాట్లను గుర్తించాలన్నారు. ఈ సమావేశంలో తహశీల్దార్ సి.చంద్రశేఖర్, ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దార్ నారాయణమ్మ పాల్గొన్నారు.

# అజ్జాడ గ్రామంలో డీవార్మింగ్



బలిజిపేట, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

అజ్జాడ గ్రామంలో డీ వార్మింగ్, జెఎస్ కార్యక్రమాలను జిల్లా మలేరియా అధికారి డాక్టర్ టి. జగన్మోహన్‌రావు శుక్రవారం తనిఖీ చేశారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అల్బండోజోల్ మాత్రలు వేయడాన్ని ఆయన పరిశీలించారు. ఒక పూర్తి మాత్రను మధ్యాహ్నం భోజనం తరువాత విద్యార్థులందరూ మాత్రలు నమిలి ఈసుకునేలా పర్యవేక్షణ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ జి.శశిధర్, సర్పంచ్ అక్కేన జగన్మోహన్, ఈవో నారాయణరావు, వైద్య సిబ ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి మంత్రి బొత్స సత్యనారాయణ జిల్లాలో పర్యటన

విజయనగరం అర్బన్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ శుక్రవారం సాయంత్రం జిల్లాకు వస్తున్నారు. మంత్రి 9న సాయంత్రం 5 గంటలకు నగరంలోని తన నివాసం చేరుకుంటున్నారు. 10 న శనివారం ఉదయం 10 గంటలకు చీపురుపల్లి చేరుకుని గ్రామ పంచాయతీలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమలు, పారిశుద్ధ్య పనులపై సమీక్ష నిర్వహిస్తారు. 12 గంటలకు రావివలస చేరుకుని గ్రామ సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 40 గంటలకు తెట్టంగి చేరుకుని రైతుభరోసా కేంద్రం, గ్రామ సచివాలయం వెలనెస్ సెంటర్ భవనాలను ప్రారంభిస్తారు సాయంత్రం విశాఖ బయలుదేరి వెళ్ళనున్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో డీ వార్మింగ్ డే కార్యక్రమం



సాలూరు, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

సాలూరు పట్టణం 4 వార్డులో ఉన్న అంగన్వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ అర్బన్ సిడిపివో సత్యవతి ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం డీ వార్మింగ్ డే సందర్భంగా నులిపురుగుల నివారణ కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా ప్రీస్కూల్ పిల్లలకు సీడిపివో చేతుల మీదుగా నులిపురుగులు మాత్రలను వేడి నీటిలో కలిపి తాగించారు. ఆమె మాట్లాడుతూ చిన్న పిల్లలు ఆటలు అఆడుకున్నప్పుడు వారి చేతులు మట్టితో అశుభ్రం అవుతాయని చిన్న పిల్లలు నోటీ ద్వారా కడుపులో చేరి నులిపురుగులు తయారవుతాయనానరు. దానివల్ల పిల్లలకు కడుపునొప్పి రక్తహీనత వచ్చి అనారోగ్యం పాలవుతారని తెలిపారు దాని వల్ల పిల్లలకు నులిపురుగులు మాత్రలు ఇవ్వాలని సూచనలు చేశారు. అంగన్వాడీలు బి.శకుంతుల, బి.జయలక్ష్మి ఎ.ఎస్.ఎంలు ఆయాలు పాల్గొన్నారు.

# ఆర్టీసీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

విజయనగరం అర్బన్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త



స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద శుక్రవారం రహదారి భద్రతా వారోత్సవాల్లో భాగంగా ఆర్టీసీ డిస్పెన్సరీ నందు రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈడి రవికుమార్ ఈ స్వచ్ఛంద శిబిరాన్ని ప్రారంభిచంఆరు. ప్రతి సంవత్సరం ఈ రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విజయనగరం, ఎస్.కోటకి సంబందించి 25 మంది ఆర్టీసీ సిబ్బంది స్వచ్ఛంద రక్తదానం చేశారు. సేకరించిన రక్త నిల్వలు రెడ్‌క్రాస్ సొసైటీకి ఇవ్వడం జరిగింది. ప్రజారవాణా అధికారి అప్పలనాయుడు మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమని, ప్రతి మూడు నెలలకి ఒకసారి రక్తదాన చేయవచ్చుని తెలియజేశారు. రక్తదానం చేసిన వారిని అభినందించారు. డిపో మేనేజర్ శ్రీనివాసరావు, డిసీఎం ఈకె శ్రీనివాసరావు, ఆర్టీసీ మెడికల్ ఆఫీసర్ ప్రవీణ్, సెక్యూరిటీ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ తదతరులు పాల్గొన్నారు.

# బ్రహ్మణులకు మంచి చేసిన చంద్రబాబు



విజయనగరం అర్బన్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

స్థానికంగా తెలుగుదేశంపార్టీ నాయకులు బ్రాహ్మణ కార్పొరేషన్ విజయనగరం జిల్లా పూర్వ సమన్వయ కర్త పేరి రామయ్య పంతులు విజయనగరం పట్టణ బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ సమన్వయకర్త జంద్యాల బుచ్చిబాబు విలేకర్ల సమావేశంలో తెలిపారు. బ్రాహ్మణులకు బ్రాహ్మణ కార్పొరేషన్ పెట్టి బ్రాహ్మణ కో ఆపరేటివ్ క్రెడట్ సొసైటీ విజయనగరంలో బ్రాంచ్ ఏర్పాటు చేసి ఈ రోజుతోనాటికి ఐదు సంవత్సరాలు నిండిన సందర్భంగా చంద్రబాబు నాయుడు మంచి చేశారని ఆ రోజు తెలుగుదేశంపార్టీ ప్రభుత్వంలో బ్రాహ్మణ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ ఏర్పాటు చేయడం ద్వారా ఈ రోజు 75 వేల మంది సభ్యులతో నూరు కోట్ల రుణాలతో లబ్ది పొందుతున్నారని ఆరోపించారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామని తెలిపారు. తెలుగుదేశంపార్టీ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి మా వంతు పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని క్రెడిట్ సొసైటీ మాజీ డైరెక్టర్ బోగాపురపు వాయునందన శర్మ, బ్రాహ్మణ సంక్షేమ సంఘం, పూర్వ సమన్వయక రక్త పేరి రామయ్యపంతులు, జంద్యాల బుచ్చిబాబు పేర్కొన్నారు.

# మండల కేంద్రంలో బాబుష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారంటీ



మక్కువ, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని రామిరెడ్డి వీధి జంగాల వీధి కర్రవీధి పరిధిలో సాలూరు నియోజకవర్గ ఇన్‌చార్జి పొలిట్ బ్యూరో సభ్యురాలు గుమ్మడి సంధ్యారాణి శుక్రవారం బాబు ష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆమె ప్రతి ఇంటికి వెళ్ళి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీ పత్రాలను అందించారు. రాష్ట్రం బాగుండాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉంటేనే బాగుంటుందని నియోజకవర్గ అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీ వస్తేనే అభివృద్ధి చెందుతుందని ఆమె అన్నారు. స్థానికులు వచ్చి ప్రదాన రహదారులు చూస్తే చాలా బాధకరంగా ఉందని, కాలువలు మురికితో పేరుపోయి వ్యాధుల బారినపడుతున్నామని, కరెంటు బిల్లులు, గ్యాస్‌రెట్లు, నిత్యావసర వస్తువులు రేట్లు విపరీతంగా పెరిగిపోయని రోజు కూలీ చేసుకునే మాకు ఎలా బతకాలో తెలియటం లేదని చెప్పుకున్నారు. రానున్న రోజుల్లో టీడీపీ గెలిచిన వెంటనే రహదారులు వస్తాయని, నిత్యావసరాల వస్తువులు అందరికీ అందుబాటు ధరలలో ఉంటాయని, లబ్ధిదారులు అందరికీ అన్ని పథకాలు ఇస్తామని హామీ ఆమె ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గుళ్ళ వేణుగోపాలరావు, సీనియర్ నాయకులు మావుడి ప్రసాద్ రావునాయుడు, బొంగు వాసుదేవరావు, వెంపడాపు స్వామినాయుడు, మల్లేశ్వరరావు, గొంగాడ భూషణ్, చింతల తవిటినాయుడు, బుడుసెట్టి గౌరిశంకరరావు, మింది సింహచలం, పెంట సత్యం, గోదావరి, మింది శ్రీనివాసరావు, కార్యకర్తలు, జనసేన నాయకులు వెంపడాపు సుగుణేశ్వరరావు జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

# జనసేనలో అధ్యక్ష పీఠానికి గలాట

మక్కువ, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

మంల కేంద్రంలో జనసేన పార్టీకు సంబందించిన అధ్యక్ష పీఠంపై పార్టీలో గలాటా మొదలైంది. ప్రారంభంతో పార్టీ జెండాలు పట్టుకుని తమను పక్కఉ నెట్టేసి కొత్త వారిని ముందుకు తెచ్చేలా సాలూరు నియోజకవర్గ నాయకత్వం చేస్తున్న చేష్టపై ఇటీవలే పార్టీలో చర్చకు దారి తీసింది. టీడీపీ జయహోబీసీ గర్జనలో ఆ పార్టీ అధ్యక్షుడు గుల్ల వేణుగోపాలరావు జనసేన పార్టీ అధ్యక్షునిగా రమేష్ పేరుతో ఆహ్వానం పలికారు. దీంతో జీర్ణించుకోలేని కొందరు సోషల్ మీడియాలో రచ్చ రచ్చ చేశారు. అయితే ఈ ప్రదాన రచ్చ వెనుక నియోజకవర్గ ఓ నేత హస్తం ఉన్నట్లు పార్టీలో గుసగుసలు వినబడుతున్నాయి. అంతేకాకుండా పార్టీలో ఆ వ్యక్తిపై ఎవరేం మాట్లాడుకుంటున్నారో రహస్యంగా వాయిస్ రికార్డులు కూడా చేస్తున్నట్లు బయట ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రస్తుత పార్టీలో మండలానికి సంబందించి అధిక శాతం యువకులే ఉన్నారు. వీరిలో చాలావరకు పార్టీ అభిమానులతో పాటు పవన్‌కల్యాణ్ అభిమానులు కూడా ఉన్నారు. అయితే చాలా మంది ఆర్థికంఆ వెనుకబాటుతనం చెంది ఉండటంతో పగ్గాలు చేపట్టేందుకు నిరాకరించి అప్పట్లో మండలం చెందిన రిషివర్ధన్‌కు మండల పార్టీ బాధ్యతను ఏకగ్రీవంగా అప్పగించారు. అయితే ప్రస్తుతం రిషివర్ధన్ నియోజకవర్గస్థాయిలో పార్టీ సమన్వయం బాధ్యతలు అప్పగించి ఈ నేపథ్యంలో మండల పార్టీకి సరైన నాయకత్వం లేకపోవడంతో పార్టీ శ్రేణులు అసంతృప్తికొనసాగుతూ వస్తున్నాయి. మరికొద్దిరోజుల్లో ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఇప్పటికైనా జిల్లా నాయకత్వం మక్కువ మండలంపై దృష్టి సారించి జనసేన పార్టీ కార్యవర్గం ఏర్పాటుకు ప్రయత్నించాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# అల్‌బెండోజోల్ మాత్రలు పంపిణీ



కురుపాం, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

నలుపురుగులు నివారణలో భాగంగా కురుపాంలో విద్యార్థులకు ఆల్‌బెండోజోల్ మాత్రలు మింగించే కార్యక్రమం చేపట్టారు. శుక్రవారం రావాడ రామభద్రపురం పి.హెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ సి.హెచ్.శంకరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మహాత్మ జ్యోతిరావుపూలే బాలుర రెసిడెన్షియల్ పాఠశాలలో ఎంపిపి శెట్టి పద్మావతి విద్యార్థులకు అల్‌బెండోజోల్ మాత్రలను మింగించే కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ శంకరరావు నులిపురుగు రావడానికి గల కారణాలు నివారణ మార్గాలపై అవగాహన పరిచారు. అలాగే వ్యక్తిగత పారిశుద్ధ్య పరిసరాల పరిశుభ్రత అవగాహన పరిచారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గార్ల సుజాత, ఉప సర్పంచ్ షేక్ ఆదిల్, పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ కె.నాగభూషణ్, ప్రిన్సిపాల్ పి.సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో గల ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు అల్‌బోండోజోల్ మాత్రలు మింగించే కార్యక్రమం చేపట్టారు. వైద్య సిబ్బంది ఎంఎల్‌హెచ్‌పి ఏఎస్ఎంలు ఆశవర్కర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం వార్త 25 Glorious years

# కుట్టు శిక్షణ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోండి

కురుపాం, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త




మహిళలకు ఉపాధి కల్పించే కుట్టు శిక్షణా కేంద్రం ఎంతగానో ఉపయోగ పడుతుందని కనుక దీనిని ఇక్షణ పొందుతున్న మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కురుపాం ఎంపిపి శెట్టి పద్మావతి అన్నారు. శుక్రవారం మండల గుడివాడ గ్రామంలో ఏర్పాటు చేసిన కుట్టు శిఓణ కేంద్రాన్ని ఆమె ప్రారంభిం చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళ వెల్ఫేర్ సొసైటీ వారు ఉచిత శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం ఆనందకరమైన విషయమని ఆమె అన్నారు. స్మాల్ ఇండస్ట్రీస్ డెవలప్మంట్ ఆఫ్ ఇండియా జనరల్ సెక్రటరీ ఎన్.రామకృష్ణ ముఖ్య అతిథిఆ హాజరైన ఆయన మాట్లాడుతూ స్మాల్ ఇండస్ట్రీ బ్యాంకుఆఫ్ ఇండియా హైదరాబాద్ నాంపల్లి వారి ఆర్థిక సహకారంతో ఈ కార్యక్రమం జరుగుతుందని దీనిని దళిత, ఆదివాసి మహిళలు సద్వినియోం చేసుకోవాలని అన్నారు. వమిళా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు జి.పద్మ మాట్లాడుతూ గ్రామీణ నిరుపేద ఎస్.సి, ఎస్.టి కమ్యూనిటీకి చెందిన మహిళలు అమ్మాయిలకు శిక్షణ కార్యక్రమం 45 రోజులు ఇవ్వబడుతుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక స్వచ్ఛంద సంస్థల సభ్యులు గౌస్, మురళి సభ్యులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



విజయనగరం అర్బన్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

విజయనగరం, పార్వతీపురం మన్యం ఉమ్మడి జిల్లాలలో ఈ నెల 9వతేదీన జాతీయ లోక్ అదాలత్ జరుగుతుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.సాయి కల్యాణ్‌చక్రవర్తి ఒక ప్రకటనలోతెలిపారు. ఈ లోక్‌అదాలత్‌లో బ్యాంకులకు సంబందించి కేసులు, కాంపౌండబుల్ క్రిమినల్ కేసులు, సెక్షన్ 138 యాక్ట్‌కు సంబందించి కేసులు, ఎక్సైజ్ కేసులు, మోటారు ప్రమాదబీమా కేసులు, కుటుంబ కలహాలు, కార్మిక సంబందించి కేసులు, విద్యుత్, నీటి పన్నుకు సంబందించిన కేసులు, భూసేరకణకు సంబందించిన కేసులను పరిష్కరించుకోవచ్చునని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి.హెచ్.వి లక్ష్మికుమారి, సీనియర్ సివిలిజడిజ, కార్యదర్శి జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ పాల్గొంటారని తెలిపారు.

# చెరువు గర్భం అక్రమణలపై భూ సర్వే

వేపాడ, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త



నీలకంఠరాజవురం పంచాయతీ పెదగుడిపాల రెవెన్యూ పరిధిలో ఉన్న తాడానవాని చెరువు గర్భంలోని అక్రమణలపై రెవెన్యూ అధికారులు భూ సర్వే నిర్వహించారు. వేపాడ మండల తహశీల్దార్ కె.ప్రసన్న కుమార్ ఆదేశాల మేరకు మండల సర్వేయర్ అప్పలనాయుడు శుక్రవారం తన సిబ్బందితో పెదగుడిపాల రెవెన్యూ పరిధిలోని 154/13లో ఉన్న జిరాయితీ భూములకు, పురాతన కాలం నుంచే ఉన్న గోర్జికి, చెరువు గర్బానికి సంబందించిన సరిహద్దులపై పూర్తిస్థాయిలో రోవర్‌తో డిజిటల్ సర్వే నిర్వహించారు. రెవెన్యూ రికార్డుల ప్రకారం గుర్తించిన సరిహద్దుల మేరకు ఇరువర్గాల వారు ఇకపై నడుచుకోవాలని సర్వేయర్ సూచించారు. ముఖ్యంగా దాసరి కోటేశ్వరరావు జిరాయితీ భూములకు ప్రహారీ నిర్మిస్తుండగా స్థానిక రైతుల అభ్యంతరం తెలిపారు. చెరువు, జిరాయితీ భూములకు సంబందించిన సరిహద్దులపై సర్వే నిర్వహించకుండా నిర్మాణాలు చేయవద్దని అధికారులకు ఫిర్యాదు చేసిన సంగతి విదితమే. ఈ మేరకు భూ సర్వే పూరి చేసి సరిహద్దులను గుర్తించడంతో సమస్య పరిష్కారమైందని రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్‌తో పాటు విఆర్ఒ తాతారావు, భూ యజమాని డి కోటేశ్వరరావు, స్థానిక రైతులు ఎస్.జనాదేవ్, బి.,అప్పారావు, బి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.


ఇండియన్ బ్యాంక్ | सीतम्मपेट शाखा — ఇండియన్ బ్యాంక్ (इंडियन बैंक)

సీతమ్మపేట శాఖ, 47-7-32, సూర్య గార్డెన్స్, 4వ లేన్, ద్వారకా నగర్, విశాఖపట్నం - 530016

(Appendix IV) **స్వాధీనత ప్రకటన**

రూలు 8(1) ప్రకారం (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **ఇండియన్ బ్యాంక్** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13 (12)కు అనుబంధమైన రూల్స్ 9 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత : 1. శ్రీ పీలా రాము నాయుడు, (ఋణగ్రహీత మరియు హామీదారు) మెస్సర్స్ నర్మద కన్‌స్ట్రక్షన్స్ యొక్క మేనేజింగ్ పార్ట్‌నర్,** నివాసం : డి.నెం.6-142, కొత్తవలస గ్రామం, కొత్తవలస, విజయనగరం జిల్లా - 535183. **2. శ్రీ పీలా శ్రీనివాస్, (ఋణగ్రహీత మరియు హామీదారు) మెస్సర్స్ నర్మద కన్‌స్ట్రక్షన్స్ యొక్క పార్ట్‌నర్,** నివాసం : డి.నెం.6-142, కొత్తవలస గ్రామం, కొత్తవలస, విజయనగరం జిల్లా - 535183. వారు డిమాండ్ నోటీసు **తేది.02.11.2023** నాటికి మా యొక్క **సీతమ్మపేట బ్రాంచ్‌**నకు చెల్లించవలసిన **SOD లోన్** బకాయి **రూ.67,32,643.24/-** (అక్షరాల అరవై ఏడు లక్షల ముప్పై రెండు వేల ఆరు వందల నలభై మూడు రూపాయల ఇరవై నాలుగు పైసలు మాత్రమే) మరియు **రూ.2,68,525.57/-**(అక్షరాల రెండు లక్షల అరవై ఎనిమిది వేల ఐదు వందల ఇరవై ఐదు రూపాయల యాభై ఏడు పైసలు మాత్రమే) మరియు **తేది.01.11.2023** నుండి తదుపరి వడ్డీతో కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది. 02-11-2023న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూలు 9 ప్రకారము **తేది.03-02-2024న** దిగువ పేర్కొన్న ఆస్థిని **స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్థి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవిలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా **తేది.31.10.2023** నాటికి చెల్లించవలసిన **SOD లోన్** బకాయి **రూ.67,32,643.24/-**(అక్షరాల అరవై ఏడు లక్షల ముప్పై రెండు వేల ఆరు వందల నలభై మూడు రూపాయల ఇరవై నాలుగు పైసలు మాత్రమే) మరియు **రూ.2,68,525.57/-**(అక్షరాల రెండు లక్షల అరవై ఎనిమిది వేల ఐదు వందల ఇరవై ఐదు రూపాయల యాభై ఏడు పైసలు మాత్రమే) + **తేది.31-10-2023** నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు **ఇండియన్ బ్యాంక్** వారి ఛార్జీకి లోబడి వుందునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

**స్థిరాస్తి వివరములు**

**తనఖా ఆస్తులు :** కొత్తవలస, ఎస్.నెం.122/11, 122/14 పార్ట్, రైల్వే స్టేషన్ దగ్గర, కొత్త వలస హైవే దాటి, వార్డు నెం.6, డి.నెం.8-37/1 లోని 2516.80 చ॥గ॥ల విస్తీర్ణంలో చిన్న భవనంతో గల నివాస స్థలం (భూమి) (డాక్యుమెంట్ - రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.1512/2011, తేది.12.05.2011 ప్రకారం) శ్రీ పీలా రాము నాయుడు మరియు శ్రీ పీలా శ్రీనివాస్ గార్ల పేరున కలదు. ఆర్‌సిసి భవనం విస్తీర్ణం 357.75 చ॥అ॥లు., **కొలతలు : తూర్పు** : 86'0", **దక్షిణం** : 267'0", **పడమర** : 112' 0", **ఉత్తరం** : 243' 0". **హద్దులు: తూర్పు** : ఇతరుల ఖాళీ భూమి, **దక్షిణం:** గండేపల్లి రమణ మరియు అప్పారావు గార్ల ఖాళీ భూమి, **పడమర:** డ్రెయిన్ మరియు ఆ తరువాత పెందుర్తి నుండి కొత్తవలస పోవు ఆర్ & బి రోడ్డు, **ఉత్తరం** : పి. గోవిందు గారికి చెందిన ఖాళీ స్థలం.

తేది : 03-02-2024
ప్రదేశం : విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి
ఇండియన్ బ్యాంక్, సీతమ్మపేట బ్రాంచ్

# మాదక ద్రవ్యాల నివారణపై అవగాహన సదస్సు

ఆముదాలవలస, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త



ఆముదాలవలస ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ సేవా పథకం అధికారి జలుమూరు రవిబాబు ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నివారణపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆముదాలవలస ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కె.రాజారావు విచ్చేసి ప్రసంగించారు. విద్యార్థులు విద్యార్థి దశ నుంచే మాదక ద్రవ్యాల పట్ల అవగాహన కలిగి ఉండాలని, వాటి జోలికి పోకూడదని, మాదక ద్రవ్యాలు సేవించడం వలన నాడీ వ్యవస్థ పూర్తిగా స్తంభించి వారి జీవితాలు పాడవుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతి అవుతున్న గంజాయి, కొకైన్, చరస్, హెరాయిన్ వంటివి సేవించడం వలన మాన మనుగడ నశించిపోతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎస్సై వి.ఎల్.కరుణలత,హెడ్ కానిస్టేబుల్‌శ్రీరామ్మూర్తి,ఇన్‌చార్జ్‌ప్రిన్సి పాల్‌ఎస్.వి.ఎల్.నారాయణరావు,వి.నారాయణరావు,విద్యార్థిని,విద్యార్థులు ,అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామాల్లో కేంద్ర పథకాలకు విశేష స్పందన

ఆముదాలవలస, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త



నియోజకవర్గ కన్వీనర్ పేడాడ సూరపునాయుడు భారతీయ జనతాపార్టీ ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాల పట్ల పల్లెల్లో విశేష ఆదరణ లభిస్తుందని జలజీవన్ మిషన్ విశ్వకర్మ యోజన స్వచ్ఛభారత్ 24 గంటలు కరెంట్, ఫ్రీరేషన్‌తో పాటు కేంద్రం ప్రవేశపెట్టిన అనేక పథకాలు ప్రజలకు మేలు చేసేవిగా ఉన్నాయని పేర్కొన్నారు. అతని వెంట నియోజకవర్గ విస్తారక్ ఉమామహేశ్వరరావు, బిజెపి నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నులిపురుగు మాత్రలను సద్వినియోగం చేసుకోండి

ఆముదాలవలస, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త



సరుబుజ్జిలి మండలంలో వీరభద్రపురం ఎంపీపీ పాఠశాల విద్యార్థులకు జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా నులిపురుగు నివారణ మాత్రలు శుక్రవారం వైద్య సిబ్బందితో పాఠశాల విద్యార్థులకు వేశారు. ఈసందర్భంగా వైద్య సిబ్బంది మాట్లాడుతూ ఒకటి నుంచి ఐదు సంవత్సరాల పిల్లలకు, అంగన్వాడీ కేంద్రాల్లో 5 నుంచి 19 సంవత్సరాల పిల్లలకు పాఠశాలలో డీవార్మింగ్ మాత్రలు ఉచితంగా పంపిణీ చేస్తామన్నారు. ఈ మాత్రలు మధ్యాహ్నం భోజన సమయంలో చప్పరించి మింగవల్సి ఉంటుందని తెలిపారు. రక్తహీనత నివారణకు, చదువుపై ఏకాగ్రత, పోషక విలువలను పెంచుటకు ఈ మాత్రలు ఉపయోగపడతాయని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు కె.రమణబాబు, ఎఎన్ఎం తమ్మినేని అరుణకుమారి, విద్యార్థులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో తొగరాం గ్రామవాసి మృతి

ఆముదాలవలస, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త



ఆముదాలవలస మండలం తొగరాం గ్రామానికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు తమ్మినేని అప్పలరాజు (45) హైదరాబాద్‌లో ప్రమాదవశాత్తు గురువారం రాత్రి మృతి చెందారు. మూడో ఫ్లోర్ భవన నిర్మాణంలో పని చేస్తుండగా పరంజీపై నుంచి ప్రమాదవశాత్తు కిందకి జారి పడడంతో తీవ్ర గాయాలయ్యాయి. తోటి కార్మికులు ఆసుపత్రికి తరలించారు. వైద్యసేవలు పొందుతూ అప్పలరాజు మృతి చెందారు. మృతుడు అప్పలరాజుకు భార్య భారతితో పాటు ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. అప్పలరాజు మృతితో తొగరాం గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

# జగనన్న ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకోవాలి : ఎంపీడీఓ

సంతబొమ్మాళి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త



ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ జి.ఉమాసుందరి అన్నారు. మండలంలోని మర్రిపాడు సచివాలయం పరిధిలో జరిగిన రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని శుక్రవారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి పేదవాడికి వైద్యం అందించాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని పెట్టారని అన్నారు.ఈ సందర్భంగా శిబిరంలో పాల్గొన్న రోగులకు చికిత్సలు,మందులు గురించి అడిగి తెలుసుకున్నారు. నౌపడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ నందిని, పరిమళల ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది రోగులకు వైద్యపరీక్షలు జరిపి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అలాగే కంటి పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్న వారికి ఆపరేషన్‌లకు రిఫర్ చేశారు. ఈ శిబిరంలో పంచాయతీ విస్తరణాధికారి గోపాలరావు,పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, సచివాలయం సిబ్బంది,ఆశా కార్యకర్తలు,అంగన్వాడీ కార్యకర్తలు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# లక్కీడ్రా విజేతలకు కూపన్లు అందజేత

కంచిలి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త



ఈ నెల 7వ తేదీన పలాస డిపో పరిధిలో ఉన్న పొత్తంగి, పాతపట్నం, ఘాటి రూట్‌లో ప్రయాణం చేసిన ప్రయాణీకులకు ఆర్టీసీ సిబ్బంది లక్కి డ్రా తీసిన సంగతి తెల్సిందే. ఘాటి రూట్‌లో నౌపడ రాజేశ్వరి, తమ్మిరెడ్డి నందు, పొత్తంగి రూట్‌లో రుక్మిణి, యు.రోజా, పాతపట్నం రూట్ నందు భామిని త్రినాథ్, పార్వతీశంలు ఈ లక్కి డ్రాలో విజేతలుగా నిలిచారు. వీరికి శుక్రవారం పలాస డిపో మేనేజర్, లక్కి షాపింగ్ మాల్ మేనేజర్ వీరాస్వామి చేతుల మీదుగా వెయ్యి రూపాయలు విలువ గల కూపన్లు అందజేశారు.

# త్వరలో రాష్ట్రానికి మంచి రోజులు వస్తాయి

సంతబొమ్మాళి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త



రానున్న ఎన్నికల్లో టీడీపీ ప్రభుత్వం వస్తుందని రాష్ట్రానికి, మన గ్రామాలకు మంచి రోజులు వస్తాయని సంతబొమ్మాళి మండలం తెదేపా అధ్యక్షులు జీరు భీమారావు అన్నారు. సంతబొమ్మాళిమండలంలోని ల్లవలస ,ఇజ్జువరం,సంతబొమ్మాళి పంచాయతీల్లో టీడీపీ నాయకులు శుక్రవారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ప్రతి ఒక్కరూ కష్టపడి తెలుగుదేశం పార్టీ విజయానికి కృషి చేయాలని ఆయన కోరారు.కార్యక్రమంలో కూచెట్టి కాంతాం ావు,కర్రివిష్ణు,సూరాడ.భీమారావు,పంగ అసిరినాయుడు, కూచెట్టి భానుప్రకాష్, బెండి అరుణ్‌కుమార్, అల్లురమేష్, పప్పు కృష్ణారావు, మెండ రామినాయుడు, గోపాలరావు, దల్లి రాజన్నరెడ్డి, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో ముగిసిన ఇంటింటా ప్రచారం

కొత్తూరు, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ అధినాయకత్వం పిలుపు మేరకు తెదేపా రాష్ట్ర కార్యదర్శి కలమట సాగర్ ఆధ్వర్యంలో కొత్తూరులో గడచినఐదు రోజులుగా తెలుగుదేశం,జనసేన సంయుక్తంగా చేపడుతున్న బాబుష్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం శుక్రవారంతో ఇంటింటా ప్రచారం ముగిసింది.కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ జనసేనపార్టీల ఉమ్మడి మేనిఫెస్టోలో ఉన్న అంశాలను తెదేపా రాష్ట్ర కార్యదర్శి కలమట సాగర్ ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా భవిష్యత్తు తరాల యువతకు, మహిళలకు, రైతులకు ఇస్తున్న హామీలను పలు వీధుల్లో ఇంటింటికి వెళ్లి తెలిపారు. అలాగే కరపత్రాలను పంపిణీ చేసి అనంతరం రచ్చబండ కార్యక్రమం జరిపారు. కార్యక్రమంతో తెదేపా రాష్ట్ర కార్యదర్శి కలమట సాగర్ వెంట మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పొత్రకొండ మోహనరావు, మాతల గాంధీ,మెట్టూరుబిట్1 సర్పంచ్‌అదపాకలశంకరరావు, కొప్పల రామకృష్ణ,లోతుగెడ్డభవగావన్‌దాస్‌నాయుడు,నెల్లి అమృతరావు, కోటేశ్వరరావు,నాగళ్ల అప్పన్నలతో పాటు జనసేన నాయకులు,గ్రామస్తులు,మహిళలు తెదేపా కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# కొత్తమ్మతల్లి ఆదాయం రూ.4,67,269లు

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

కోటబొమ్మాళిలో వేంచేసియున్న కొత్తమ్మతల్లి ఆలయంలోని ధర్మహుండీలలోని ఆదాయం శుక్రవారం లెక్కించగా 4లక్షల 67వేల 269 రూపాయలు సమకూరినట్లు ఆలయ ఈఓ వాకచర్ల రాధాకృష్ణ తెలిపారు. అయితే ఈ ఆదాయం 69 రోజులకు గాను సమకూరిందన్నారు. ఈలెక్కింపు కార్యక్రమానికి జివిబిఎస్ రవికుమార్, సీనియర్ అసిస్టెంట్ జిల్లా దేవాదాయశాఖ అధికారి వారి కార్యాలయం వారి పర్యవేక్షణలో జరిగిందన్నారు. అలాగే ధర్మకర్తల మండలి చైర్మన్ బోయిన మాధవి కృష్ణారావు, సభ్యులు, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

# నారా లోకేష్ శంఖారావం సభను జయప్రదం చేయండి

శ్రీకాకుళం, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త



శంఖారావం కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పలాస నియోజకవర్గానికి వస్తున్న సందర్భంగా గౌతు శిరీష పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకులుతో సమావేశం నిర్వహించారు. శంఖారావం కార్యక్రమం కేదారిపురం దగ్గర్లో కంబిరిగాం కూడలిలో విబిసిటీలో మధ్యాహ్నం 1గంటకు విచ్చేయుచున్న సందర్భంగా కార్యకర్తలు, అభిమానులు, నాయకులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# హోంజరాం సచివాలయం ఆకస్మిక తనిఖీ చేసిన ఎంపీడీఓ

సంతకవిటి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త



హోంజరాం సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎస్.రామకృష్ణ అన్ని రికార్డులు పరిశీలించి మార్పులు చేర్పులు చేయమని సూచించడం జరిగింది. అలాగే సచివాలయం పరిధిలో ఉన్న ఆరోగ్యశ్రీ కార్డులు ఎన్ని పంపించారు తెలుసుకున్నారు. ఈ సచివాలయం పరిధిలో 442 కార్డులు పంపిణీ చేయడం జరిగిందని కార్యదర్శి మోహనరావు తెలిపారు. అలాగే ఆరోగ్యశ్రీ యాప్‌ని డౌన్‌లోడ్ చేయించుకోవాలని, దీనిపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఎంపీడీఓ సూచించారు. ఇప్పుడు వస్తున్న ఆరోగ్యశ్రీ కార్డులు 25లక్షలు విలువైనదని దీనిని ప్రజలందరికీ తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రఘునాధ ఆచారి, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ

సంతకవిటి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త



జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా మండల పరిషత్ అధ్యక్షులు సిరిపురపు మంజు హోంజరం ఎంపీయుపీ స్కూల్‌లో పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ టాబ్లెట్ ప్రతి విద్యార్థి వేసుకోవాలని ఆరోగ్యంగా ఉండాలని కోరారు. ఈ టాబ్లెట్లను వేసుకోకపోవడంవల్ల మన పిల్లలు ప్రతిరోజు మట్టిలో ఆటలు ఆడుతుంటారు. మట్టిలో ఆటలు ఆడడం వల్ల చేతి గోలల్లో మట్టి పేరుకుపోయి ఉంటుంది. మనం చేతులు పరిశుభ్రం చేసుకోకపోతే ఆహారం తినేటప్పుడు గోలల్లోని మట్టి ఆహారం ద్వారా పొట్టలోకి చేరుతుంది.అక్కడి నులిపురుగులు తయారవుతాయి. మనం తినే ఆహారాన్ని నులిపురుగులు తినేస్తూ ఉంటాయి. కాబట్టి ప్రతి విద్యార్థి ఈటాబ్లెట్లును వేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ, పరిపాలన అధికారి, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, కార్యదర్శి రఘునాధాచారి, స్కూల్ హెచ్‌ఎం, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# 'రహదారికి ఇరువైపులా సెంట్రింగ్ లైట్లు సరి చేశారు'

రాజాం, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

**వార్త ప్రభావం**



రాజాం మున్సిపాలిటీ పరిధిలో సెంట్రింగ్ లైట్లు వెలగకపోవడంతో బుధవారం ప్రభాతవార్తలో 'నిర్వహణ లోపంతో రాజాంలో చిమ్మ చీకట్లు' అనే శీర్షికతో ప్రచురితమైన వార్తకు స్పందించిన మున్సిపల్ కమిషనర్ జె.రామప్పనాయుడు. శ్రీకాకుళం ప్రధాన రహదారి నుంచి బొబ్బిలి వెళ్లే రహదారి వెంబడి నూతనంగా ఏర్పాటు చేసిన సెంట్రింగ్ లైట్లు మరమ్మతులకు గురి కావడంతో వాటిని సరి చేసి వెలింగించేటట్లు చేశారు. వీటితో పాటు రహదారులకు మధ్యలో వేసిన చెట్లు కొమ్మలు పెరిగి రహదారుల పైకి వస్తుండడం చూసి వాటిని కూడా తొలగించే ప్రక్రియ చేపట్టారు.

# జిఎంఆర్ ఐటి ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక సేవా శిబిరాలు

రాజాం, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త



రాజాం జిఎంఆర్ ఐటి ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో తాటిపూడి గ్రామంలో సుమారు 7 రోజుల పాటు ఎన్ఎస్ఎస్ ప్రత్యేక సేవా శిబిరాన్ని గ్రామ సర్పంచ్ ప్రతినిధి బాబూరావు లాంఛనంగా ప్రారంభించారు. ముందుగా గ్రామ ప్రజల సమస్యలను తెలుసుకుని వారికి ఏఏ సేవా కార్యక్రమాలు ఎంత మేరకు అవసరమో వాటిని నిర్వహిస్తున్నట్లు కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కె.వి.ఎస్.ప్రసాద్ తెలిపారు.ఈ శిబిరం శనివారం నుంచి మొదలవుతుందని ఆ రోజు జిఎంఆర్ వరలక్ష్మి కేర్ ఆసుపత్రి, రాగోలు జెమ్స్ ఆసుపత్రి వైద్యుల సమక్షంలో స్త్రీలకు సంబంధించిన వ్యాధులకు, చర్మానికి సంబంధించిన వ్యాధులకు కంటి చికిత్సలు, ఉచిత వెటర్నరీ సేవలను ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు.ఈ అవకాశాన్ని గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు.తదుపరి స్వచ్ఛభారత్, పచ్చదనం, పరిశుభ్రత అనే విషయాలపై విద్యార్థులకు పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా స్థానిక వైద్య సిబ్బంది సమక్షంలో పాఠశాల విద్యార్థులకు నులిపురుగులు మాత్రలు వేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ప్రతినిధి బాబూరావుతో పాటు జిఎంఆర్ ఐటి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం మేనేజర్ ప్రసాద్, యూనిట్ సిబ్బంది, గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

# కొలరాళ్ల ప్రక్రియను పరిశీలించిన ఆర్డీఓ

వీరఘట్టం, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త



రీ సర్వేలో భాగంగా మండలంలోని విక్రమపురం గ్రామంలో జరుగుతున్న కొలరాళ్ల ప్రక్రియను పాలకొండ ఆర్‌డిఓ వి.వెంకటరమణ శుక్రవారం స్వయంగా పరిశీలించారు. భూముల రీసర్వేలో ఎటువంటి తేడాలు లేకుండా పక్కాగా నిర్వహించాలని, దీనిపై అధికారులు, సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించి తప్పులు సడలకుండా రీసర్వేను నిర్వహించాలని ఆయన సూచించారు. కొలతల సరిహద్దుల్లో కొలరాళ్లను పక్కాగా అమర్చాలని రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆయన అన్నారు. అలాగే రెవెన్యూకు సంబంధించిన కార్యకలాపాలు అన్నింటినీ ఎటువంటి ఫిర్యాదులకు తావు లేకుండా నిర్వహించాలని ఆయన ఆదేశించారు. ఈయనతో పాటు తహశీల్దార్ జయప్రకాష్, డిప్యూటీ తహశీల్దార్ చందక సత్యన్నారాయణ, విఆర్వోలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నారా లోకేష్ పర్యటన విజయవంతం చేయండి టీడీపీ ఇన్‌చార్జ్ నిమ్మక జయకృష్ణ పిలుపు

వీరఘట్టం, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త



ఈ నెల 13వ తేదీన జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ శంఖారావం కార్యక్రమంలో భాగంగా పాలకొండ నియోజకవర్గంలో పర్యటించనున్నారని కావున శంఖారావం సభను విజయవంతం చేయాలని పాలకొండ నియోజకవర్గ తెలుగుదేశం నాయకులకు, క్యాకర్తలకు, అభిమానులకు, జనసేన నాయకులకు, జనసైనికులకు పాలకొండ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ నిమ్మక జయకృష్ణ పిలుపునిచ్చారు. శుక్రవామం జామి కాంప్లెక్స్ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. శంఖారావం సభకు ప్రజలు, అభిమానులు, కార్యకర్తలు తరలి వచ్చి పూర్తిస్థాయిలో విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా టీడీపీ ఐక్యతను చాటి చెప్పాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంటరీ బీసీ సెల్ కన్వీనర్ పొదిలాపు క్రిష్ణమూర్తి నాయుడు, వీరఘట్టం టౌన్ పార్టీ అధ్యక్షులు జామి లక్ష్మీనారాయణ, వీరఘట్టం మండల పార్టీ అధ్యక్షులు ఉదయాన ఉదయ్ భాస్కర్,వీరఘట్టం పట్టణ శాఖ సీనియర్ టీడీపీ నాయకులు బల్ల హరిబాబు, మండల తెలుగు యువత అధ్యక్షులు మాచర్ల అనిల్‌బాబు, మండల తెలుగు యువత అధ్యక్షులు మాచర్ల అనిల్‌బాబు,మండల ప్రధాన కార్యదర్శి చింత ఉమామహేశ్వరరావు, పట్టణశాఖ తెలుగు యువత అధ్యక్షులు పప్పల మహేష్, వివిధ విభాగాల అధ్యక్షులు,ముఖ్యనాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# కొత్తమ్మతల్లి ఆదాయం రూ.4,67,269లు

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త



కోటబొమ్మాళిలో వేంచేసియున్న కొత్తమ్మతల్లి ఆలయంలోని ధర్మహుండీలలోని ఆదాయం శుక్రవారం లెక్కించగా 4లక్షల 67వేల 269 రూపాయలు సమకూరినట్లు ఆలయ ఈఓ వాకచర్ల రాధాకృష్ణ తెలిపారు. అయితే ఈ ఆదాయం 69 రోజులకు గాను సమకూరిందన్నారు. ఈలెక్కింపు కార్యక్రమానికి జివిబిఎస్ రవికుమార్, సీనియర్ అసిస్టెంట్ జిల్లా దేవాదాయశాఖ అధికారి వారి కార్యాలయం వారి పర్యవేక్షణలో జరిగిందన్నారు. అలాగే ధర్మకర్తల మండలి చైర్మన్ బోయిన మాధవి కృష్ణారావు, సభ్యులు, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నవారిలో ఉన్నారు.


శ్రీకాకుళం వార్త
25 Glorious years



# జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా వైఎస్సార్‌సీపీ కోశాధికారి సిరిపురం

కొత్తూరు, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త



కొతూతరు సచివాలయం–1 పరిధిలో శుక్రవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో స్థానిక వైస్ ఎంపీపీ, వైకాపా జిల్లా కోశాధికారి లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగపర్చుకోవాలన్నారు. అలాగే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి వచ్చిన ప్రజలతో లోతుగెడ్డ మాట్లాడుతూ ఇటువంటి ముఖ్యమంత్రి మునుపెన్నడు చూడలేదని దేశంలోనే పేదల ఆరోగ్యం కోసం ఇంటింటికి డాక్టర్లను పంపించే ఏకైక ముఖ్యమంత్రి మన జగనన్న మాత్రమేనని అటువంటి జగనన్నకి తోడుగా మనం ఎప్పుడు ఉండాలని లోతుగెడ్డ తులసి వరప్రసాదరావు అన్నారు. అలాగే పేదల కోసం ఆరోగ్యశ్రీ, గ్రామస్థాయిలో విలేజ్ క్లీనిక్‌లు, పిహెచ్‌సిలు, మెడికల్ కాలేజ్‌లు ఇలా ఎన్నో రకాలుగా పేదల ఆరోగ్యం కోసం పాటుపడుతున్న ఏకైక ముఖ్యమంత్రి మన జగనన్నేనని ఆయన కొనియాడారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న రోగులకు తులసి వరప్రసాదరావు చేతుల మీదుగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆయనతో పాటు వైద్య సిబ్బంది,మాజీ సర్పంచ్ టంకాల రమణరావు, వైఎస్సార్‌సీపీ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి రేగెటి కన్నయ్యస్వామి, పల్ల రామకృష్ణ, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

# ఎన్నికల శంఖారావం సభాస్థలాన్ని పర్యవేక్షించిన రమణమూర్తి

నరసన్నపేట, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువ నాయకుడు నారా లోకేష్‌బాబు ఎన్నికల శంఖారావం సభలో భాగంగా ఈ నెల 12వ తేదీన నియోజకవర్గం, జమ్ము జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన సభ స్థలాన్ని మాజీ శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ బగ్గు రమణమూర్తి, నియోజకవర్గ నాయకులు పర్యవేక్షించారు.

# చేయూత లబ్ధిదారులందరికీ అవగాహన కల్పించండి : ఏపీఎం

ఆముదాలవలస, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త



ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని అర్హత గల మహిళలందరికీ అందిస్తున్న వైఎస్సార్ చేయూత నిధులతో వారి కుటుంబానికి అదనపు ఆదాయం వచ్చే అవకాశం ఉన్న జీవనోపాదులను ఎంపిక చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని వైఎస్సార్ క్రాంతి పదం అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మారావు తమ సిబ్బందికి సూచించారు. శుక్రవారం కలివరం దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన క్లస్టర్ స్థాయి సిబ్బంది సమీక్ష సమావేశంలో పాల్గొని మాట్లాడారు. గ్రామీణ ప్రాంతంలో చిన్న తరహా కుటీర పరిశ్రమల అభివృద్ధితో పాటు కిరాణా మార్ట్‌ల ఏర్పాటు, పశుపోషణ, పాల ఉత్పత్తుల పెంపుదలకు ప్రోత్సహించాలన్నారు. గ్రామీణ ప్రాంతంలో చేయూత లబ్ధిదారులు ఏర్పాటు చేసుకున్న యూనిట్లకు అవసరమైన పెట్టుబడి రుణ సౌకర్యాన్ని శ్రీనిధి బ్యాంక్ ద్వారా అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ కోఆర్డినేటర్ చంద్రరావు, రైతు సంఘాల కోఆర్డినేటర్ రామప్పడుతో పాటు కనివరం క్లస్టర్ పరిధిలో గల విఓఏలు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు అమ్మకాలు

కొత్తూరు, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త



స్థానిక ఎంపీడీఓ కార్యాలయం వద్ద శుక్రవారం ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల అమ్మకాలను కొత్తూరు డివిజన్ మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ ఆధ్వర్యంలో చేపట్టారు. ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోలులో మండల విద్యాశాఖాధికారి శ్రీనివాసరావు మరియు సిబ్బంది హాజరై ఉత్పత్తులు కొనుగోలు చేశారు. అమ్మకాల్లో భాగంగా పసుపు 5 కేజీలు,కంది 5 కేజీలు,కొర్రలు 5 కేజీలు, సామలు 2 కేజీలు, అరటి పళ్లు 5 డజన్లు, అరటి కాయలు 5 డజన్లు, ఆనపకాయలు 5 వంగ 5 కేజీలు,టమాటా 10 కేజీలు,రెడ్‌రైస్ 2కేజీలు,బ్లాక్ రైస్ 2 కేజీలు,స్వీట్ కార్న్ 10కేజీలు,బొప్పాయి 5 కేజీలు,ముల్లంగి 5 కట్టలు అమ్మకాలు జరిగాయి.కార్యక్రమంలో మాస్టర్ శిక్షకులు సూర్యనారాయణ,యూనిట్ ఇన్‌చార్జ్ చిన్నమ్మి,ఐసిఆర్‌పి ముఖలింగం తదితరులు హాజరయ్యారు.

# లిఫ్ట్ పని చేయకపోవడంతో రైల్వే ప్రయాణీకులు ఆందోళన

ఆముదాలవలస, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

శ్రీకాకుళం రోడ్డు ఆముదాలవలసలో రైల్వే ప్రయాణీకులు కోసం నిర్మించిన లిఫ్ట్ సహాయంతో కిందకు దిగడానికి ఎక్కారు. మార్గమధ్యలో లిఫ్ట్ పని చేయకపోవడంతో ప్రయాణీకులు ఒక్కసారి ఆందోళన చెందారు. రైల్వేసిబ్బంది వచ్చి పరిస్థితిని చక్కదిద్దారు. అప్పుడు ప్రయాణీకులు ఊపిరి పీల్చుకున్నారు. కరెంటు లేకపోవడంతో లిఫ్ట్ పని చేయలేదని రైల్వే సిబ్బంది తెలిపారు.

# డీవార్మింగ్ విజయవంతం

హిరమండలం, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

జాతీయ నులిపురుగుల దినోత్సవం హిరమండలం పిహెచ్‌సి పరిధిలో శుక్రవారం విజయవంతమైందని వైద్యాధికారి ఫరూక్ హుస్సేన్ అన్నారు. 3850 మందిపిల్లలకు, విద్యార్థులకు గాను 3550 మంది పిల్లలకు నులిపురుగులు నివారణ మాత్రలను వైద్య సిబ్బంది మింగించారు. ప్రతి అంగన్వాడీ, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో ఆశ కార్యకర్తలు, వైద్య సిబ్బంది, ఎఎన్ఎంలు వెళ్లి పిల్లలకు నులిపురుగులు మాత్రలు మధ్యాహ్న భోజనం తర్వాత మింగినట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కిల్లారి రాంబాబు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# నులిపురుగుల నివారణకు ఆల్బెండ్‌జోల్

జలుమూరు, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త



జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా జలుమూరు, సవిరిగాం, అచ్యుతాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో అంగన్వాడీ పిల్లలకు,జూనియర్ కళాశాల పిల్లలకు కూడా వైద్యాధికారులు తాడేల శ్రీకాంత్, గురునాధరావు,పి.సుజాత,మెడికల్‌సిబ్బంది పర్యవేక్షణలో నులిపురుగులు మాత్రలు (ఆల్బెండ్‌జోల్) వేయించారు.మూడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో 98% మాత్రలను వేయించారు. జలుమూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు వైద్యాధికారి శ్రీకాంత్,ప్రిన్సిపాల్ దొంపాక వేణుగోపాలరావు ఆధ్వర్యంలో టాబ్లెట్స్ వేశారు.ఆయన మాట్లాడుతూ మధ్యాహ్నం భోజనం చేసిన అరగంట తర్వాత ఆల్బెండ్‌జోల్ మాత్రలు పిల్లలకు ఇచ్చారు. వైద్యసిబ్బంది పర్యవేక్షణలో మాత్ర గొంతులో ఇరుక్కోకుండా దానిని బాగా చప్పరించి శుభ్రమైన నీటితో కలిపి మింగాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎస్‌లు చిన్నరాజులు,సోమేష్,వైద్యసిబ్బంది,ఆశావర్కర్లు అంగన్వాడీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నాశిరకం పప్పును వినియోగించకూడదు

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త



మధ్యాహ్న భోజన పథకం ద్వారా విద్యార్థులకు అందజేస్తున్న భోజనంలో నాణ్యమైన పప్పును మాత్రమే వినియోగించాలని నాశిరకం పప్పును వినిగించకూడదని విజయవాడకు చెందిన ఆహార సంస్థ అధికారి బి.కాంతారావు అన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన వంట ఏజెన్సీ వారితో మాట్లాడుతూ పప్పు రెండు రకాలుగా ఉంటుందని మీరు వినియోగిస్తున్నది నాశిరకం పప్పు అని నాణ్యమైన పప్పు కొనుగోలు చేయాలని తోటకూర పప్పులో పప్పు శాతం తక్కువగా ఉందని పప్పు ఎక్కువగా వేయాలని సూచించారు. అలాగే మండలం చీపుర్లపాడు గ్రామంలో రేషన్ షాపులో నిల్వలు,రికార్డులు పరిశీలించారు.ఈపరిశీలనలో ప్రధానోపాధ్యాయులు డి.గోవిందరావు,ఉపాధ్యాయులు సామ సంజీవరావు,సివిల్‌సప్లయ్ డిటీ కె.రాము,వసతి గృహ సంక్షేమాధికారులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

10-2pg10fVA.qxd:10-2pg10fVA.qxd 1/1/02 6:23 AM Page 1



# కంగారూలను వణికించిన విండీస్



పెర్త్: స్వదేశంలో వెస్టిండీస్‌తోజరుగుతున్న మూడు మ్యాచ్‌ల సిరీస్‌లోభాగంగా టి20 తొలి మ్యాచ్‌లో కరీబియన్ వీరులు కంగారూలకు దడపుట్టించారు. హోబర్ట్ వేదికగా ముగిసిన మొదటి టి20లో ఆసీస్ 213 పరుగుల భారీ స్కోరుచేసినా విజయం కోసం చివరి బంతి వరకూ పోరాడింది. లక్ష్యఛేదనలో విండీస్ నిర్ణీత 20 ఓవర్లలో ఎనిమిది వికెట్లు కోల్పోయి 202

## ఉత్కంఠపోరులో చివరికి ఆసీస్‌దే గెలుపు

పరుగులుచేసింది. విజయానికి దగ్గరగా వచ్చినా ఆజట్టు 11 పరుగుల తేడాతో ఓడిపోయింది. ఈ మ్యాచ్‌లోనే డేవిడ్ వార్నర్ 36 బంతుల్లో 70 పరుగులుచేసాడు. ఆతడికే ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్ అవార్డు లభించింది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌చేసిన ఆసీస్ ఆదినుంచే దూకుడుగా ఆడింది. ఇటీవలే టెస్టులు వన్డేలకు రిటైర్మెంట్ ప్రకటించి స్వల్పవిరామం తర్వాత తిరిగి అంతర్జాతీయ స్థాయిలో మ్యాచ్ ఆడుతున్న వార్నర్ దంచికొట్టాడు. మరో ఓపెనర్ జోష్ ఇంగ్లీష్ 39 పరుగులుచేసాడు. తొలి వికెట్‌కు 93 పరుగులు జోడించారు. ఇద్దరి తర్వాత ఆసీస్ బ్యాటింగ్ లైనప్ తప్పింది. మార్ష్ 16, మ్యాక్స్‌వెల్ 10, స్టోయినిస్ తొమ్మిది పరుగులతో విఫలం అయ్యారు. చివరిలో టిమ్‌డేవిడ్ 37 , మాథ్యూ వేడ్ 21పరుగులుచేసి ఆసీస్‌కు భారీస్కోరు తెచ్చారు. ఛేదనలో విండీస్‌కూడా దంచికొట్టింది. ఓపెనర్లు బ్రాండన్‌కింగ్ 53, జాన్సన్ ఛార్లెస్ 42లు తొలివికెట్‌కు 8.3 ఓవర్లలోనే 89 పరుగులు జోడించారు. ఆసీస్‌స్పిన్నర్ ఆడమ్‌జంపా, స్టొయినిస్‌లు ఇచ్చిన షాకులతో విండీస్ కోలుకోలేకపోయింది. ఛార్లెస్ వన్‌డౌన్ బానయటర్ నికోలస్‌పూరన్ 18 పరుగులకే జంపా ఔట్ చేసాడు. బ్రాండన్‌కింగ్; షైహోప్‌లను స్టొయినిస్ ఔట్‌చేసాడు. కెప్టెన్ రోవ్‌మన్ పావెల్ 14పరుగులతోపూర్తిగా నిరాశపరిచాడు. ప్రమాదకర ఆండ్రీ రసెల్‌ను ఒకనకపరుగుతోనే జంపా ఔట్ చేసాడు. చివరిలో జేసన్ హోల్డర్ 34 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. మరోరెండు బంతులు ఉంటే హోల్డర్ విండీస్‌కు విజయం తెచ్చేవాడు. ఇరుజట్లమధ్య ఆడిలైడ్ వేదికగా రెండో టి20 ఈనెల 11న జరగాల్సి ఉంది.



## శాఫ్ చాంపియన్‌షిప్‌లో భారత్-బంగ్లాసంయుక్త విజేతలు

ఢాకా: శాఫ్ అండర్19 మహిళల ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో తలపడిన భారత్ బంగ్లాదేశ్ జట్లను సంయుక్త విజేతలుగా ప్రకటించాల్సి వచ్చింది. తొలుత నిర్ణీత సమయంలో 1-1తో ఇరుజట్లు నిలవగా మ్యాచ్ పెనాల్టీ షూటౌట్‌కు వెళ్లింది. అక్కడా 11-11తో సమంగా నిలిచాయి. దీనితో విజేతను నిర్ణయించడంపై నిర్వాహకులు టాస్ వేసారు. ఇందులోభారత్ గెలిచినట్లు తొలుత ప్రకటించారు. దీనిపై బంగ్లాదేశ్ జట్టుతోపాటు అక్కడి అభిమానులు తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేసారు. కొందరు ఫ్యాన్స్ మైదానంలోకి రాళ్లు మంచినీటి సీసాలను విసిరినట్లు వార్తలు వచ్చాయి. చివరకు ఇరుజట్లను సంయుక్త విజేతగా నిర్ణయిస్తూ ప్రకటించారు. సుమారు రెండు గంటల తర్వాత భారత క్రీడాకారిణులను కట్టుదిట్టమైన భద్రత మధ్య మైదానం వెలుపలికి తెచ్చారు. ఈసంఘటనపై ఎఐఎఫ్‌ఎఫ్ ప్రధాన కార్యదర్శి సతనయనారాయణ్ స్పందించారు. స్థానిక ఫ్యాన్స్ నుంచి ఇలాంటిప్రవర్తన ఊహించలేదని, టాస్‌ద్వారా విజేతగా తేల్చిన తర్వాత బంగ్లా ఫ్యాన్స్ మాపై కొన్ని వస్తువులు విసరడం ఎంతో బాధించిందని, అధికారులు కూడా విజ్ఞప్తి చేయడంతో సంయుక్త విజేతలుగా ట్రోఫీనీ అందుకునేందుకు అంగీకరించామని తెలిపారు. ఆయితే శాఫ్ నిర్వాహకులు తీసుకున్న నిర్ణయంపై భారత్‌ఫ్యాన్స్ విమర్శలు గుప్పించారు. ఒత్తిడికి తలొగ్గి ఎలా నిర్ణయాలుతీసుకుంటారని సోషల్‌మీడియాలోప్రశ్నలు కురిపిస్తున్నారు. బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లోభారత్‌జట్టు ఆధిపత్యం చూపించింది.

## తన భార్యపై తండ్రి అనిరుధ్ విమర్శలు కొట్టివేసిన జడేజా



**అహ్మదాబాద్:** స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా భార్యపై జడేజా తండ్రి సంచలన ఆరోపణలుచేసాడు. ఆమె వల్లే మా కుటుంబంలో విభేదాలు వచ్చాయని ఆరోపించాడు.జడేజా తండ్రి అనిరుద్‌సింగ్ ఇటీవల ఒక మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో జడేజా భార్య రివాబాపై తీవ్ర ఆరోపణలుచేసాడు. అయితే స్టార్ జడేజా మాత్రం రివాబాకు మద్దతుగా నిలిచాడు. ఎమ్మెల్యే అయిన భార్య ప్రతిష్టను దెబ్బతీయాలనే తన తండ్రి అసత్య ఆరోపణలు చేసాడని జడేజా అన్నాడు. ఆయన చేసిన ఆరోపణలు పట్టించుకోనవసరం లేదని మా తండ్రి మాటలను నేను ఖండిస్తున్నానని, ఇదంతా నాభార్య గౌరవం దెబ్బతీసే ప్రయత్నంలో భాగమేనని ఇన్‌స్టాలో జడేజా పోస్టుచేసాడు. జడేజా తండ్రి అనిరుధ్ ఈమధ్య ఇంటర్వ్యూల్లో మాట్లాడుతూ జడేజా నాకొడుకు అయినందుకు నా గుండె మండిపోతోంది. రివాబాను ఆతడు 2016 ఏప్రిల్‌లో పెళ్లిచేసుకున్నాడు. ఆమెను వివాహంచేసుకోడం నాకు అసలు నచ్చలేదు. ఆమె మా ఇంటోలన అడుగుపెట్టినప్పటినుంచి మా కుటుంబంలో విభేదాలువచ్చాయి. రివాబా దృష్టంతా జడేజా డబ్బు మీదనే. పెళ్లి అయిన కొన్నిరోజులకే ఆమె ఆస్థిమొత్తం తనపేరిట రాయాలని మావాడిని ఇబ్బంది పెట్టిందని అనిరుద్ ఇంటర్వ్యూలో సంచలన ఆరోపణలుచేసాడు.

## నాకుమార్తెతో మాట్లాడలేకపోతున్నా -మహ్మద్‌షమీ

**ముంబయి:** తన కుమార్తె ఐరాను కలుసుకోలేక పోతున్నానని పేసర్ మహ్మద్‌షమీ ఆవేదన వ్యక్తంచేసాడు. విభేదాలవల్లకొన్నాళ్లుగా షమీ తన భార్య హసిన్‌జహాన్‌కు దూరంగా ఉంటున్నారు. ఈనేపథ్యంలో కుమార్తెను చూడటానికి మాట్లాడటానికితనను అనుమతించడంలేదని కొన్ని సందర్భాల్లో మాత్రమే మాట్లాడుతున్నానని ఆక్రోశించాడు. మహ్మద్‌షమీ హసిన్‌జహాన్‌కు 2014లో వివాహం కాగా 2015లో ఐరా జన్మించింది. తర్వాత ఇద్దరిమధ్య మనస్పర్థలు రావడంతో వారు విడిపోయారు. ఎవరూ తన కుటుంబాన్ని పిల్లలను కోల్పోవాలనుకోరని, కానీ కొన్ని పరిస్థితులు మనచేతుల్లో ఉండవని, తనను చాలా మిస్ అవుతున్నట్లు షమీ చెప్పాడు. తాను అనుమతిస్తేనే తాను ఐరాతో మాట్లాడగలనని, నా కుమార్తె నాతో మాట్లాడటం అనేది ఆమెపై



ఆధారపడిఉందన్నాడు. తానుఆరోగ్యంగా ఉంటూ అన్నింటా విజయం సాధించాలని కోరుకుంటున్నట్లు తెలిపాడు. హసిన్‌కు నాకుమధ్య జరిగే వివాదం మావరకూమాత్రమే. అక్కడ ఐరా సంతోషంగా ఉంటుందనే భావిస్తున్నట్లు షమీ వెల్లడించాడు.

## అరుదైన రికార్డుసాధించిన డేవిడ్ వార్నర్!



**మెల్‌బోర్న్:** టెస్టు, వన్డే ఫార్మాట్‌లకు వీడ్కోలుపలికిన ఆస్ట్రేలియా స్టార్‌ప్లేయర్ డేవిడ్ వార్నర్ మరోఘనత సాధించాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో అన్ని ఫార్మాట్‌లలో వందకుపైగా మ్యాచ్‌లు ఆడిన తొలి ఆసీస్‌క్రికెటర్‌గా రికార్డు సాధించాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో ఈ ఫీట్‌సాధించిన మూడో ప్లేయర్‌గా నిలిచాడు. ఆసీస్‌పర్యటనలోభాగంగా వెస్టిండీస్ జట్టు ఆతిథ్య జట్టుతో టి20 సిరీస్ ప్రారంభించింది. హోబర్‌నడ వేదికగా జరిగిన మ్యాచ్ డేవిడ్ వార్నర్‌కు వందో టి20 మ్యాచ్. ఆసీస్ తరపున 2009లో అరంగేట్రంచేసిన ఈ 37 ఏళ్ల లెఫ్ట్ హ్యాండర్ ఇప్పటివరకూ 112 టెస్టులు, 161 వన్డేలు, 100 టీ20 మ్యాచ్‌లు ఆడాడు. దీనితో ఈఫీట్‌సాధించిన తొలి ఆసీస్‌ప్లేయర్‌గా నిలిచాడు. అలాగే వందకుపైగా టి20 మ్యాచ్‌లు ఆడిన మూడో ఆసీస్‌ప్లేయర్‌గాకూడా వార్నర్ నిలిచాడు. మాజీ కెప్టెన్ ఆరోన్‌ఫించ్ 103, గ్లెన్‌మాక్స్‌వెల్‌లు 100 మ్యాచ్‌లతో వార్నర్‌కంటేముందున్నారు. వెస్టిండీస్‌తో జరిగిన తొలి టి20 మ్యాచ్‌లో డేవిడ్ వార్నర్ చెలరేగిపోయాడు. ఓపెనర్‌గా వచ్చి కేవలం 22 బంతుల్లోనే అర్ధసెంచరీ పూర్తి చేసాడు. మొత్తంగా 36 బంతులు ఎదుర్కొని 12 ఫోర్లు, సిక్సర్‌సాయంతో 70 పరుగులుచేసి ఔట్ అయ్యాడు. ఇక రానున్న టి20 ప్రపంచకప్ తర్వాత తాను టి20 ఫార్మాట్‌కు కూడా గుడ్‌బై చెపుతున్నట్లు ప్రకటించాడు. ఈ ఏడాదిజూన్‌లోజరిగే టి20ప్రపంచకప్ తర్వాత అంతర్జాతీయ క్రికెట్‌కుగుడ్‌బై చెపుతానని చెప్పాడు.

## అది నిజంకాదు.. డివిలియర్స్ యూటర్న్!

**ముంబయి:** ఇంగ్లండ్‌తోజరుగుతున్న టెస్ట్ సిరీస్‌లో టీమిండియా క్రికెటర్ విరాట్‌కోహ్లీ ఆడటంలేదన్న సంగతి తెలిసిందే. కోహ్లీ రెండో బిడ్డకు తండ్రి కాబోతున్నాడని, అందుకే కుటుంబంతో సమయం గడిపేందుకు కొంత రెస్ట్ తీసుకున్నట్లు సౌతాఫ్రికా మాజీక్రికెటర్ ఎబీ డివిలియర్స్ వెల్లడించిన సంగతి తెలిసిందే. దీనితో కోహ్లీ అందుకే ఇంగ్లండ్‌సిరీస్‌కు రావడంలేదని ఫ్యాన్స్ అంతా భావించారు. అయితే ఇపుడు డివిలియర్స్ ఒక్కసారిగా మాటమార్చాడు. తన స్టేట్‌మెంట్‌పై యూటర్న్ తీసుకున్నాడు. కోహ్లీ విషయంలో ఏంజరుగుతున్నదో తనకు తెలియదన్నాడు. క్రికెట్‌కంటే కుటుంబానికి తొలిప్రాధాన్యం ఉంటుంది.నేను ఇచ్చిన సమాచారం తప్పు ముమ్మాటికీ అది నిజంకాదు.విరాట్ తన ఫ్యామిలీకోసం ఏంచేయాలనుకుంటున్నాడో అదే కరెక్ట్. ఆతడు బాగుండాలనే కోరుతున్నట్లు తెలిపాడు.

## వాణిజ్యం

# స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు

**ముంబై, ఫిబ్రవరి 9:** గత నెల రోజులుగా బంగారం ధరలు అస్థిరంగా ఉన్నాయి. ఇప్పటి వరకు తగ్గుతూ వచ్చిన బంగారం ధర తాజాగా స్వల్పంగా పెరిగింది. 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.63,160గా ఉంది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.57,900గా ఉంది. వెండి కిలో రూ.75 వేలకు చేరింది. హైదరాబాద్‌లో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.63,160గా ఉండగా, విశాఖపట్నంలలో కూడా రూ.63,160గా ఉంది. కరీంనగర్‌లో 10 గ్రాముల బంగారం ధర రూ.63,160గా ఉండగా, ముంబైలో 10గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.58,900లుగా ఉంది. అదే మొత్తంలో 24 క్యారెట్ల బంగారం ధర రూ.63,160గా ఉంది. ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.58,050గా ఉండగా, 24క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.63,310గా ఉంది. చెన్నైలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.58,390గా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ.63,710గా ఉంది. ప్రపంచమార్కెట్‌లో కూడా పుత్తడి ధరలు పెరుగుతోన్నాయి. స్పాట్ ఔన్స్ ధర 2032 డాలర్లుగా ఉంది. స్పాట్ సిల్వర్ రేటు ఔన్సుకు 22.57 డాలర్ల ధర వద్ద



ట్రేడవుతోంది. భారతీయ రూపాయి మారకం విలువ డాలరుతో పోలిస్తే రూ.83.057 వద్ద కొనసాగుతోంది. బంగారం స్వచ్ఛతను గుర్తించేందుకు ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ స్టాండర్డైజేషన్ ద్వారా హాల్ మార్కులు ఇస్తారు. 24 క్యారెట్ల బంగారు ఆభరణాల స్వచ్ఛత 99.9, 23 క్యారెట్ల 95.8, 22 క్యారెట్ 91.6, 21 క్యారెట్ 87.5, 18 క్యారెట్ 75.0 గ్రాములు అని రాసి ఉంటుంది. 24 క్యారెట్ల బంగారం 99.9 శాతం స్వచ్ఛమైనది. 22 క్యారెట్ల బంగారం దాదాపు 91శాతం స్వచ్ఛమైనది. 22 క్యారెట్ల బంగారంలో 9శాతం రాగి, వెండి, జింక్ వంటి ఇతర లోహాలు కలపడం ద్వారా ఆభరణాలు తయారు చేస్తారు.

## ఇపిఎఫ్‌ఒ వడ్డీరేటు.. ఈ సారి 8 శాతమేనా!


**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:** ఉద్యోగుల భవిష్య నిధి (ఇపిఎఫ్) ఖాతాల్లో ఉండే సొమ్ముపై ఇచ్చే వడ్డీ రేటుపై త్వరలోనే నిర్ణయం తీసుకోనున్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి 8శాతం వడ్డీ ఇవ్వాలనే ప్రతిపాదనలు ఉన్నట్లు తెలుస్తోంది. శనివారం జరిగే సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ (సిబిటి) సమావేశంలో దీనిపై నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ ఓ కథనం వెల్లడైంది. నేటి సిబిటి సమావేశంలో పింఛన్లు, బడ్జెట్ అంచనాలు, ఇతర అంశాలపై ప్రధానంగా చర్చలు జరపనున్నారు. ప్రస్తుతానికి వడ్డీ రేటు అంశం అజెండాలో లేనప్పటికీ, సిబిటి చైర్మన్, కార్మిక శాఖ అనుమతితో దీన్ని చేర్చాలని భావిస్తున్నట్లు సదరు వర్గాలు వెల్లడించాయి. ఈ భేటీలో 2023-24 ఆర్థిక సంవత్సరానికి వడ్డీ రేటును 8శాతంగా ప్రతిపాదించి కేంద్రానికి పంపనున్నట్లు పేర్కొన్నాయి. అయితే అంతకుముందు ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఇది తక్కువ కావడం విశేషం. 2022-23 ఆర్థిక సంవత్సరానికి గానూ 8.15 శాతం వడ్డీని నిర్ణయించగా, 2021-22లో 8.10 శాతం వడ్డీ ఇచ్చారు. సిబిటి ప్రతిపాదనలను కేంద్రం ఆమోదించిన తర్వాత ఆర్థిక శాఖ దీనిపై తుది నోటిఫికేషన్ ఇస్తుంది. అనంతరం 6 కోట్ల మంది చందాదారుల ఖాతాల్లో ఈ మొత్తం జమ అవుతుంది. అ సారి 8శాతం రేటు నిర్ణయిస్తే, ఇపిఎఫ్‌పై వడ్డీరేటు నాలుగున్నర దశాబ్దాల కనిష్టానికి పడిపోనుంది. 1977-78 ఆర్థిక సంవత్సరంలో 8శాతం ఇవ్వగా, ఆ తర్వాత కొన్నాళ్ల పాటు క్రమంగా దాన్ని పెంచుతూపోయారు. ఒక దశలో 11యేళ్ల పాటు 12శాతం వడ్డీని చెల్లించారు. ఆ తర్వాత మళ్లీ తగ్గిస్తూ వస్తున్నారు. 20221-23 ఆర్థిక సంవత్సరానికి గానూ స్వల్పంగా పెంచడం విశేషం.




## భారత్ కంపెనీకి విమాన డోర్ల తయారీ కాంట్రాక్ట

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:** ఎయిర్‌బస్‌కు చెందిన ఏ220 విమానాల డోర్లు ఇకపై భారత్‌లోనే తయారవనున్నాయి. ఈ మేరకు దేశీయ సంస్థ డైనమెటిక్ టెక్నాలజీస్‌తో ఒప్పందం జరిగినట్లు యూరప్‌కు చెందిన విమానాల తయారీ దిగ్గజం ఎయిర్‌బస్ ప్రకటిం చింది. భారతీయ విమానయాన రంగ తయారీ సంస్థకు దక్కిన అతిపెద్ద ఎగుమతి కాంట్రాక్టుల్లో ఇది కూడా ఒకటని కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి జ్యోతిరాధిత్య సింధియా అన్నారు. విమానాల విడి భాగాలతయారీలో భారత్ కీలకంగా మారుతుందని ఆయన చెప్పారు. రాను న్న రోజుల్లో భారత్ ఎగుమతి చేసే సేవలు, విమాన విడి భాగాల విలువను 1.5 బిలియన్ డాలర్లకు పెంచుకోవాలనే లక్ష్యంతో పనిచేయాలని కోరారు. ప్రస్తుతం ఈ మార్కెట్ 750 మిలియన్ డాలర్లుగా ఉందని చెప్పారు.

ఈ కాంట్రాక్టులో భాగంగా డైనమెటిక్ టెక్నాలజీస్ ఎయిర్‌బస్ 220 కార్గో, ప్యాసింజర్ విమానాల డోర్లను తయారు చేయనుంది. అందుకు సంబంధించి సర్వీ సింగ్‌ను అందించనుంది. ఒక్కో విమానానికి 8 డోర్లుంటాయి. ఈ డోర్లతో పాటు వాటికి సంబంధించిన అన్ని విడిభాగాలనూ సంస్థ తయారుచేస్తుంది. ఇప్పటికే ఎయిర్‌బస్ కు చెందిన ఏ330, ఏ320 విమానాల ఫ్లాప్ ట్రాక్ బీమ్‌లనూ ఈ సంస్థే తయారు చేస్తుం డడం విశేషం. అలాగే ఏ220 విమానాల్లో కాక్‌పీట్ ఎస్కేప్ హ్యాచ్ డోర్లనూ ఉత్పత్తి చేస్తోంది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.